
అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
బుధవారం 13-3-2024
సంపుటి : 10 సంచిక : 72
Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar
14 పేజీలు వెల : 6.50

సీఏఏ నిబంధనల్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం : సీపీఐ(ఎం)

- మతపరమైన గుర్తింపునకు పౌరసత్వాన్ని ముడిపెట్టడం తగదు
- ముస్లిం పౌరులను లక్ష్యంగా చేసుకుంటారనే భయాందోళనలు

వివరాలు 3లో



మాట్లాడుతున్న అమిత్‌షా

కాంగ్రెస్, బీఆర్ఎస్ అవినీతి పార్టీలు

అధికారం ఎవరికుంటే వారికే మజ్లిస్ వత్తాసు

- తెలంగాణలో కనీసం 12 ఎంపీ సీట్లు గెలవాలి : బూత్ లెవల్ అధ్యక్షుల సభలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు అవినీతి పార్టీలని బీజేపీ అగ్రనేత, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం ఒక్కటేననీ, రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉంటే దానికి వత్తాసు పలకటం మజ్లీస్ నైజమని విమర్శించారు. తెలంగాణలో కనీసం 12 ఎంపీ సీట్లను గెలిపించాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళ వారం సికింద్రాబాద్‌లో జరిగిన బీజేపీ సోషల్ మీడియా వారియర్స్ సభలోనూ, ఆతర్వాత నాంపల్లిలోని ఎల్బీ స్టేడియంలో జరిగిన బీజేపీ బూత్ లెవల్ అధ్యక్షులు, మండల, జిల్లా పదాధికారుల సభలోనూ ...13లో

అమిత్ షా వచ్చింది దోచుకోవడానికే..

ఒక్క హామీ అమలు చేయలేదు బీజేపీ తెలంగాణ వ్యతిరేక పార్టీ

ఐదేండ్లలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తా..: మహాశక్తి పథకం ప్రారంభ సభలో సీఎం రేవంత్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా దోచుకునేందుకే ఇక్కడకు వచ్చారని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. మంగళవారం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన స్వయం సహాయక సంఘాల రాష్ట్ర స్థాయి మహిళా సదస్సులో ఆయన మహిళాశక్తి పథకాన్ని ప్రారంభించారు. మహిళా శక్తి పాలసీ డాక్యుమెంట్‌ను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ బీజేపీకి తెలంగాణ ప్రజలు ఎందుకు ఓటు వేయాలని ప్రశ్నించారు. రాష్ట్రంలో పండించిన పంటలను కొన్నారా? అని అడిగారు. రైతుల ఆదాయాన్ని రెండు రెట్లు పెంచుతామనీ హామీ ఇచ్చి, అది అమలు చేయకపోగా ఢిల్లీలో నిలదీసిన రైతులపై కాల్పులు జరిపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు వ్యతిరేక నల్ల చట్టాలతో అదానీ, అంబానీలకు మేలు చేసే చర్యలే తీసుకున్నారని ఎద్దేవా చేశారు. అందరికీ ఇండ్లు ఇస్తామని అధికారంలోకి వచ్చిన బీజేపీ మోసం చేసిందనీ, పేదలు ఇంకా గుడిసెల్లోనే బతకాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. స్విస్ బ్యాంకు నుంచి నల్ల డబ్బును వెనక్కి తెప్పించి ప్రతి ఒక్కరి ఖాతాలో రూ.15 లక్షలు వేస్తామంటూ ...13లో



బహిరంగసభలో మాట్లాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి

త్వరలో అర్హులందరికీ తెల్లరేషన్ కార్డు

క్యాబినెట్ నిర్ణయాలు

- 4.5లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి రూ.22,500కోట్లు
- ఇరిగేషన్ అక్రమాలపై విచారణకు జస్టిస్ పిసి ఘోష్ నేతృత్వంలో కమిటీ

వివరాలు 13లో

నేనే గెలిచుంటే దేశాన్ని చైతన్యం చేసేటోన్ని

కాంగ్రెస్ పాలన చూస్తే.. సమైక్య పాలకులే నయమనిపిస్తోంది

- 420హామీలు అమలు అటకెక్కించి.. ఢిల్లీకి మూటలు జారేస్తున్నరు
- పండవెట్టి తొక్కుత.. పేగులు మెడల వేసుకుంటనంటూ బెదిరిస్తున్రు
- ముఖ్యమంత్రిస్థాయి నేత మానవబాంబు అవుతానంటారా?



అభివాదం చేస్తున్న మాజీ సీఎం కేసీఆర్

- క్లీన్ క్యారెక్టర్ ఉన్న వినోద్‌ను పార్లమెంట్‌కు పంపాలి : మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్
- కరీంనగర్ కదనభేరితో పార్లమెంట్ ఎన్నికల శంఖారావం

వివరాలు 3లో

గుట్టలో నన్నెవరూ అవమానించలేదు..



- సోషల్ మీడియా ట్రోల్స్ అవాస్తవం..: డిప్యూటీ సీఎం భట్టి

వివరాలు 13లో

43 మందితో రెండో జాబితా

- ఐదు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతం నుంచి కాంగ్రెస్ అభ్యర్థుల ప్రకటన
- పేదల కోసం లోకసభ ఎన్నికల్లో పోటీ : కేసీ వేణుగోపాల్

వివరాలు 13లో

ఎట్టకేలకు...



- ఎన్నికల బాండ్ల వివరాలు అందించిన ఎస్‌బీఐ
- ధ్రువీకరించిన ఈసీ
- బీజేపీకి చేరిన వాస్తవ వివరాలు బహిర్గతమవుతాయా..!

వివరాలు 13లో

టీజీకి కేంద్రం ఓకే

- గెజిట్ విడుదల



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

వాహన రిజిస్ట్రేషన్లను 'టీఎస్' నుంచి 'టీజీ'గా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. ఈ మేరకు కేంద్ర ఉపరితల, రవాణా మంత్రిత్వ శాఖ మంగళవారం గెజిట్ విడుదల చేసింది. ఈ మార్పును కోరుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసిన విషయం తెలిసిందే. ఇకపై రాష్ట్రంలోని వాహనాల రిజిస్ట్రేషన్లు 'టీజీ' పేరుతో జరగనున్నాయి.

ఆర్టీసీ సంరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిదీ..

- సంస్థ నష్టాల్లో నుంచి లాభాల్లోకి రావడం గర్వకారణం
- మహాలక్ష్మి పథకంతో వందశాతం పెరిగిన ఆక్యుపెన్సీ : డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- ఆర్టీసీ బలోపేతం, అభ్యున్నతికి సహకారమందిస్తాం : మంత్రులు పొన్నం, కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- 22 ఎలక్ట్రిక్ నాన్ ఏసీ బస్సులను ప్రారంభించిన మంత్రులు



నవతెలంగాణ-సిటీబ్యూరో/బంజారాహిల్స్

తెలంగాణకు తలమానికమైన ఆర్టీసీని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ప్రభుత్వం ప్రజా రవాణా వ్యవస్థ ప్రాముఖ్యతను గుర్తించి.. 90 రోజుల్లో అనేక కార్యక్రమాలు తీసుకొచ్చిందని వివరించారు. హైదరాబాద్ ఎన్టీఆర్ మార్గ్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ ఆర్టీసీకి చెందిన గ్రీన్ మెట్రో ఎక్స్‌ప్రెస్ నాన్ ఏసీ బస్సుల ప్రారంభోత్సవానికి మంగళవారం ఉప ముఖ్యమంత్రితోపాటు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హాజరయ్యారు. పర్యావరణహితమైన 22 ఎలక్ట్రిక్ నాన్ ఏసీ బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం అక్కడి నుంచి మంత్రులు ఎలక్ట్రిక్ బస్సులో సచివాలయానికి వెళ్లారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. గతంలో నష్టాల్లో ఉన్న టీఎస్ఆర్టీసీ మహాలక్ష్మి పథకం ద్వారా లాభాల్లోకి వెళ్లడమనేది



తెలంగాణకే గర్వకారణమని తెలిపారు.

మహిళల టికెట్ డబ్బును టీఎస్ఆర్టీసీకి ప్రభుత్వం ఎప్పటికప్పుడూ చెల్లిస్తోందన్నారు. ఆర్టీసీ సిబ్బంది కష్టాన్ని, శ్రమను గుర్తించే వేతన సవరణ చేసి.. 21 శాతం ఫిట్‌మెంట్‌ను ఇటీవల ప్రకటించామని గుర్తు చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. మహాలక్ష్మి పథకం వల్ల టీఎస్ఆర్టీసీ కళకళలాడుతోందని, ప్రతి బస్సు 100 శాతం ఆక్యుపెన్సీ రేషియో(ఓఆర్) తగ్గకుండా తిరుగుతోందని చెప్పారు. ఆర్టీసీ పరిరక్షణ, సిబ్బంది సంక్షేమానికి ప్రభుత్వం ప్రాముఖ్యత ఇస్తోందన్నారు. తొలిసారిగా ఎలక్ట్రిక్ నాన్ ఏసీ బస్సులను సంస్థ అందుబాటులోకి తీసుకొచ్చిందని తెలిపారు. మహాలక్ష్మి పథకాన్ని ఈ బస్సుల్లో కూడా అమలు చేస్తామని చెప్పారు. పెరిగిన రద్దీకి అనుగుణంగా భవిష్యత్‌లో మరిన్ని కొత్త బస్సులు వాడకంలోకి వస్తాయని, వాటి కొనుగోలుకు సంస్థకు ప్రభుత్వం సహాయసహకారాలు అందిస్తుందని వివరించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక టీఎస్ఆర్టీసీ అభ్యున్నతికి పాటుపడు తోందన్నారు. టీఎస్ఆర్టీసీ సిబ్బంది నిబద్ధత, అంకితభావం క్రమశిక్షణతో పనిచేస్తూ ప్రతి రోజూ లక్షలాది మందిని క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చుతున్నారని కొనియాడారు. భవిష్యత్‌లోనూ ఇలాగే పనిచేస్తూ దేశంలోనే టీఎస్ఆర్టీసీకి మంచి పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ మాట్లాడుతూ.. ఇటీవల తమ ఉద్యోగులకు 21 శాతం ఫిట్‌మెంట్ ప్రకటించిన ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న ఐదారు నెలల్లో ప్రభుత్వ సహకారంతో 2515 బస్సులను వినియోగంలోకి తెచ్చేలా సంస్థ ప్రణాళిక చేసిందని తెలిపారు. ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన బాండ్లకు సంబంధించిన చెక్కులను టీఎస్ ఆర్టీసీ ఉద్యోగులు సరిత, సంజీవ్‌కు మంత్రుల చేతులమీదుగా అందజేశారు. ఈ ప్రారంభోత్సవంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, రవాణా శాఖ కమిషనర్ జ్యోతి బుద్ధా ప్రకాశ్, ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయారెడ్డి, టీఎస్ ఆర్టీసీ సీవోవో డాక్టర్ రవీందర్, జాయింట్ డైరెక్టర్ అపూర్వరావు, ఈడీలు మునిశేఖర్, కృష్ణకాంత్, వెంకటేశ్వర్లు, సీఎంఈ రఘునాథరావు పాల్గొన్నారు.

లోక్‌సభ ఎన్నికల్లో సీనియర్ల పోటీపై ఖర్గే క్లారిటీ!



నవతెలంగాణ-న్యూఢిల్లీ: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఆ పార్టీ చీఫ్ మల్లికార్జున ఖర్గే ఈసారి ఎన్నికల బరి నుంచి దూరం జరిగారు. 2009 ఎన్నికల్లో కర్నాటకలోని గుల్బార్గా నుంచి లోక్‌సభకు ఎన్నికైన ఆయన గత ఎన్నికల్లో అదే స్థానం నుంచి ఓటమి పాలయ్యారు. ఢిల్లీలోని తన నివాసంలో నిన్న మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ ఎన్నికల్లో తాను పోటీచేయడం లేదని తెలిపారు. ఎందుకలా? అన్న ప్రశ్నకు తన వయసును ప్రస్తావించారు. తన వయసు ఇప్పుడు 83 సంవత్సరాలని, అందుకనే ఈ నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. అయితే, కార్యకర్తలు కనుక పోటీచేయాల్సిందేనని పట్టుబడితే మాత్రం చెయ్యక తప్పదని పేర్కొన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేతలు ఈసారి ఎన్నికల బరి నుంచి తప్పుకుంటున్నారట కదా? అన్న మీడియా ప్రశ్నకు ఖర్గే బదులిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. సీనియర్లు పోటీ నుంచి తప్పుకుంటున్నారన్న వార్తల్లో నిజం లేదని, ఇప్పుడు తన వయసు 83 సంవత్సరాలని, అందుకనే ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. మీరు (జర్నలిస్టులు) 65 ఏళ్లకే రిటైర్ అవుతారు కదా.. అలాగే తాను 83 ఏళ్ల వయసులో ఈ నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. అయితే, పార్టీ కార్యకర్తలు ఒత్తిడి చేస్తే మాత్రం బరిలోకి దిగక తప్పదని స్పష్టం చేశారు. కొన్నిసార్లు ముందుండి నడిపిస్తే, మరికొన్ని సార్లు వెనక ఉండి నడిపించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. తమకు అందిన జాబితాలో ఒకే స్థానం నుంచి పోటీకి పదేసిమంది రెడీగా ఉన్నారని వివరించారు. బీజేపీ గ్యారెంటీలపై అడిగిన ప్రశ్నకు ఖర్గే బదులిస్తూ.. బీజేపీ తమ గ్యారెంటీలను చోరీ చేసిందని విమర్శించారు. కర్నాటక ఎన్నికల్లో గ్యారెంటీలు ప్రారంభించి గెలిచామని, ఆ తర్వాత అవే గ్యారెంటీలతో తెలంగాణలోనూ విజయం సాధించామని గుర్తుచేశారు. ఇప్పుడు మా ఈ గ్యారెంటీలను మోడీజీ చోరీ చేస్తున్నారని ఎద్దేవా చేశారు.

డ్రగ్స్, మాదకద్రవ్యాలను అరికట్టడంలో విఫలం



ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

- భగత్ సింగ్ స్మారక యువజనోత్సవాల పోస్టర్ విష్కరణ

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ జిల్లా వ్యాప్తంగా డ్రగ్స్-మాదకద్రవ్యాల సరఫరా ఎక్కువైందని, మాదకద్రవ్యాలను అరికట్టడంలో ప్రభుత్వం చురుకైన పాత్ర పోషించడం లేదని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్ఎఫ్ఐ-డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న షహీద్ భగత్‌సింగ్ స్మారక యువజన ఉత్సవాల పోస్టర్‌ను మంగళవారం సచివాలయంలో ఆయన ఆవిష్కరించారు. అనంతరం నర్సిరెడ్డి మాట్లాడుతూ.. భగత్‌సింగ్ యువజన ఉత్సవాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ-డీవైఎఫ్ఐ హైదరాబాద్ కమిటీలు తీసుకున్న "సే నో టు డ్రగ్స్" నినాదం యువతలో మార్పులు తీసుకొస్తుందని ఆశిస్తున్నామన్నారు. యువజన ఉత్సవాల సందర్భంగా రక్తదాన శిబిరాలు, సే నో టూ డ్రగ్స్ సెమినార్స్, వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. భగత్‌సింగ్ స్ఫూర్తితో యువతలో ఐక్యతను, దేశభక్తిని పెంచేలా యువకులు, విద్యార్థులకు క్రికెట్ పోటీలు, షటిల్, వెయిట్ లిఫ్టింగ్, చెస్ పోటీలు, యువ కవి, గాయక సమ్మేళనం వంటివి నిర్వహించడం వల్ల ప్రతిభను ప్రోత్సహించినట్టు అవుతుందన్నారు. నేడు దేశం ఎదుర్కొంటున్న సామాజిక వివక్షతలకు వ్యతిరేకంగా.. కులం, మతం పేరుతో జరుగుతున్న దాడులను ఎండగట్టాలని, భగత్‌సింగ్ కోరుకున్న అసమానతలు లేని, వివక్ష లేని సమాజాన్ని నిర్మించాలన్నారు. మతోన్మాదంపై పోరాడాలని సూచించారు. యువత ధైర్యసాహసాలతో దేశంలో జరుగుతున్న ఉన్మాద చర్యలను తిప్పి కొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు హస్మి బాబు, ఎండీ జావిద్, ఎస్ఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు లెనిన్ గువెరా, ఉపాధ్యక్షులు స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

పెరిక కుల కార్పొరేషన్ ఏర్పాటు పట్ల ముత్తినేని హర్షం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

పెరిక కుల కార్పొరేషన్ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదముద్ర వేయడం పట్ల సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మ్యానిఫెస్టో కమిటీ చైర్మెన్, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తోపాటు ఇతర మంత్రులకు పెరిక కుల రాజకీయ ఐక్యత, కార్పొరేషన్ సాధన సమితి రాష్ట్ర చైర్మెన్ ముత్తినేని వీరయ్య ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలిపారు.తమ సామాజిక తరగతి చరిత్రలో ఇది ఒక ఘన విజయమన్నారు. కార్పొరేషన్ ఏర్పాటు కోసం గత బీఆర్ఎస్ హయాంలో అనేక ఉద్యమాలు చేసినా నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ పట్టించుకోలేదని విమర్శించారు. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ అంశాన్ని గుర్తించిందని తెలిపారు. అంతేకాకుండా కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇందుకు హామీ ఇచ్చిన నెరవేర్చిందని పేర్కొన్నారు.

గల్ఫ్ కార్మికుల సంక్షేమం బోర్డును ఏర్పాటు చేయండి

- సీఎంకు మంత్రి పొన్నం లేఖ

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం బోర్డును ఏర్పాటు చేసేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. మంగళవారం ఇదే అంశంపై సీఎం రేవంత్‌రెడ్డికి ఆయన లేఖ రాశారు. గల్ఫ్ దేశాల్లో పని చేసే తెలంగాణ వలస కార్మికుల సామాజిక భద్రతకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదన్నారు. వీటిపై తగిన చర్యలు తీసుకోవాలని సీఎం కార్యదర్శి షానవాజ్ ఖాసీంను ఫోన్లో మంత్రి కోరారు. గల్ఫ్ దేశాల్లో మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరారు. ఆయా కార్మికుల సంక్షేమం, ఎన్నారైల సంక్షేమం' కోసం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలంటూ టీపీసీసీ ఎన్నారై విభాగం చైర్మెన్ డాక్టర్. బీఎమ్. వినోద్ కుమార్, కన్వీనర్ మంద భీంరెడ్డి, కాంగ్రెస్ గల్ఫ్ విభాగం కన్వీనర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి, గల్ఫ్ జేఏసీ ప్రధాన కార్యదర్శి స్వదేశ్ పరికిపండ్ల, ఏనుగు రమేష్‌రెడ్డి తదితరులు మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించిన నేపథ్యంలో ఆయన సీఎంకు లేఖ రాశారు.

సమాజంలో విషపు బీజాలు నాటుతున్నారు

- కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షాపై నిరంజన్ ఆగ్రహం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా సమాజంలో విషపు బీజాలు నాటుతున్నారని టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సికింద్రాబాద్‌లో మాట్లాడిన మాటలను ఆయన తీవ్రంగా ఖండించారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో నిరంజన్ విలేకర్లతో మాట్లాడారు. ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామంటూ అమిత్‌షా చెప్పడం ప్రకటించడం అప్రజాస్వామిక చర్య అన్నారు. దేశానికి హోం మంత్రి హోదాలో ఆయన ఒక వర్గాన్ని రెచ్చగొట్టి లబ్ది పొందాలని చూడడం దుర్మార్గమని చెప్పారు. ముస్లింలను వ్యతిరేకిస్తూ మాట్లాడితే హిందువులు మద్దతిస్తారని అనుకోవడం పొరపాటని తెలిపారు.

వక్ఫ్ భూములను రక్షించాలి: ఆవాజ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వక్ఫ్ భూములను రక్షించాలని యాదాద్రి భువనగిరి జిల్లా వక్ఫ్ భూముల పరిరక్షణ వేదిక ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు మంగళవారం వక్ఫ్ బోర్డ్ సీఈఓ ఎమ్‌డీ ఖాజా మొయినుద్దీన్‌కు వేదిక నేతలు వినతి పత్రాన్ని అందజేశారు. దీనిపై సీఈఓ స్పందించారు. వక్ఫ్ భూముల జోలికి వస్తే కఠినంగా శిక్షిస్తామనీ, కబ్జాదారులపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. జిల్లాల్లోని ఏ యే ప్రాంతంల్లో వక్ఫ్ భూములు కబ్జాలకు గురయ్యాయో పరిశీలిస్తామని తెలిపారు. వాటిని పరిశీలించి, సర్వే చేయటం కోసం ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు భూములను పరిశీలన చేస్తామని వివరించారు. ఈ సందర్భంగా ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎమ్‌డీ అబ్బాస్ మాట్లాడుతూ వందలాది ఎకరాల వక్ఫ్ భూమిని కొంతమంది రాజకీయ నాయకులు తమ పలుకుబడి, ధన బలంతో కబ్జాలు చేస్తున్నారని వాపోయారు. వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకొని ఈ భూములను పరిరక్షించాలని, ప్రభుత్వ యంత్రాంగం వక్ఫ్ అధికారులు భూ భకాసురులపై ఉక్కు పాదం మోపాలని ఆయన డిమాండ్ చేశారు. ముస్లింల సామూహిక అవసరాలకు ఈ భూములను ఉపయోగించాలని కోరారు. యాదాద్రి జిల్లాలోని భువనగిరి పట్టణం, చౌటుప్పల్, రామన్నపేట, తుమ్మలగూడెం, కొలనుపాక, యాదగిరిగుట్ట, బీబీనగర్, డి నాగారం, ప్రాంతాల్లోని వక్ఫ్ భూములను రక్షించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి జహంగీర్, వేదిక కన్వీనర్ ఎంఏ ఇక్బాల్, కో కన్వీనర్ శేక్ హమీద్ పాష, ఎస్.కె లతీఫ్, యూసుఫ్ అలీ, ఎండి గౌస్, ఆవాజ్ హైదరాబాద్ పట్టణ నాయకులు ఎస్.కె సత్తార్, తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్‌కు జ్వరం..కరీంనగర్‌కు గైర్హాజరు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రెండు రోజులుగా తీవ్రమైన జ్వరం, ఫ్లూ లక్షణాలతో బాధపడుతున్నారు. మూడు రోజుల క్రితం కామారెడ్డిలో నిర్వహించిన సమావేశం అనంతరం జ్వరంతో అస్వస్థతకు గురైన ఆయన ఇంకా పూర్తిగా కోలుకోలేదు. ఈ నేపథ్యంలో మంగళవారం కరీంనగర్‌లో బీఆర్ఎస్ నిర్వహించిన బహిరంగ సభకు హాజరు కాలేకపోయానని కేటీఆర్ తెలిపారు. డాక్టర్ల పర్యవేక్షణలో ఇంటి వద్దనే చికిత్స తీసుకుంటున్నానని పేర్కొన్నారు. ఒకటి రెండు రోజుల్లో పూర్తిగా నయం అవుతుందని వైద్యులు చెప్పినట్టు వివరించారు.

IN THE COURT OF THE HON'BLE XXI JUNIOR CIVIL JUDGE : CITY CIVIL COURT: AT HYDERABAD
O.S. NO. 3507 OF 2023

BETWEEN:
ICICI BANK LIMITED ...Plaintiff
AND
Sri J. Dara Babu ...Defendant

To,
Sri J. Dara Babu,
S/o. Sri Satyanarayana Jagu,
R/o. H. No. 6-40, Aliabad,
Shamirpet, Near Hanuman Temple, Hyderabad- 500 078

Please take notice that the Plaintiff herein has filed the above suit for recovery of money against you before the court of the Hon'ble XXI Junior Civil Judge, City Civil Court at Hyderabad and the same is posted for your appearance on **04-04-2024**. Therefore you are hereby directed to appear before the said court on **04-04-2024** either in person or through an advocate at **10:30 A.M.** or else the matter will be decided ex-parte.

(BY ORDER OF THE COURT)
(R) RAJENDRA PRASAD)
Advocate

IN THE COURT OF THE HON'BLE XXI JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT HYDERABAD
O.S. NO. 885 OF 2023

Between :
ICICI BANK LTD.
Rep. by its Authorized Officer,
Hyderabad. ...Plaintiff
And
Eslavath Jagan Nayak ...Defendant

To,
Eslavath Jagan Nayak,
R/o. H. No. 3-407/4, 1st Floor,
Hitech City, Mancherial Mandal,
Near Shivalayam Temple,
Mancherial- 504 208.
...Defendant

Please take notice that the Plaintiff has filed the above suit for recovery and the same is coming for your appearance on **28.03.2024**. You are hereby directed to appear before the Hon'ble XXI Junior Civil Judge, City Civil Court at Hyderabad either in person or through Advocate on **28.03.2024** at 10:30 A.M., failing which the matter will be decided in your absence.

"BY ORDER OF THE COURT"
M.V. KINI & Co.,
Advocates & Solicitors,
Office at H.No.1-8-308/5/1/A,
No. 301 & 302,
3rd Floor, Patigadda,
Begumpet, Hyderabad- 500 016

TELANGANA CHAMBER OF CHEMISTS & DRUGGISTS
5-9-262 & 5-9-262/1, Chemist Bhavan, King Koti Road Hyderabad-500001.
Ph: 040-23232348, 6303181535, E-mail: tccd922@gmail.com

సర్వసభ్య సమావేశపు ప్రకటన

అసోసియేషన్ యొక్క 43వ సర్వసభ్య సమావేశం 07.04.2024 (ఆదివారం) ఉ.10.00 గంటల నుండి హోటల్ రాయల్టన్, 5-9-208/2, చిరాగ్అలీ లేన్, చెర్మాస్ ఎదురుగా, అబిడ్స్, హైదరాబాద్, తెలంగాణ-500001, అర్హులైన సభ్యులందరూ సకాలంలో సమావేశానికి హాజరు కావాలని అభ్యర్థించడమైనది.

సం/- డా. ఫినులాల్ జైన్, అధ్యక్షుడు
సం/- అరవింద్ కుమార్ భంగాడియా, గౌరవ జనరల్ సెక్రటరీ

గమనిక: మీ సభ్యత్వ స్థితి మొదలైన వాటి గురించి మరిన్ని వివరాల కోసం, దయచేసి అసోసియేషన్ ఆఫీస్‌లో ఉ.11.00 నుండి సా.6.00 గంటల మధ్య ఫోన్ నెంబర్లు: 6303181535, 040-23232348 లలో సంప్రదించండి. ఇమెయిల్: tccd922@gmail.com
గమనిక: సర్వసభ్య సమావేశానికి అర్హత పొందేందుకు సభ్యులు 23.03.2024లోపు అప్‌డేట్‌కు వార్షిక సభ్యత్వ రుసుమును చెల్లించవలసిందిగా అభ్యర్థించబడినది.
తేదీ: 12.03.2024, ప్రదేశం: హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వం
ఉద్యోగ కల్పన మరియు శిక్షణ-శాఖ, టి.ఎస్, హైదరాబాద్.

ప్రకటన నెం: ఇ2/4108/2022 తేది: 12-03-2024.

ప్రభుత్వ ఐటిఐ, సిద్దిపేట మరియు ప్రభుత్వ ఐటిఐ,కాందూర్ కోసం వివిధ వ్యాపారాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ కోసం http://tender.telangana.gov. ప్రభుత్వ ఐటిఐ, సిద్దిపేటకు మెకానిక్ డీజిల్ ట్రేడ్ కోసం పనిముట్లు, యంత్రాలు మరియు పరికరాల వ్యాపార సంబంధ వస్తువులు, "సిఓపిఎ" ట్రేడ్,ఫిట్టర్ ట్రేడ్, ఎలక్ట్రీషియన్ ట్రేడ్ మరియు వెల్డర్ ట్రేడ్ కోసం యంత్రాలు మరియు పరికరాల వ్యాపార సంబంధ వస్తువుల సేకరణ కోసం http://tender.telangana.gov. ద్వారా తేది: 14-03-2024న ఆన్‌లైన్ టెండర్లను ఆహ్వానిస్తున్నాం. ప్రభుత్వ ఐటిఐ, మల్లేపల్లి క్యాంపస్‌లోని డైరెక్టరేట్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ డిపార్ట్‌మెంట్ నందు తేది:20-03-2024న ప్రీ బిడ్ సమావేశం నిర్వహించబడును. తదుపరి వివరాల కోసం http://tender.telangana.gov. ను దర్శించగలరు.

సం./- ఎస్.వి.కె. నగేశ్, జాయింట్ డైరెక్టర్(టిఆర్‌జి), సం./- డైరెక్టర్ కోసం
DIPR R.O.No.2979-DP/CL/ADVT/1/2023-24, Dt: 12.03.2024

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఐసీఐసీఐటిఎల్స్ కాలనీ, రోడ్ నెం.12, బ్రాంచ్ (21037), హైదరాబాద్-082.

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) ... డిమాండ్ నోటీసు

రూ.91,73,023/- తేదీ: 02-03-2024 నాటికి

తేది: 12-03-2024, ప్రదేశం: హైదరాబాద్. అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

---

pnb Housing Finance Limited
రిజిస్టర్డ్ కార్యాలయం: 9వ అంతస్తు,అంతరిక్ష భవన్, 22, కేజీ మార్గ్, న్యూఢిల్లీ-110001. ఫోన్: 011-23357171, 23357172, 23705414, వెబ్‌సైట్: www.pnbhousing.com

స్వాధీనపు ప్రకటన

క్ర. సం.	లోన్ అకౌంట్ నెం.					తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల యొక్క వివరాలు
1.	HOU/HYD/0722/1897650, బ్రాంచ్ కార్యాలయం: బంజారాహిల్స్		14/12/2023	రూ.48,47,129/-	07-03-2024 (భౌతిక స్వాధీనం)	

తేది:07-03-2024, ప్రదేశం: హైదరాబాద్. అధీకృత అధికారి, (మెసర్స్ పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)

---

kotak కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: 27-బికెసి, సి-27, జి-బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (ఈస్ట్), ముంబయి-400051
ప్రాంతీయ కార్యాలయం: కోటక్ మహీంద్రా బ్యాంక్, 6-3-1109/1, రెండో అంతస్తు, నవభారత్ ఛాంబర్స్, రాజ్‌భవన్ రోడ్డు, సోమాజిగూడ, హైదరాబాద్-500 082.

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క నిబంధన13(2) క్రింద డిమాండ్ నోటీసు

లోన్ అకౌంట్ నెంబర్ .7147737103
CRN No. 671443510

డిమాండ్ నోటీసు తేదీ: 27, ఫిబ్రవరి,2024; తేదీ:14-01-2023; మొత్తం బకాయి: రూ.74,81,135.17/-; తేదీ:13-02-2024

ప్రదేశం: హైదరాబాద్, తేది.:13-03-2024. సం/- (అధీకృత అధికారి) కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్

केनरा बैंक Canara Bank
అమ్మద్ నగర్ బ్రాంచ్, హైదరాబాద్,
మొబైల్ నెం: 7382932143
Email:cb1622@canarabank.com

లాకర్లు పగలగొట్టేందుకు బహిరంగ ప్రకటన

క్ర.సం.	లాకర్ నెంబర్	లాకర్ అద్దెకు తీసుకున్నవారి పేరు & చిరునామా	లాకర్ అద్దె బకాయిల వివరాలు	లాకర్ అద్దె బకాయిలు ఉన్న కాలపరిమితి
1	532	ఇష్రత్ అఖ్తర్, 10-5-25/12, మాసబ్ ట్యాంక్, హైదరాబాద్, తెలంగాణ-500028.	Rs.17700/-	3 ఏండ్ల పైన
2	95	రుక్సానా ముజీబ్, 10-3-761/ఎఫ్, విజయ నగర్ కాలనీ, హైదరాబాద్, తెలంగాణ-500028.	Rs.13946/-	3 ఏండ్ల పైన
3	253	సైదా బేగం, 10-5-25, మాసబ్ ట్యాంక్, హైదరాబాద్-500028.	Rs.17700/-	3 ఏండ్ల పైన
4	5	సాజిదా సుల్తానా, 10-6-202, ఫస్ట్ ల్యాన్సర్, అహ్మద్ నగర్, హైదరాబాద్, తెలంగాణ-500028.	Rs.17700/-	3 ఏండ్ల పైన

తేది: 12-03-2024, ప్రదేశం: హైదరాబాద్. అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

Home First Finance Company India Limited,
CIN: L65990MH2010PLC240703,
Website: homefirstindia.com
Phone No.: 180030008425 Email ID: loanfirst@homefirstindia.com

NOTICE OF SALE THROUGH PRIVATE TREATY

క్ర సం.	అకౌంట్ పేరు/ హామీదారుల పేరు	ఆస్తి వివరాలు/ ఆస్తి యజమాని	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి ఉన్న మొత్తం (రూ.ల్లో)	సేల్ నోటీసు తేదీ	వార్తా పత్రిక	ఇ-వేలం తేదీ	రిజర్వ్ ధర (రూ.ల్లో)	అధీకృత అధికారి నెంబర్
1.	శివకుమార్ సిరా, సిరా శైలజ	ఇంటి నెం.6-40/2, సర్వే నెం.124/ఎ,ప్రతాప్‌సింగారం గ్రామం మరియు గ్రామ పంచాయతీ, ఘట్‌కేసర్ మండలం, రంగారెడ్డి జిల్లా, ఎస్ఆర్ఓ పరిధి, నారపల్లి, హైదరాబాద్, తెలంగాణ, పిన్ కోడ్: 500088.	10,78,118	10-02-2024	ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్ + నవ తెలంగాణ (ఇంగ్లీష్+తెలుగు)	12-03-2024	26,85,429	9100213474

సర్ఫేసి యాక్ట్,2002లోని చట్టబద్ధమైన నిబంధనల ప్రకారం 15 రోజుల సేల్ నోటీసు

రుణగ్రహీత/హామీదారులకు తెలియజేయునది ఏమనగా డిమాండ్ నోటీసులో పేర్కొన్న విధంగా బకాయి ఉన్న అసలు మరియు వడ్డీ, ఇతర ఖర్చులు, వ్యయాలతో పాటు కలుపుకొని మొత్తాన్ని ప్రకటన తేదీ నుంచి 15 రోజుల్లోపు చెల్లించాల్సి ఉంటుంది, లేని యెడల పైన పేర్కొన్న ఆస్తిని వేలం ద్వారా బకాయిలను రాబట్టుకునేందుకు వేలం వేయబడును లేదా విక్రయించబడును మరియు వడ్డీ, కాస్ట్‌తో పాటుగా రాబట్టబడును.

తేది:13-03-2024, ప్రదేశం: హైదరాబాద్. సం/- అధీకృత అధికారి, హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

RAVI RISHI EDUCATIONAL SOCIETY
G2, SBI Colony, Bagh Amberpet,
Hyderabad – 500 013

PUBLIC NOTICE

The Management of Ravi Rishi Educational Society has decided to change the name of Haindavi Post Graduate College, Bandlaguda, Hyderabad as Aurora's Post Graduate College (MCA), Bandlaguda, Hyderabad.

If anyone has got objection for the above change of name of the college, they can file objections to the undersigned within a week from the date of this Public Notice. The objections, if any, received after the stipulated period shall not be entertained.

- Secretary

RAVI RISHI EDUCATIONAL SOCIETY
G2, SBI Colony, Bagh Amberpet,
Hyderabad – 500 013

PUBLIC NOTICE

The Management of Ravi Rishi Educational Society has decided to change the name of Sant Samarth Institute of Management, Bandlaguda, Hyderabad as Aurora's Post Graduate College (MBA), Bandlaguda, Hyderabad.

If anyone has got objection for the above change of name of the college, they can file objections to the undersigned within a week from the date of this Public Notice. The objections, if any, received after the stipulated period shall not be entertained.

- Secretary

बैंक ऑफ महाराष्ट्र Bank of Maharashtra
ప్రధాన కార్యాలయం: లోకమంగళ్, 1501, శివాజీ నగర్, పూణె-5.
జోనల్ కార్యాలయం: ఇంటి నెం.4-3-448 నుండి 460& 465 నుండి 468, మొదటి అంతస్తు, విస్టార్ పెట్టిస్ మెన్షన్, గోపాల్ బాగ్, బ్యాంక్ వీధి దగ్గర, కోఠి, హైదరాబాద్.

స్వాధీనతా ప్రకటన
(రూల్ 8(1) ప్రకారం) (స్థిరాస్తుల కొరకు)

డిమాండ్ నోటీసు తేదీ: 01-01-2024; స్వాధీనం తేదీ: 06-03-2024
డిమాండ్ నోటీసు తేదీ: 30-12-2023; స్వాధీనం తేదీ: 06-03-2024

తేది:06-03-2024, ప్రదేశం: హైదరాబాద్. సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

PUBLIC NOTICE

The below mentioned Motor / Fire / Miscellaneous Cover notes of the company have been lost.

COVER NOTES NUMBERS

S.No.
Prefix 431500 and C. No,s :
515001, 515002, 515003, 515004, 515019, 515021, 515040, 515081, 515082, 515083, 515084, 515085, 515086, 515087, 515088, 515089, 515090, 515091, 515092, 515093, 515094, 515095, 515096, 515097, 515098, 515099, 515100, 748311, 766804, 766805, 766811, 766812, 766742, 766760, 766728, 766462, 766463, 766464, 766477, 766484, 766834, 766871, 766876, 766877, 766878, 767346, 767347, 767357, 767681, 767682, 767683, 767684, 767685, 767686, 767687, 767688, 767689, 767690, 767691, 767692, 767693, 767694, 767695, 767700, 767699, 767698, 767697, 767696

Police Report has been lodged vide **LR No. 342 Dated 08.03.2024, I S SADAN, POLICE STATION, HYDERABAD.**

The Company shall not be liable for any loss or liability arising due to the misuse of the above cover notes.

Finder may return to:
The Oriental Insurance Company Limited.
Divisional Office No. 4,
D. No. 6-2-973, 1st Floor, PB No. 74,
Khairatabad, Hyderabad - 500004.
Phone No : +91 - 7675965551.

ఫారం-VII
(యాక్ట్-30/ 2013లోని సెక్షన్ 19(1)లోని సబ్ రూల్-1 రూల్ 25ప్రకారం)
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం
స్పెషల్ కలెక్టర్, ఎల్ఏ& కమిషనర్, జిహెచ్ఎంసి, హైదరాబాద్
రూఢీ ప్రకటన

గెజిట్ నెం.జిహెచ్ఎంసి-117 తేదీ:21-02-2024
నెం.బి/81/2023 తేదీ:21-02-2024

ఈ భూసేకరణ వల్ల ఏ కుటుంబం నిర్వాసితులు కావడం లేదు.

DIPR Ro.No.945/LA-PP/Advt/Pub/2023-24

ఈసీ పని తీరుపై నీలి నీడలు

ప్రశ్నార్థకం అవుతున్న పారదర్శకత



లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ఎన్నికల కమిషనర్ అరుణ్ గోయల్ తన పదవికి రాజీనామా చేయడంతో ఎన్నికల కమిషన్ పనితీరుపై నీలినీడలు అలముకున్నాయి. దాని పారదర్శకత రానురానూ ప్రశ్నార్థకం అవుతోంది. గోయల్ రాజీనామాతో ఇప్పుడు ఈసీలో కేవలం ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ మాత్రమే ఉన్నారు. గత నెలలో పదవీ విరమణ చేసిన అనూప్ పాండే స్థానంలో ఇప్పటి వరకూ ఎవరినీ నియమించలేదు. ఈ వారంలోనే ప్రధాని నేతృత్వంలోని ఎంపిక కమిటీ సమావేశమై ఖాళీగా ఉన్న రెండు పదవులను భర్తీ చేసే అవకాశం ఉంది.

న్యూఢిల్లీ : ప్రజాస్వామిక వ్యవస్థలో ఎన్నికల కమిషన్ నిర్వహించే పాత్రకు ఎంతో ప్రాధాన్యత ఉంది. లోక్‌సభ, రాజ్యసభ, రాష్ట్రాల శాసనసభలకు ఈ సంస్థ ఆధ్వర్యంలోనే ఎన్నికలు జరుగుతాయి. రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి పదవులకు కూడా ఎన్నికల కమిషనే ఎన్నికలు నిర్వహిస్తుంది. వివిధ రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తనా నియమావళికి కట్టుబడి ఉండేలా ఈసీ చర్యలు తీసుకుంటుంది. అయితే ఇటీవలి కాలంలో దేశంలో స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహిం చడం అసాధ్యంగా మారింది. ప్రజాస్వా మ్యానికి తావే లేకుండా పోతోంది. నియంతృత్వం రాజ్యమేలుతోంది. ఈ నేపథ్యంలో ఎన్నికల కమిషన్ స్వతంత్రత, పారదర్శకత, పనితీరు ప్రశ్నార్థకంగా మారింది.

ప్రధాని నిర్ణయం మేరకే...

అరుణ్ గోయల్ రాజీనామా అనేక ప్రశ్నలు లేవనెత్తింది. అయితే ఆయన నియామకం వివాదరహితమైనదేమీ కాదు. ఐఏఎస్ పదవికి రాజీనామా చేసిన మరునాడే 2022 నవంబర్ 10న ఆయన ఈసీగా నియమితులయ్యారు. ఈ హడావిడి ప్రక్రియను సుప్రీంకోర్టు తప్పు పట్టింది కూడా. ఈసీలో ఇప్పుడు ఖాళీగా ఉన్న ఎన్నికల కమిషనర్ల పదవులను నూతన చట్టం ప్రకారం భర్తీ చేస్తారు. ఈసీలు, సీఈసీల నియామక ప్రక్రియ నుండి ప్రధాన న్యాయమూర్తిని తప్పించిన విషయం తెలిసిందే. దీంతో ప్రధాని అభీష్టం మేరకే నియామకాలు జరిగి పోతాయి. ఎంపిక కమిటీలో ప్రతిపక్ష నేత సభ్యుడుగా ఉన్నప్పటికీ ఆయన మాట చెల్లుబాటు కాదు.

ఈబీలపై పిల్లిమొగ్గలు

ఎన్నికల బాండ్ల పథకంపై సుప్రీంకోర్టు గత నెలలో సంచలన తీర్పు ఇచ్చిన తర్వాత మూడు రోజుల వరకూ ఈసీ పెదవి విప్పలేదు. ఆ తర్వాత కోర్టు ఆదేశాలను అమలు చేస్తామని సీఈసీ రాజీవ్ కుమార్ ముక్తసరిగా చెప్పారు. సుప్రీంకోర్టు తాజా ఆదేశాల మేరకు ఈసీ ఈ నెల 15వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోగా ఎన్నికల బాండ్ల వివరాలను తన వెబ్‌సైట్‌లో పెట్టాల్సి ఉంటుంది. వాస్తవానికి ఎన్నికల బాండ్ల పథకంపై ఈసీ మొదటి నుండి పిల్లిమొగ్గలు వేస్తోంది. ఈ పథకం ప్రారంభం కావడానికి ముందు దానిని వ్యతిరేకిస్తూ న్యాయ శాఖకు లేఖ రాసింది. అయితే 2021లో హఠాత్తుగా తన వైఖరిని మార్చుకుంది. ఎన్నికల బాండ్ల జారీపై స్టే విధించాలన్న అభ్యర్థనను సుప్రీంకోర్టులో వ్యతిరేకించింది.

ఈవీఎంలు, వీవీపాట్లపై...

ఎన్నికల్లో ఈవీఎంలు, వీవీపాట్లను ఉపయోగిం చడంపై పలు అనుమానాలు, సందేహాలు వ్యక్తమవుతున్నాయి. 2019 ఎన్నికల్లో ఈవీఎంలు, వీవీపాట్ల మధ్య వచ్చిన వ్యత్యాసాలకు సంబంధించి ఎన్నికల కమిషన్ కేంద్రానికి ఎలాంటి వివరణలు ఇవ్వలేదు. గత నాలుగు సంవత్సరాలుగా ఈసీ నుండి సమాధానం కోసం ఎదురు చూస్తున్నామని కేంద్ర ప్రభుత్వం గత జూలైలో పార్లమెంటుకు తెలియజేసింది. ఈవీఎంలను నూటికి నూరు శాతం పరిశీలించడం తిరోగమనమే అవుతుందని, అది తిరిగి 'పేపర్ బ్యాలెట్ పద్ధతికి దారితీస్తుందని గత సెప్టెంబరులో సుప్రీంకోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లో ఈసీ తెలిపింది.

అసమ్మతి తెలిపితే అంతే

ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా నియమితులు కావడానికి కొద్ది నెలల ముందు అంటే 2020 ఆగస్టులో ఎన్నికల కమిషనర్ అశోక్ లవాసా తన పదవికి రాజీనామా చేశారు. 2019 లోక్‌సభ ఎన్ని కల ప్రచారం సందర్భంగా మోడీ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారని లవాసా అభిప్రాయ పడ్డారు. ఈసీలో మిగిలిన ఇద్దరు సభ్యులు దీనితో ఏకీభవించకపోవడంతో కమిషన్ ఆదేశాలలో తన అసమ్మతిని నమోదు చేయాలని లవాసా పట్టు బట్టారు.

ఈ ఉదంతం జరిగిన తర్వాత కొన్ని వారా లకు లవాసా మొబైల్ ఫోన్ పెగాసస్ స్పైవేర్‌కు లక్ష్యంగా మారింది. 2019లో లవాసా భార్య, కుమా రుడు, సోదరిపై కూడా దర్యాప్తు సంస్థలు నిఘా పెట్టాయి. ప్రధాన ఎన్నికల కమిషనర్ అయ్యే అవకా శాలు ఉన్నప్పటికీ లవాసా 2020లో కమిషన్‌కు రాజీనామా చేసి ఆసియన్ అభివృద్ధి బ్యాంక్‌లో ఉపాధ్యక్షుడుగా చేరారు. ప్రస్తుతం ఆయన అక్కడే పనిచేస్తున్నారు. తన రాజీనామాకు ముందు ఆయన ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రికలో ఓ వ్యాసం రాస్తూ 'ఇది హుందాగా వ్యవహరించినందుకు లభించిన మూల్యం' అని వ్యాఖ్యానించారు.

అర్థం చేసుకోవడం కష్టం

మోడీ ప్రభుత్వ నిర్ణయంపై మాజీ ఈసీ లవాసా

న్యూఢిల్లీ : ఎన్నికల కమిషనర్ల ఎంపిక కమిటీ నుండి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని తప్పిస్తూ నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని అర్థం చేసుకోవడం కష్టమేనని మాజీ ఎన్నికల కమిషనర్ అశోక్ లవాసా వ్యాఖ్యానించారు. ఎన్నికల కమిషనర్ల నియామకం విషయంలో సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఈసీలో ఖాళీల భర్తీ కోసం ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని ఆయన తప్పుపట్టారు. గతంలో ఎన్నికల కమిషనర్ల నియామకం జరిపినప్పుడు ప్రధానితో ప్రధాన న్యాయమూర్తి ఏ సందర్భంలోనూ విభేదిం చలేదని గుర్తు చేశారు. 'ప్రభుత్వం మొదట్లో ఎన్నికల కమిషనర్లకు, ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు క్యాబి నెట్ కార్యదర్శి హోదా ఇచ్చింది. ఆ తర్వాత వారికి సుప్రీంకోర్టు న్యాయమూర్తి హోదాను పునరుద్ధరిం చింది. అయితే వారి తొలగింపు ప్రక్రియలో తేడా చూపించింది. ఇలా ఎందుకు చేస్తోందో అర్థం కావడం లేదు' అని ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రికకు రాసిన వ్యాసంలో లవాసా వ్యాఖ్యానించారు.

నేనే గెలిచుంటే దేశాన్ని

చైతన్యం చేసేటోన్ని

- మేడిగడ్డలో రెండు పిల్లర్లు కుంగితే దేశమే మునిగిపోయిందా?
- ఒకట్రెండ్రోజుల్లో టీవీలకొస్త.. కాళేశ్వరంపై వివరిస్తా
- పార్లమెంట్‌లో గులాబీ జెండాను ఎగరవేయాలి : కేసీఆర్

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనను చూస్తే.. నాటి సమైక్య పాలకులే నయమనిపిస్తోంది. 420 హామీలు ఇచ్చి.. ప్రజలను ఏమార్చి అధికారంలోకి వచ్చి.. నేడు ఢిల్లీకి మూటలు జారేస్తున్నారు. ఆరు గ్యారంటీలు, కరెంటు సంగతి అడిగితే పండబెట్టి తొక్కుత.. 'పేగులు మెడకేసుకుంటా నంటూ బెదిరిస్తున్నారు.. అసలు ముఖ్యమంత్రి స్థాయి నేత మానవబాంబు అవుతా అంటూ మాట్లాడొచ్చునా?. ఇసుక జారి రెండు పిల్లర్లు కుంగిన మేడిగడ్డ బరాజ్‌తో దేశమే మునిగిపోయినట్టు రచ్చ చేస్తున్నారు.. దాన్ని సరిచేసి ఎండాకాలంలో రైతులకు నీళ్లు ఇవ్వకుండా కడుపు మాడ్చుతున్నరు. ఒకట్రెండు రోజుల్లో టీవీలకొస్త.. కాళేశ్వరం విలువను వివరిస్తా. పార్లమెంట్‌లో గులాబీ జెండాను ఎగవేయాలి' అంటూ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నిక పోరు నేపథ్యంలో కదనభేరి పేరుతో బీఆర్ఎస్ పార్టీ కరీంనగర్ వేదికగా ఎస్సారఆర్ మైదానంలో మంగళవారం సాయంత్రం బహిరంగ సభ నిర్వహించి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టింది. ఈ సందర్భంగా కేసీఆర్ ప్రసంగించారు.

ప్రస్తుతం రాష్ట్రంలో రైతుల దయనీయ పరిస్థితి చూస్తే కన్నీళ్లు వస్తున్నాయని, పంటలు ఎండిపోతున్నా పాలకులకు దయ రావట్లేదని అన్నారు. మూడు నెలల్లోనే కాంగ్రెస్ పాలకులు తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఢిల్లీకి తాకట్టు పెడుతూ రాష్ట్రాన్ని ఆగం చేశారని, ఇదంతా చూస్తుంటే సమైక్య పాలకులే నయమనిపిస్తోందని తెలిపారు. తెలంగాణలో మొన్న తాను గెలిచి ఉంటే.. దేశాన్ని చైతన్యం చేసేవాన్ని, తాను దిగిపోగానే కరెంట్, రైతుబంధు కట్ అయ్యాయని అన్నారు.

'ఒక పన్ను వదులైతే మొత్తం పళ్లను రాలగొట్టుకుంటామా? కాళేశ్వరంలో ఇసుక జారి రెండు పిల్లర్లు కుంగితే దేశమే మునిగిపోతోంది' అని రచ్చ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకటి, రెండు రోజుల్లో టీవీల్లోకి వస్తానని, కాళేశ్వరంపై వివరిస్తానని చెప్పారు. మంచినీటి, సాగునీటి సరఫరాలో, కరెంటు సప్లయ్‌లో, ప్రజా సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. 'మేం ఎంతో శ్రమించి ఇంటింటికీ మంచి నీళ్లు ఇవ్వడం కోసం మిషన్ భగీరథ పథకం తీసుకొచ్చినం. ఆదిలాబాద్ గోండు గూడెం నుంచి



నల్లగొండ లంబాడీతండా దాకా అందరికీ మంచినీళ్లు అందేలా చూసినం. బ్రహ్మాండంగా మంచినీటి సరఫరా చేసినం. ఇప్పుడున్న ప్రభుత్వానికి ఆ పథకాన్ని నడిపే తెలివి లేదా..? ఎందుకు మిషన్ భగీరథలో సమస్యలు వస్తున్నయ్..?' అంటూ ప్రశ్నించారు.

నీచంగా ముఖ్యమంత్రి భాష...

ముఖ్యమంత్రిని ఆరు గ్యారంటీలు అడిగితే.. పండబెట్టి తొక్కుతా, పేగులు మెడలో వేసుకుంటా, చీరుతా, నరుకుతా, మానవ బాంబు అవుతా అంటున్నారని కేసీఆర్ అన్నారు. ఉద్యమ సమయంలో తానూ పరుషంగా మాట్లాడాగానీ, సీఎం అయ్యాక ఏనాడూ అలా మాట్లాడలేదం టూ చెప్పుకొచ్చారు. 'ఇయ్యాల మళ్ల మీరు ఆళ్లకే ఓటేస్తే నష్టపోతరు. మేం రైతుబంధు ఇయ్యకపోయినా.. కరెంటు సక్కగ ఇయ్యకున్నా.. తాగు, సాగునీటి సరఫరా లేకున్నా.. మోటర్లు కాలబెట్టినా.. పొలాలు ఎండబెట్టినా.. జనం మళ్లీ తమకే ఓటేసింర్రని ఆరు గ్యారంటీలకు ఎగనామం పెడ్తరు' అంటూ హెచ్చరించారు.

తమాషాకు ఓటేయొద్దు.. ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి

ఈ లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టకపోతే వాళ్లలో నిర్లక్ష్యం, అహంకారం మరింత పెరుగుతుందని ఓటర్లను హెచ్చరించారు. ఈ ఎన్నికల్లో గులాబీ జెండా ఎంత బలంగా ఎగిరితే.. బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన అంత బలంగా, కాపలాదారుగా కొట్లాడుతుందని భరోసా ఇచ్చారు. తమాషాకు ఓటేయొద్దని, ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. తెలంగాణ సమాజం బాగా ఆలోచించి గులాబీ జెండా ఎగరేసి మన ఎంపీలను గెలిపించుకోవాలని అన్నారు. ఈ కదనభేరి సభాధ్యక్షునిగా కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల వ్యవహరించగా.. ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, కడియం శ్రీహరి, కౌశిక్‌రెడ్డి సహా పార్టీ సీనియర్ నాయకులు, శ్రేణులు, ప్రజలు పెద్దఎత్తున హాజరయ్యారు.

సింగరేణిలో సిరులు కురిపిస్తాం

- 800 మెగావాట్ల రామగుండం ప్లాంట్ జెన్‌కో నుంచి బదిలీ...
- జైపూర్‌లో మరో 800 మెగావాట్ల పవర్ స్టేషన్ ఏర్పాటు
- 'తాడిచెర్ల'ను సింగరేణికి ఇచ్చేందుకు కేంద్రం సానుకూలం
- నైనీ బ్లాక్ పర్యావరణ అనుమతులకూ ఓకే

హైదరాబాద్‌లో సింగరేణి గెస్ట్ హౌజ్ శంకుస్థాపనలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

సింగరేణి కాలరీస్ ద్వారా రాష్ట్రానికి సిరుల పంట కురిపిస్తామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. ఇక్కడి సొమ్మును ఇక్కడి కార్మికులు, రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసమే ఖర్చు చేస్తామని స్పష్టం చేశారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లో ప్రభుత్వం కేటాయించిన వెయ్యిగజాల భూమిలో సింగరేణి కాలరీస్ గెస్ట్‌హౌజ్ భవన నిర్మాణానికి మంగళవారంనాడాయన శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టీఎస్‌జెన్‌కో ఆధీనంలో మూతపడి ఉన్న 800 మెగావాట్ల రామగుండం థర్మల్ పవర్ స్టేషన్ పునర్నిర్మాణాన్ని సింగరేణికి అప్పగిస్తామని చెప్పారు. జైపూర్‌లో ప్రస్తుతం ఉన్న 1,600 మెగావాట్ల థర్మల్ కేంద్రాల వద్దే మరో 800 మెగావాట్ల థర్మల్ కేంద్రాన్ని నిర్మించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. నైనీ బ్లాక్ బొగ్గుగనుల పర్యావరణ అనుమతులు, తాడిచెర్ల బొగ్గుగనుల్ని సింగరేణికి కేటాయించేందుకు కేంద్ర బొగ్గు మంత్రిత్వశాఖ సూచనప్రాయ అంగీకారం తెలిపిందనీ, త్వరలో ఈ రెండూ అందుబాటులోకి వస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం సింగరేణి కార్మికులకు, నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయ లేదని విమర్శించారు. సింగరేణిలో బీసీ లైజినింగ్ ఆఫీసర్ పోస్టుకు అనుమతి ఇస్తున్నామనీ, అలాగే 1,352 ఉద్యో గాలకు నోటిఫికేషన్ విడుదల చేశామనీ, జీవో 76 ప్రకా రం నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 90 రోజుల్లో 30వేల ఉద్యోగాలకు నియామకపత్రాలు అందచేశామని గుర్తుచేశారు.

సీఏఏ నిబంధనల్ని

తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం : సీపీఐ(ఎం)

న్యూఢిల్లీ : పౌరసత్వ (సవరణ) చట్టం-సీఏఏ నిబంధనలను ప్రకటించడాన్ని సీపీఐ(ఎం) తీవ్రంగా వ్యతిరేకించింది. మతపరమైన గుర్తింపునకు పౌరసత్వాన్ని ముడిపెట్టడం ద్వారా రాజ్యాంగంలో పొందుపరిచిన పౌరసత్వ లౌకిక సూత్రాన్ని సీఏఏ ఉల్లంఘించిందని పేర్కొంది. ఈ మేరకు సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో ఒక ప్రకటన జారీ చేసింది. ఈ చట్టం కింద నోటిఫై చేసిన నిబంధనలు పొరుగు దేశాల నుంచి వచ్చిన ముస్లింల పట్ల వివక్షపూరిత దృక్పథాన్ని అమలు చేస్తున్నాయని పొలిట్‌బ్యూరో విమర్శించింది. పైగా ఈ చట్టం అమలును కూడా జాతీయ పౌర పట్టిక ఏర్పాటుతో ముడిపెట్టడం చూస్తుంటే ముస్లిం పౌరులను లక్ష్యంగా చేసుకుంటారనే భయాందోళనలు తలెత్తుతున్నాయని పేర్కొంది. తమ రాష్ట్రాల్లో పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకునే వ్యక్తులను గుర్తించడం, వారు పేర్లను నమోదు చేసుకునే క్రమం నుండి రాష్ట్ర ప్రభుత్వాలను మినహాయించేలా ఈ నిబంధనలను రూపొందించారు. సీఏఏ ను తీవ్రంగా



వ్యతిరేకించిన రాష్ట్ర ప్రభుత్వాలను మినహాయించేందుకే ఇదంతా జరిగిందని పొలిట్‌బ్యూరో పేర్కొంది. సీఏఏ ను ఆమోదించి నాలుగేండ్లకు పైగా గడిచిన తర్వాత, పైగా లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్‌కు కొద్ది రోజులు ముందుగా ఈ నిబంధనలను ప్రకటించడం చూస్తుంటే సీఏఏ అమలును విచ్ఛిన్నకర, ధ్రువీకరణ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవాలని బీజేపీ భావిస్తోందని స్పష్టమవుతోంది. సీఏఏ ను, దాని అమలును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్టు పొలిట్‌బ్యూరో పునరుద్ఘాటించింది. ఈ ప్రమాదకరమైన చట్టాన్ని రద్దు చేసేందుకు తమ ప్రయత్నాలు కొనసాగుతాయని ప్రకటించింది.

స్కూల్ యూనిఫారాల 'కుట్టు'పని స్వయం సహాయక సంఘాలకే : సర్కారు జీవో జారీ

నవతెలంగాణ-హైదరాబాద్

రాష్ట్రంలోని పాఠశాల విద్యార్థులు, ఇతరులకు ప్రభుత్వం సరఫరా చేసే యూనిఫారాల కుట్టుపని స్వయం సహాయక సంఘాలకు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈమేరకు మంగళవారం జీవో నెంబరు 14ను ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానీయా ఉత్తర్వులు ఇచ్చారు. మహిళల ఆధ్వర్యంలో నడిచే గ్రామీణ ప్రాంతాల్లో ఎస్‌హెచ్‌జీలకు, పట్టణాల్లో పట్టణ స్థానిక సంస్థలకు కుట్టుపని అప్పగించారు.రాష్ట్ర వ్యాప్తంగా 63,44,965 జతలు అవసర మవుతాయని ప్రభుత్వం అంచనా వేసింది. విద్యాశాఖతోపాటు రెసిడెన్షియల్, హాస్టల్ విద్యార్థులకు ఈ యూనిఫారాలను ప్రభుత్వం అందించ నుంది. సర్కారు నిర్ణయంతో ఏర్పాట్లు చేయాలని ఆయా జిల్లాల కలెక్టర్లు, జీహెచ్ఎంసీ అధికారులకు ప్రభుత్వం జీవో ద్వారా మార్గ దర్శకాలు ఇచ్చింది. బట్ట అందజేసిన 45 రోజుల్లో కుట్టు పనిపూర్తి యూని ఫారాలను సిద్ధం చేయాలని ప్రభుత్వం స్పష్టం చేసింది.

యాదాద్రి అదనపు కలెక్టర్‌పై సస్పెన్షన్ ఎత్తివేత


నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎ.భాస్కర్‌రావు సస్పెన్షన్‌ను ప్రభుత్వం ఎత్తివేసింది. ఈ మేరకు మంగళవారం రెవెన్యూశాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ ఉత్తర్వులు జారీ చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఒకే పార్లమెంట్ పరిధిలో మూడేండ్ల సర్వీసు పూర్తయినా, కానట్లుగా ఎన్నికల సంఘానికి తప్పుడు సమాచారం ఇచ్చారనే ఆరోపణపై ఆయనను సస్పెండ్ చేశారు. ఫిబ్రవరి 26 నుంచి మార్చి 2 వరకు హైదరాబాద్‌లో ఎన్నికల శిక్షణలో ఉన్నట్టు సర్వీస్ రిజిస్టర్‌లో నమోదైంది. ఇందుకు సంబంధించి భాస్కర్ రావు ఇచ్చిన వివరణ సహేతుకంగా ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిసింది.

పెద్దన్న పాత్రతోనే తంటా

విడిపోతున్న మిత్రపక్షాలు

- కొత్త పొత్తుల కోసం కమలదళం వెంపర్లాట
- బీజేడీ, టీడీపీతో చెలిమి
- 'వైనాట్ 400' కోసం శత్రువులే మిత్రులవుతున్న వైనం



లోక్‌సభ ఎన్నికల్లో సీట్ల సర్దుబాటుకు సంబంధించి భాగస్వామ్య పక్షాలతో బీజేపీ జరుపుతున్న చర్చలు ఓ అడుగు ముందుకు... రెండు అడుగులు వెనక్కి అనే తరహాలో సాగుతున్నాయి. తాజాగా హర్యానాలో మిత్రపక్షమైన జన్‌నాయక్ జనతా పార్టీ (జేజేపీ)తో చర్చలు విఫలం కావడంతో ఖట్టర్ ప్రభుత్వం రాజీనామా చేయాల్సి వచ్చింది. స్వతంత్ర సభ్యుల మద్దతుతో ప్రస్తుతానికి బీజేపీ తన ప్రభుత్వాన్ని నిలబెట్టుకో గలిగింది. అధికార కూటమిలో పరిస్థితులు ప్రతికూలంగా ఉన్నప్పటికీ బీజేపీ నేతలు ప్రతిపక్ష ఇండియా కూటమిని వేలెత్తి చూపుతున్నారు. ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాల మధ్య లుకలుకలు తలెత్తాయని చెప్పుకుంటూ సంబరపడిపోతున్నారు.

న్యూఢిల్లీ : బీజేపీ కొత్త పొత్తుల కోసం వెంపర్లాడుతోంది. తాజాగా హర్యానాలో అధికార బీజేపీ, జేజేపీ సంకీర్ణ ప్రభుత్వంలో విభేదాలు తలెత్తడంతో మనోహర్ లాల్ ఖట్టర్ సర్కారు పతనమైంది. లోక్‌సభ ఎన్నికల్లో తనకు ప్రతిష్టాత్మక రోహ్‌తక్ సహా రెండు స్థానాలు కేటాయించాలని జేజేపీ కోరగా బీజేపీ అందుకు అంగీకరించలేదు. దీంతో కూటమి విచ్ఛిన్నమైంది. ఇలాంటి పరిస్థితులు మరెక్కడ ఏర్పడతాయోనన్న భయం పెద్దలను వెంటాడుతోంది. లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీఏకి 400 స్థానాలు లభిస్తాయని బీరాలు పలుకుతున్న ప్రధాని మోడీకి ఈ పరిణామం ఎదురు దెబ్బేనని చెప్పాలి.

విపక్షాలతో చేతులు కలిపి...

లక్ష్య సాధన కోసం ఇప్పటి వరకూ విపక్షాలుగా ఉన్న బిజూ జనతాదళ్ (ఒడిషా), తెలుగుదేశం (ఆంధ్రప్రదేశ్) పార్టీలకు కమలదళం స్నేహహస్తం అందించింది. ఒడిషాలో నవీన్ పట్నాయక్ నేతృత్వంలోని బిజూ జనతాదళ్ పార్టీ ప్రభుత్వాన్ని బీజేపీ ఎప్పటి నుండో విమర్శిస్తూ వస్తోంది. ఆ రాష్ట్రంలో ఎలాగైనా ప్రతిపక్ష స్థానాన్ని సొంతం చేసుకోవాలని పావులు కదుపుతోంది. అయితే ఇప్పుడు పార్టీ రాష్ట్ర నేతల అభిప్రాయాలను బేఖాతరు చేస్తూ ఒడిషాలో ప్రధాన ప్రత్యర్థిగా ఉన్న బీజేడీతో చేతులు కలిపేందుకు మోడీ-షా ద్వయం ప్రయత్నిస్తోంది.

ఆంధ్రప్రదేశ్‌లో 2018లో తెలుగుదేశం పార్టీ బీజేపీతో తెగతెంపులు చేసుకుంది. అప్పటి నుండీ టీడీపీ అధినేత చంద్రబాబును విమర్శించే ఏ అవకాశాన్నీ బీజేపీ రాష్ట్ర నేతలు వదులుకోలేదు. ఆయనను అవినీతిపరుడని, నైతికత లేని వ్యక్తి అని, అవకాశవాది అని నిందించారు. అవినీతి ఆరోపణలపై చంద్రబాబును జగన్మోహన రెడ్డి ప్రభుత్వం అరెస్ట్ చేసినప్పుడు బీజేపీ సహకరించిందన్న ఊహాగానాలు కూడా వినవచ్చాయి. అయితే తాజాగా ఆ రాష్ట్రంలో సీను మారిపోయింది. జగన్మోహన రెడ్డిని వదిలేసి చంద్రబాబును భాగస్వామిగా బీజేపీ ఎంచుకుంది. లోక్‌సభ, శాసనసభ ఎన్నికల్లో టీడీపీతో సీట్ల సర్దుబాటు కుదుర్చుకుంది.

అక్కున చేరిన నితీష్

బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌పై రెండు సంవత్సరాల పాటు తీవ్ర విమర్శలు గుప్పించిన బీజేపీ పెద్దలు ఇటీవలే ఆయనను అక్కున చేర్చుకున్నారు. ఇండియా కూటమి ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన నితీష్‌తో చేయి కలిపేందుకు ఏ మాత్రం వెనుకాడలేదు. నితీష్ నేతృత్వంలోని ఐక్య జనతాదళ్‌ను చీల్చి, ఆయన ప్రభుత్వాన్ని కూలదోసిన విషయాన్ని మరిచిపోయారు. బీహార్‌లో ఆటవిక రాజ్యం నడుస్తోందంటూ చేసిన ఆరోపణలనూ విస్మరించారు. ఏ మాత్రం రెండో ఆలోచన లేకుండా నితీష్‌ను ఎన్డీఏలో చేర్చుకుంది.

నాడు వదిలేసిన వారికే స్నేహహస్తం

నిజం చెప్పాలంటే ప్రతిపక్ష పార్టీల కంటే బీజేపీయే నూతన భాగస్వాముల ఎంపికలో ముందు నిలిచింది. అయితే వాటిని గౌరవించే విషయంలో మాత్రం దారుణంగా వ్యవహరించింది. 2017లో జరిగిన ఉత్తరప్రదేశ్ శాసనసభ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన తర్వాత తన ఓబీసీ భాగస్వాములైన ఓం ప్రకాష్ రాజ్‌భర్, స్వామి ప్రసాద్ మౌర్యలను కరివేపాకులా తీసిపారేసింది. ఇప్పుడు మళ్లీ ఎన్నికలు వచ్చే సరికి రాజ్‌భర్‌తో మరోసారి చేయి కలిపింది. మౌర్యను ప్రసన్నం చేసుకునే ప్రయత్నం చేస్తోంది.

దూరమవుతున్న మిత్రపక్షాలు

ఎన్డీఏలో బీజేపీ పోషిస్తున్న పెద్దన్న పాత్ర కారణంగా మిత్రపక్షాలు ఒక్కొక్కటిగా ఆ పార్టీకి దూరమవుతున్నాయి. శివసేన, శిరోమణి అకాలీదళ్ (బాదల్), ఒకప్పుడు ఐక్య జనతాదళ్ ఈ కోవలోకే వస్తాయి. మిత్రులు దూరమవుతున్నప్పటికీ బీజేపీ తన నిరంకుశ పోకడలు విడనాడడం లేదు. పైగా వాటిని భయపెట్టేందుకు కేంద్ర దర్యాప్తు సంస్థలను ప్రయోగిస్తోంది. ఆయా పార్టీలను చీల్చే ప్రయత్నం చేస్తోంది. రాజకీయంగా సంక్షోభాలు ఏర్పడినప్పటికీ ధనబలం, మందబలంతో వాటిని ఎదుర్కోగలనని ధీమాగా ఉంది.

మోడీ నేతృత్వంలోని బీజేపీ కార్యకలాపాలలో సిద్ధాంతాలు, విలువలకు చోటే ఉండదు. చిన్న చిన్న పార్టీలే అయినప్పటికీ కీలక రాష్ట్రాల్లో ప్రముఖ పాత్ర పోషిస్తున్న పక్షాలను కమలదళం దువ్వుతుంటుంది. ఆ తర్వాత ఆయా పార్టీలతో బీజేపీ వ్యవహరించే తీరుకు హర్యానా ఉదంతమే తాజా ఉదాహరణ. మహారాష్ట్రలో సైతం బీజేపీ, మిత్రపక్షాల మధ్య సీట్ల సర్దుబాటుపై జరుగుతున్న చర్చలు ఓ కొలిక్కి రావడం లేదు. బీజేపీ 30-32 స్థానాలలో పోటీకి దిగుతోందని, షిండే వర్గానికి 11-12 సీట్లు, అజిత్ పవార్ వర్గానికి 4-5 సీట్లు ఇవ్వబోతోందని వార్తలు వస్తున్నాయి. ఆరు స్థానాలపై మాత్రం మూడు పార్టీల మధ్య అంగీకారం కుదరడం లేదు.

బీజేపీ తనకున్న వనరుల కారణంగా భాగస్వామ్య పక్షాలను సమకూర్చుకోగలుగుతోంది. అయితే వాటి స్వతంత్ర డిమాండ్ల విషయంలో అలసత్వాన్ని ప్రదర్శి స్తోంది. దీంతో కొన్ని రాష్ట్రాల్లో సంబంధాలు పుటుక్కు మని తెగిపోతున్నాయి. భాగస్వామ్య పక్షానికే వెన్నుపోటు పొడిచిన ఉదంతాలు బీజేపీ చరిత్రలో మనకు కన్పిస్తాయి.

సంపాదకీయం

ప్రమాదంలో రాజ్యాంగం



పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్నకొద్దీ ఓట్ల కోసం బీజేపీ నాయకులు తమ మతోన్మాద ఆటను తీవ్రతరం చేస్తున్నారు. హిందూ ఓటర్లను దగ్గర చేసుకునేందుకు వారి భాష మార్చారు. 'వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో 400 సీట్లిస్తే రాజ్యాంగాన్ని హిందువులకు అనుకూలంగా మార్చేస్తాం' అంటూ కర్నాటకకు చెందిన బీజేపీ ఎంపీ, కేంద్ర మాజీ మంత్రి అనంత్‌కుమార్ హెగ్డే సంచలన వ్యాఖ్యలే దీనికి తాజా ఉదాహరణ. గతంలో ఈయనగారే ఒకానొక సందర్భంలో 'రాజ్యాంగ పీఠిక నుంచి 'లౌకిక' అనే పదాన్ని తొలగిస్తాం' అని కూడా అన్నాడు. అంటే దేశంలోని అణగారిన మతాలు, కులాలు, ప్రజలకు భద్రతను, సమాన హక్కులను ప్రసాదిస్తున్న భారత రాజ్యాంగమంటే బీజేపీకి ఎంతటి కసి ఉందో దీన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు.

> ఏనాటికైనా తనకు అక్కరకొస్తుందనే మొదటి నుండి ఒకే దేశం, ఒకే ఎన్నిక, ఒకే పన్ను అంటూ ఇలా అన్నింటా ఒకే.. ఒకే అనే పాట మొదలుపెట్టాడు. ఇప్పుడు రాజ్యాంగాన్నే హిందువులకు అనుకూలంగా మార్చేస్తానంటూ తన మనసులోని మాట బయటపెట్టించాడు. భిన్నత్వంలో ఏకత్వంగా విలసిల్లుతున్న మన విశాలమైన భారతావనిని ఒక మతదేశంగా మార్చడం సరైనదా? ఇప్పుడు ప్రతి పౌరుడూ వేసుకోవాల్సిన ప్రశ్నిది. మోడీ అనుకున్నట్టు ఆయన అధికారం పదిలంగా ఉండాలంటే భారతదేశం హిందూ దేశంగా అవతరించడం అత్యవసరం. దీనికి అడ్డుగా ఉన్నది రాజ్యాంగం.

వాస్తవానికి భారత రాజ్యాంగాన్ని తిరగ రాయాలనేది బీజేపీ మాతృసంస్థ అయిన ఆర్ఎస్ఎస్‌కు దశాబ్దాల నాటి కల. గోల్వాల్కర్ అసలు రాజ్యాంగం అమల్లోకి రావడాన్నే ఆనాడు జీర్ణించుకోలేక పోయాడు. అందుకే రాజ్యాంగాన్ని తిరగ రాయాల్సిందే అంటూ ఆయన శిష్య బృందం అవకాశం చిక్కినప్పుడల్లా ప్రస్తావిస్తూనే ఉంది. అంటే ఆర్ఎస్ఎస్ మతోన్మాద విధానాల్లో భాగమే భారత రాజ్యాంగ మార్పు. ఆ కలను నిజం చేసుకునేందుకు నేడు అధికారంలో ఉన్న బీజేపీ తన రోడ్ మ్యాప్ రూపొందించుకుంటోంది. ఇటు స్వామికార్యం, అటు స్వకార్యం పూర్తవుతుందని మోడీ ఆరాటం. అందుకే ముస్లింలు, క్రైస్తవులు ఈ దేశంలో ఉండాలంటే హిందువులుగానైనా మారాలి, లేదంటే ద్వితియ శ్రేణి పౌరులుగా ఉండిపోవాలని బీజేపీ నాయకులతో అప్పుడప్పుడు హెచ్చరికలు జారీ చేయిస్తున్నాడు.

ఎన్నికలప్పుడు ఓట్లు రాల్చుకోడానికి మోడీకి ఒక ఆయుధం కావాలి. 2014లో గుజరాత్ నమోనాను చూపించి అభివృద్ధికి తానే ప్రత్యామ్నాయం అన్నాడు. అలాగే రెండు కోట్ల ఉద్యోగాలు, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానంటూ తన మాటల గారడీతో అధికారం చేజిక్కించుకున్నాడు. కానీ ఏడాదిలోనే గుజరాత్ అభివృద్ధి ఏంటో బట్టబయలైంది. రెండు కోట్లు కాదు కదా ఉన్న ఉద్యోగాలు కూడా ఊడి పోయి దేశ ప్రజలు నిత్యావసరాలు కూడా తీర్చుకోలేని స్థితిలో ఉన్నారనేది నేటి పచ్చినిజం. దేశ ఆర్థిక పరిస్థితి అత్యంత దారుణంగా దిగజారిపోతుందని అధికారిక లెక్కలే చెబుతున్నాయి. ఇక తమ ఆదాయం రెట్టింపు అవుతుందనుకున్న రైతులు నేటికీ రోడ్డెక్కి నిరసనలు తెలుపుతూనే ఉన్నారు. అంటే వారి ఆదాయం ఎంతగా అభివృద్ధి చెందిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనే లేదు. ఇక 2019లో పూల్వామా ఘటన అడ్డుపెట్టుకొని సర్జికల్ స్ట్రైక్ చేశానంటూ గొప్పలు చెప్పుకుంటూ అందలమెక్కాడు. దీనిబట్టి మోడీకి తన కుర్చీ కాపాడుకోవడం తప్ప ప్రజల సమస్యలు పట్టవనేది మళ్లీ మళ్లీ రుజువవుతూనే ఉంది.

ఇక ఓట్లడిగేందుకు ఆయన వద్ద ఉన్న అన్ని అస్త్రాలు అరిగిపోయాయి. ఏ దిక్కూ లేనోడికి దేవుడే దిక్కు అన్నట్టు ఇప్పుడు 2024 ఎన్నికల కోసం రామ జన్మభూమి, కాశీ విశ్వనాథుని చుట్టూ తిరుగుతున్నాడు. దేశ ప్రధాని ఓ మత ప్రచారకుడిగా మారి ఇంటింటికి అక్షింతలు పంపించారు. మైనార్టీలను పక్కన పెట్టి 80శాతానికి పైగా ఉన్న హిందువులను తనవైపుకు తిప్పుకుంటే ఈసారి తన పబ్బం గడిచిపోతుందని మోడీకి, గోడీ మీడియాకు బాగా తెలుసు. ఎప్పుడు ఏం చేయాలో కూడా తెలుసు. అందుకే ప్రతిపక్షాలు గగ్గోలు పెట్టినా, ఎంత మంది నిరసనలు తెలిపినా నిన్నటికి నిన్న సీఏఏను మొండిగా అమలు చేయడం కూడా ఇందులో భాగమే. దేశంలో మత విద్వేషాలు రెచ్చగొట్టి మళ్లీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా పెట్టుకున్నాడు.

అలాగే ఏనాటికైనా తనకు అక్కరకొస్తుందనే మొదటి నుండి ఒకే దేశం, ఒకే ఎన్నిక, ఒకే పన్ను అంటూ ఇలా అన్నింటా ఒకే.. ఒకే అనే పాట మొదలుపెట్టాడు. ఇప్పుడు రాజ్యాంగాన్నే హిందువులకు అనుకూలంగా మార్చేస్తానంటూ తన మనసులోని మాట బయట పెట్టించాడు. భిన్నత్వంలో ఏకత్వంగా విలసిల్లుతున్న మన విశాలమైన భారతావనిని ఒక మతదేశంగా మార్చడం సరైనదా? ఇప్పుడు ప్రతి పౌరుడూ వేసుకోవాల్సిన ప్రశ్నిది. మోడీ అనుకున్నట్టు ఆయన అధికారం పదిలంగా ఉండాలంటే భారతదేశం హిందూ దేశంగా అవతరించడం అత్యవసరం. దీనికి అడ్డుగా ఉన్నది రాజ్యాంగం. అందుకే బీజేపీ నాయకులు సందు దొరికినప్పుడల్లా రాజ్యాంగాన్ని మార్చేస్తామంటున్నారు.

రాజ్యాంగం అంటే నూట ముప్పై కోట్ల మంది ప్రజలు స్వేచ్ఛగా బతికేందుకు రూపొందించుకున్న హక్కు పత్రం. భిన్న జాతులు, మతాలు, కులాలు, ఆచార వ్యవహారాలు, సంప్రదాయాలు, సంస్కృతులు, ఆహారాపు అలవాట్లు కలగలిపిన మహోన్నత దేశం మనది.

కనుకనే సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా నిర్మించుకున్నాం. అలాంటి రాజ్యాంగాన్ని మార్చేస్తామంటే ప్రజలు చూస్తూ ఊరుకోరు. హిందువు లను తన ఓటు బ్యాంకుగా మార్చుకునేందుకు మోడీ పన్నుతున్న ఈ పన్నాగాలతో దేశం ప్రమాదంలో పడటం ఖాయం. వీటన్నింటినీ అర్థం చేసుకుని ప్రజలు అప్రమత్తగా ఉండాల్సిన సమయమిది.



చావుపైన ఒక చావుదెబ్బ

అజ్ఞానంలో కాదు
జ్ఞానాహంలోనే,
విజ్ఞాన కాంతి వేగం శూన్య
సమానమనీ
అసంపూర్ణతల అంగీకారమే
సంపూర్ణ మూర్తిమత్వ
మూలసూత్రమనీ
విశ్వమంతటికి వినిపించేలా....
నినదించిన మూగస్వరం
వినూత్న పరిశోధక విశాల హృదయం
వ్యక్తిత్వ వికాస పుస్తకమస్తిస్కం
సమాజ హితమే సమస్త శాస్త్ర
సమ్మతమన్న
సామూహికశక్తి సమ్మిళిత స్వరూపం
సకల జీవుల సౌఖ్యం కోరిన
సానుకూల జీవన పయనం
సకల శాస్త్ర గ్రహాలకు
మానవుడే కేంద్ర బిందువన్న
మనిషితనం
భూగ్రహం బూడిదగాక ముందరే
గ్రహాంతరవాసం వెళ్లిన మేధోగ్రహకం
రోగపు రోదనలో
తడిసి నిలిచిన ఆశల సౌధం
మృత్యువు కౌగిలిలోనూ,
మురిసిన బతుకు చిద్విలాసం
భౌతికంగా దూరమనే భావాన్ని
భౌతిక శాస్త్రమై గెలిచిన
మృత్యుంజయం
సమస్యల పిట్టగోడల మీదినుండి
చావు సముద్రంలోకి దూకే వాళ్లకి
ఆవలి తీరమున కనిపించే ఆశాదీపం
సమస్యకు, చావుకు మధ్య
కాలం కాంక్రీట్‌తో
అనుభూతుల అనుసంధానం
స్టీఫెన్ హాకింగ్-
చావుపైన ఒక చావుదెబ్బ
బతుకు ఫలంలోని బతుకుతీపి
కలమై కాలంతో కలకాలం
కలబడే, తలపడే, నిలబడే
కలల సాకారం.

- డాక్టర్ చందా అప్పారావు,
9951017565

చిలీలో మరోసారి కమ్యూనిస్టు వ్యతిరేక ప్రచారం!

ప్రజాస్వామ్యాన్ని, ప్రజాభిప్రాయాన్ని ఏడు నిలువుల లోతున పాతిపెట్టిన చిలీ నియంత పినోచెట్ చచ్చి పద్దెనిమిదేండ్లు అవుతున్నా, వాడి వారసులు వచ్చే ఏడాది జరగనున్న ఎన్నికల పూర్వరంగంలో మరోసారి కమ్యూనిస్టుల మీద విరుచుకుపడుతున్నారు. చిలీలో ఆశ్రయం పొందిన వెనెజులా సోషలిస్టు వ్యతిరేక మిలిటరీ అధికారి ఒకడు ఇటీవల హతుడయ్యాడు. కమ్యూనిస్టులే చంపారంటూ చిలీ మీడియా, పినోచెట్ వారసులైన ప్రతిపక్ష పార్టీ కూటమి తప్పుడు ప్రచారం ప్రారంభించింది. కమ్యూనిస్టుల విశ్వసనీయత ప్రశ్నించరానిదని చిలీ అధ్యక్షుడు గాబ్రియెల్ బోరిక్ బహిరంగంగా సమర్ధించాడు. వామపక్ష సంఘటన ప్రభుత్వంలో కమ్యూనిస్టు పార్టీ ఒక ప్రధాన భాగస్వామిగా ఉంది. పార్లమెంటులోని 155 స్థానాలకుగాను అధికార కూటమికి 37, దానికి మద్దతు ఇస్తున్న కూటమికి మరో 37 ఉన్నాయి. వాటిలో సోషలిస్టులకు 13, కమ్యూనిస్టు పార్టీ 12సీట్లతో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో ఉన్నాయి. లాటిన్ అమెరికాలో ఉన్న సామాజిక, రాజకీయ పరిస్థితుల్లో మితవాద శక్తుల ప్రధాన ఆయుధం కమ్యూనిస్టు వ్యతిరేకతను రెచ్చగొట్టటం ఒకటన్నది తెలిసిందే. అనేక దేశాల్లో నిరంకుశ, మితవాద శక్తులకు ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. సోషలిస్టులు, కమ్యూనిస్టులు అధికారానికి వస్తే క్రైస్తవమతానికి, ధనికుల ఉనికి ప్రశ్నార్థకం అవుతుందనే ప్రచారం ఎప్పటి నుంచో చేస్తున్నారు. నాజీ గోబెల్స్‌ను మించి అవాస్తవాలను ప్రచారంలో పెడుతున్నారు.



ఎం. కోటేశ్వరరావు
8333101328

2017లో వెనెజులా నుంచి పారిపోయి వచ్చి చిలీలో ఆశ్రయం పొందిన మిలిటరీ మాజీ అధికారి రోలాండ్ జెడాను కొద్ది రోజుల క్రితం కొందరు అపహరించి హత్యచేశారు. దీని వెనుక కమ్యూనిస్టులు ఉన్నారని, దేశంలో హింసాకాండ సృష్టికి కుట్రలు పన్నుతున్నారంటూ అనేక పత్రికలు, ప్రతిపక్ష మితవాద పక్షాలు ఎలాంటి ఆధారం లేకుండా ధ్వజమెత్తుతున్నాయి. జనంలో అనుమానాలు కలిగించే రీతిలో కథనాలు అల్లుతున్నాయి. ఈ శక్తులన్నీ నియంత పినోచెట్ హయాంలో కమ్యూనిస్టులు, సోషలిస్టులు, ఇతర ప్రజాస్వామికవాదుల అణచివేత, అపహరణలను సమర్ధించినవే. మార్క్సిస్టు కాన్సర్‌ను అంతమొందించాలనే పేరుతో పినోచెట్ మిలిటరీ పాలకులు వేలాది మంది కమ్యూనిస్టులు, అభ్యుదయవాదులను హతమార్చారు, అనేక మంది జాడలేకుండా చేశారు. చిత్రహింసలు, జైళ్లపాలు సరేసరి. 1983లో కేవలం రెండు నెలల వ్యవధిలోనే 20 మంది కమ్యూనిస్టు నేతలను హత్యచేశారు. తరువాత ముగ్గురు నేతల నాలుకలను చీల్చి చిత్రహింసలకు గురిచేశారు. పినోచెట్ పాలనలో నాలుగువేల మంది అపహరణలకు గురయ్యారు. కనీసం ఇరవై వేల మంది పిల్లలను అపహరించి విదేశాల్లో చట్టవిరుద్ధ దత్తతకు సహకరించారనే విమర్శలున్నాయి. వాటి గురించి దర్యాప్తు జరపాలని, నిజాల నిగ్గుతేల్చాలని కమ్యూనిస్టులు కోరుతున్నారు.

[2] *Identified Date is only for the purpose of determining the names of the Eligible Equity Shareholders as on such date to whom the Letter of Offer will be sent. It is clarified that all the holders (registered or unregistered) of Equity Shares of the Target Company except the Acquirers, Promoters of the Target Company and Deemed PACs to the Acquirers, are eligible to participate in this Offer any time during the tendering period of the Offer.*

VIII. PROCEDURE FOR TENDERING THE SHARES IN CASE OF NON-RECEIPT OF LETTER OF OFFER:

1) Persons who have acquired Equity Shares but whose names do not appear in the register of members of the Target Company on the Identified Date i.e., April 19, 2024, the date falling on the 10th Working Day prior to the commencement of Tendering Period, or unregistered owners or those who have acquired Equity Shares after the Identified Date, or those who have not received the Letter of Offer, may also participate in this Offer. Accidental omission to send the Letter of Offer to any person to whom the Offer is made or the non-receipt or delayed receipt of the Letter of Offer by any such person will not invalidate the Offer in any way.

2) The Public Shareholders may also download the Letter of Offer from the website of SEBI i.e., www.sebi.gov.in or obtain a copy of the same from the Registrar to the Offer on providing suitable documentary evidence of holding of the equity shares and their folio number, DP Identity, Client Identity, Current Address and Contact Details.

3) In the event that the number of Equity Shares validly tendered by the Public Shareholders under this Offer is more than the number of Equity Shares agreed to be acquired in this Offer, the Acquirers shall accept those Equity Shares validly tendered by such Public Shareholders on a proportionate basis in consultation with the Manager to the Offer.

4) The Open Offer will be implemented by the Acquirers subject to applicable laws, through the stock exchange mechanism made available by the stock exchanges in the form of a separate window ("**Acquisition Window**"), as provided under the SEBI (SAST) Regulations and SEBI circular bearing number CIR/CFD/POLICY/CELL/1/2015 dated April 13, 2015, as amended from time to time, read with the SEBI circular bearing number CFD/DCR2/CIR/P/2016/131 dated December 09, 2016, as amended from time to time ("**Acquisition Window Circulars**") and SEBI Circular bearing number SEBI/HO/CFD/DCR-III/CIR/P/2021/615 dated August 13, 2021 issued by SEBI. As per SEBI Circular bearing number SEBI/HO/CFD/DCR-III/CIR/P/2021/615 dated August 13, 2021, a lien shall be marked against the shares of the shareholders participating in the tender offer. Upon finalisation of the entitlement, only accepted quantity of shares shall be debited from the demat account of the shareholders. The lien marked against unaccepted shares shall be released. The detailed procedure for tendering and settlement of shares under the revised mechanism is specified in the Annexure to the said circular.

5) BSE Limited, Mumbai ("**BSE**") shall be the Stock Exchange for the purpose of tendering the Equity shares in the Open Offer.

6) The Acquirers will appoint a registered broker as a Buying Broker for the purpose of this Open Offer through whom the purchases and settlements on account of the Offered Shares tendered during the tendering period under this Open Offer shall be made.

7) All Public Shareholders who desire to tender their Equity Shares under the Offer would have to intimate their respective stock brokers ("**Selling Broker**") within the normal trading hours of the secondary market, during the Tendering Period.

8) A separate Acquisition Window will be provided by BSE to facilitate the placing of orders. The Selling Broker would be required to place an order / bid on behalf of the Public Shareholders who wish to tender Equity Shares in the Open Offer using the Acquisition Window of the BSE. Before placing the order / bid, the Selling Broker will be required to mark lien on the tendered Equity Shares. Details of such Equity Shares marked as lien in the demat account of the Public Shareholders shall be provided by the depository to the Indian Clearing Corporation ("**Clearing Corporation**").

9) As per the provisions of Regulation 40(1) of the SEBI LODR Regulations and SEBI's press release dated December 03, 2018, bearing reference no. PR 49/2018, requests for transfer of securities shall not be processed unless the securities are held in dematerialised form with a depository with effect from April 01, 2019. However, in accordance with the circular issued by SEBI bearing reference number SEBI/HO/CFD/ CMD1/CIR/P/2020/144 dated July 31, 2020, shareholders holding securities in physical form are allowed to tender shares in an open offer. Such tendering shall be as per the provisions of the SEBI (SAST) Regulations. Accordingly, Public Shareholders holding Equity Shares in physical form as well are eligible to tender their Equity Shares in this Open Offer as per the provisions of the SEBI (SAST) Regulations.

10) **Equity Shares should not be submitted/tendered to the Manager to the Open Offer, the Acquirers or the Target Company.**

11) The detailed procedure for tendering the Equity Shares in the Open Offer will be available in the Letter of Offer, which shall be available on the website of SEBI i.e., www.sebi.gov.in.

IX. THE DETAILED PROCEDURE FOR TENDERING THE SHARES IN THE OFFER WILL BE AVAILABLE IN THE LETTER OF OFFER.

X. OTHER INFORMATION:

1) For the purpose of disclosures in this DPS relating to the Target Company, the Acquirers have relied on the publicly available information and information provided by the Target Company and have not independently verified the accuracy of details of the Target Company. Subject to the aforesaid, the Acquirers accept the responsibility for the information contained in the DPS and also for the obligations of the Acquirers laid down in the SEBI SAST Regulations.

2) Pursuant to Regulation 12 of the Regulations, the Acquirers have appointed Mark Corporate Advisors Private Limited as Manager to the Offer.

3) The Acquirers have appointed Venture Capital and Corporate Investments Private Limited, as Registrar to the Offer having Registered Office at Aurum, Plot No. 57, 5th Floor, Jayabheri Enclave, Phase-II, Gachibowli, Hyderabad-500 032, Telangana, Contact No.: +91 40 2381 8475/3516 4940, Email ID: pvsrinivas@vccipl.com, Investor Grievance Email ID: investor.relations@vccipl.com; Contact Person: Mr. P V Srinivas Rao, SEBI Reg. No.: INR000001203.

4) In this DPS, any discrepancy in any table between the total and sums of the amount listed is due to rounding off and/or regrouping.

5) This DPS and the PA will also be available on the website of SEBI i.e., www.sebi.gov.in.

Issued by Manager to the Offer:

MARK

MARK CORPORATE ADVISORS PRIVATE LIMITED
CIN: U67190MH2008PTC181996
404/1, The Summit Business Bay, Sant Janabai Road (Service Lane),
Off Western Express Highway, Vile Parle (East),
Mumbai - 400 057.
Contact Person: Mr. Manish Gaur
Tel. No.: +91 22 2612 3207/08
Email ID: openoffer@markcorporateadvisors.com
Investor Grievance Email ID: investorgrievance@markcorporateadvisors.com
SEBI Registration No.: INM000012128

For and on behalf of the Acquirers:

For Srinidhi Fine-Chemicals LLP

Sd/-	**Sd/-**
Belide Sridevi **Designated Partner** **("Acquirer 1")**	**Vupparapalli Chandrasekhar Reddy** **("Acquirer 2")**

Date : March 13, 2024
Place : Hyderabad, Telangana

సిరిసిల్ల పవర్‌లూం పరిశ్రమను తెరిపించండి

- చేనేత కార్మికుల ఆత్మహత్యలను నివారించండి : సీఎం రేవంత్‌రెడ్డికి తమ్మినేని లేఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



సిరిసిల్ల పవర్‌లూం పరిశ్రమను తెరిపించాలనీ, తద్వారా చేనేత కార్మికుల ఆత్మహత్యలను నివారించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారికి ఉపాధి అవకాశాలను కల్పించాలని కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆయన మంగళవారం లేఖ రాశారు. రాష్ట్రంలో రెండు లక్షలకు పైగా చేనేత, పవర్‌లూం కార్మికులు వస్త్ర పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నారని వివరించారు. సిరిసిల్లలో గత మూణ్నెల్లుగా వస్త్ర పరిశ్రమ పూర్తిగా సంక్షోభంలోకి కూరుకుపోయి మూతపడిందని తెలిపారు. దీంతో ఉపాధి లేక ఆర్థిక ఇబ్బందులతో కుటుంబ పోషణ భారమై ఈనెల 11న తడుక శ్రీనివాస్ (42) అనే పవర్‌లూం కార్మికుడు ఆత్మహత్యకు పాల్పడ్డారని గుర్తు చేశారు. మరోవైపు ఆ పరిశ్రమ కార్మికులు గత 15 రోజులుగా ఆందోళన చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు. కార్మికులకు ఉపాధి కల్పన కోసం బతుకమ్మ చీరలతోపాటు గిరిజన, బీసీ సంక్షేమ గురుకులాలు, ఆర్వీఎం, కేజీబీవీ తదితరాలకు వస్త్రాలను టెస్కో ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రాథమిక చేనేత సహకార సంఘాల కార్మికులతో ఉత్పత్తి చేయించారని తెలిపారు. కానీ వివిధ శాఖలు టెస్కోకు, ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు రూ.485.89 కోట్లు చెల్లించలేదని వివరించారు. ఈ బకాయిలను చెల్లించకపోవడంతో యాజమాన్యాలు వస్త్ర పరిశ్రమలను నిలిపేశాయని పేర్కొన్నారు. రాష్ట్రంలోని చేనేత కార్మికులకు ఉపాధి కల్పించడానికి ప్రభుత్వ సంస్థలైన గ్రామపంచాయతీ, మున్సిపల్, ఆశ, అంగన్‌వాడీ, సింగరేణి, ఆర్టీసీ, పోలీస్, ప్రభుత్వ ఆస్పత్రులు, కార్యాలయాలు, గురుకుల పాఠశాలలు తదితర సంస్థలకు అవసరమయ్యే వస్త్రాలను చేనేత కార్మికులతో ఉత్పత్తి చేయించాలని సూచించారు. ఫలితంగా చేనేత, పవర్‌లూం కార్మికుల కుటుంబాలకు ఉపాధి దొరుకుతుందని తమ్మినేని ఈ సందర్భంగా తెలిపారు. వారి ఆకలి చావులు, ఆత్మహత్యలను నివారించొచ్చని కోరారు. తక్షణమే పై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించేలా రాష్ట్ర చిహ్నం

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ప్రజల ఆకాంక్షలతోపాటు రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా రాష్ట్ర చిహ్నం ఉండాలని మంత్రివర్గ ఉపసంఘం చైర్మెన్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధికారులకు సూచించారు. మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మంత్రివర్గ ఉప సంఘం సమావేశమైంది. 'రాష్ట్ర చిహ్నం, రాష్ట్ర విగ్రహం, రాష్ట్ర గీతం ఖరారు తదితరాంశాలపై చర్చించింది. సమావేశానికి మంత్రివర్గ ఉపసంఘం సభ్యులు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సీతక్క, కొండా సురేఖ తదితరులు హాజరయ్యారు. ప్రజాస్వామ్య ఆనవాళ్లను ప్రస్ఫుటించేలా రాష్ట్ర చిహ్నం ఉండాలని వారు తెలిపారు. తెలంగాణ విగ్రహం రాష్ట్రంలోని సామాన్య మహిళను గౌరవించేలా ఉండాలని సూచించారు. రాష్ట్ర గేయానికి సంబంధించి ప్రముఖ కవి అందెశ్రీతో చర్చించి నేటి కాలానికి అనుగుణంగా 'జయజయ హే' పాటకు కొన్ని మార్పులు చేర్పులు చేయాలని సూచించారు. ప్రముఖ కళాకారులు, మేధావులతో రాష్ట్ర చిహ్నం, విగ్రహానికి సంబంధించిన డిజైన్‌లను రూపొందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.రాష్ట్ర చిహ్నం, రాష్ట్ర గీతం, రాష్ట్ర విగ్రహం చిహ్నాల్లో రాష్ట్రానికి సంబంధించిన అంశాలు ఉండాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. చిహ్నంపై నాగార్జునసాగర్ డ్యామ్, ఇతర ముఖ్యమైన ఐకానిక్ చిత్రాలు ఉండాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోరారు. మెజార్టీ ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా ఏ ఒక్క వర్గం మనోభావాలు దెబ్బతినకుండా రాష్ట్ర చిహ్నాన్ని రీడిజైన్ చేయాల్సిన అవసరం ఉందని మంత్రి కొండా సురేఖ అభిప్రాయపడ్డారు. రాష్ట్ర గీతంలో అన్ని జిల్లాలకు చోటు కల్పించాలన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయ విలువలను ప్రతిబింబించేలా తెలంగాణ మహిళ విగ్రహాన్ని రీడిజైన్ చేయాలని మంత్రి సీతక్క కోరారు. సమావేశంలో సీఎం రాజకీయ కార్యదర్శి రఘునందన్ రావు, పర్యాటక, సాంస్కృతిక శాఖ కార్యదర్శి శైలజా రామయ్యర్, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ హనుమంతరావు, ప్రొటోకాల్ డైరెక్టర్ అరవిందర్ సింగ్ తదితర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ట్రావెల్ సేఫ్ (టీ-సేఫ్) సర్వీస్ ప్రారంభం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రయాణికుల భద్రత కోసం ఉద్దేశించిన ట్రావెల్ సేఫ్ (టీ-సేఫ్) యాప్‌ను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రారంభించారు. సచివాలయంలో మహిళా భద్రత విభాగం ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో నిర్వహించిన ప్రారంభ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

దేశంలోనే తొలిసారిగా పోలీసుల ద్వారా ఇలాంటి సేవలను రాష్ట్రంలో అందిస్తున్నట్టు తెలిపారు. ఇది కేవలం ఒక యాప్ మాత్రమే కాదనీ, మహిళలకు అందిస్తున్న సేవ అని చెప్పారు. దీనిపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని సూచించారు.

భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ...

సమగ్ర భూసర్వే నిర్వహించాలి



- కౌలు రైతులకు గుర్తింపు కార్డులివ్వాలి
- 7.5 లక్షల మంది పోడు రైతులకు పట్టాలివ్వాలి
- కృష్ణా పరివాహక ప్రాంతంలో సాగు నీరందించి పంటలను కాపాడాలి
- పంటనష్టంపై సర్వే జరిపి రూ.10 వేల పరిహారమందించాలి : భూ సదస్సులో వక్తల డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సమగ్ర భూ సర్వే నిర్వహించి పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం కనుగొనాలని తెలంగాణ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళ వారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన భూ సదస్సులో వక్తలు డిమాండ్ చేశారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులివ్వాలనీ, పంట నష్టంపై సర్వే జరిపి పరిహారం అందించాలనీ వారు కోరారు. డంపింగ్ యార్డులు, రైతు వేదికలు, ఇతర ప్రభుత్వ అవసరాల కోసం రైతుల నుంచి తీసుకున్న భూములకు పరిహారం చెల్లించాలనే పలు తీర్మానాలను ఆమోదించారు.

తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్ మాట్లాడుతూ 1940లో నిర్వహించిన సమగ్ర భూ సర్వే తర్వాత ఇప్పటి వరకు ఎలాంటి సర్వే జరగలేదని అన్నారు. నిజామాబాద్ జిల్లాను పైలట్ ప్రాజెక్ట్‌గా తీసుకుని సర్వే చేపట్టినా దాన్ని పూర్తి చేయలేదని గుర్తు చేశారు. 1971 పాసుపుస్తకాల చట్టాన్ని మార్చి బీఆర్ఎస్ ప్రభుత్వం 2020లో ఆర్వోఆర్ చట్టాన్ని ధరణి పేరుతో తెచ్చారని చెప్పారు. ఆ పోర్టల్ వచ్చిన తర్వాత రైతుల సమస్యలు పరిష్కారం కాకపోగా, మరిన్ని పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థలను పునరుద్ధరించాలనీ, కాస్తుకాలాన్ని తిరిగి ఏర్పాటు చేయాలని కోరారు. 2011 కౌల్దారి చట్టం ప్రకారం కౌలు రైతులకు గుర్తింపు కార్డులిచ్చి అన్ని ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాని డిమాండ్ చేశారు. 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం 11.5 లక్షల ఎకరాలకు పట్టాలిస్తామని చెప్పిన బీఆర్ఎస్ సర్కార్ కేవలం 4.2 లక్షల ఎకరాలకు మాత్రమే ఇచ్చిందన్నారు. పెండింగ్‌లో ఉన్న 7.5 లక్షల ఎకరాల పోడు భూములకు కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. డంపింగ్ యార్డులు, రైతు వేదికలు, ఇతర ప్రభుత్వ అవసరాల కోసం రైతుల నుంచి తీసుకున్న భూములకు పరిహారం చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. కృష్ణా పరివాహక ప్రాంతంలో సాగు నీరందించి పంటలను కాపాడాలనీ, పంటనష్టంపై రాష్ట్ర ప్రభుత్వం సర్వే జరిపి రూ.10 వేల పరిహారమందించాలని కోరారు. సదస్సుకు అధ్యక్షత వహించిన తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ ధరణి తర్వాత 16,57,407 భూ సమస్యలపై దరఖాస్తులు రాగా గత సర్కార్ 5,37,282 దరఖాస్తులను పరిష్కరించి, 5,37,984 దరఖాస్తులను తిరస్కరించిందని చెప్పారు. పెండింగ్‌లో ఉన్న 2.45 లక్షల దరఖాస్తుల పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం స్పెషల్ డ్రైవ్ చేపట్టిందన్నారు. మొదటి విడతలో 1.10 లక్షల దరఖాస్తులను పరిష్కరించామనీ, పెండింగ్ అర్జీల పరిష్కారానికి రెండవ విడత స్పెషల్ డ్రైవ్ చేపట్టిందని పేర్కొన్నారు. గత సర్కార్ హయాంలో నిజమైన సమస్యలను సైతం టార్గెట్ కోసం అధికారులు తిరస్కరించారనీ, వాటిని సమీక్షించి పరిష్కరించాలని కోరారు. కొత్త దరఖాస్తుల ఆన్‌లైన్‌ను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం భూ సమస్యలపై రాష్ట్రంలోని రైతు సంఘాలతో చర్చించాలని సూచించారు.

ఏఐకేఎస్ జాతీయ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి మాట్లాడుతూ పాసుపుస్తకాల చట్టం 26ను వెంటనే పునరుద్ధరించి పట్టాదారు, సాగుదారు, కౌలుదారు, తాకట్టుదారు అనే కాలాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి సూచించారు. వీటిని పునరుద్ధరించకుండా ఎన్ని సంస్కరణలు చేసినా భూ వివాదాలు పరిష్కారం కావని చెప్పారు. ట్రస్టులు, వ్యవసాయేతర, కాఫీ, రబ్బరు తోటల పేరుతో సీలింగ్‌కు తూట్లు పొడిచి వందల ఎకరాలను భూ స్వాములు కబ్జా చేశారని ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రైతు సంఘం ఉపాధ్యక్షులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ వీర తెలంగాణ సాయుధ పోరాటంలో వామపక్షాల నేతృత్వంలో 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచామని గుర్తు చేశారు. రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం కోసం కమ్యూనిష్టులు మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. భూ సదస్సులో ఆమోదించిన తీర్మానాలను మెమోరాండం ద్వారా ముఖ్యమంత్రిని కలిసి అందించనున్నట్టు తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు మాట్లాడుతూ ధరణి వల్ల భూ స్వాములకు లాభం జరిగిందే తప్ప పేదరైతులకు కాదన్నారు. కొడంగల్, చౌటుప్పల్ తదితర ప్రాంతాల్లో వందల ఎకరాల భూములు వారి వశమయ్యాయని గుర్తు చేశారు. లోప భూయిష్టమైన ఈ పోర్టల్‌ను సమూలంగా ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు బి. ప్రసాద్ మాట్లాడుతూ కేరళ తరహాలో ఉపాధి హామి పథకాన్ని పట్టణ పేదలకు అమలు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రిలో భట్టి, కొండా సురేఖపై కులవివక్ష

- ఈ ఘటనపై విచారణ జరిపించాలి
- బాధ్యులను చట్ట ప్రకారం శిక్షించాలి : సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

యాదాద్రి ఆలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పట్ల ఆలయ నిర్వాహకులు కులవివక్షను ప్రదర్శించారని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ విమర్శించింది. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ముఖ్యమంత్రితోపాటు సందర్శించిన మంత్రుల్లో వారిద్దరినీ మాత్రమే వేరుగా చూశారని తెలిపారు. సీఎం దంపతులకు, అగ్రవర్ణాలకు చెందిన ఇతర మంత్రులకు కుర్చీలు వేసి, వారిద్దరిని మాత్రం చిన్న పీటలమీద కూర్చోబెట్టి కులవివక్షను ప్రదర్శించారని పేర్కొన్నారు. సీఎం సమక్షంలో వివక్ష ప్రదర్శించడం మరింత ఆందోళనకరమని తెలిపారు. ఇతర మంత్రులు కూడా కనీసం ప్రొటోకాల్ పాటించలేదని పేర్కొన్నారు. ఉప ముఖ్యమంత్రి, దేవాదాయ శాఖ మంత్రి కూర్చున్న తర్వాత మిగిలిన స్థానాల్లో వారు కూర్చుని ఉంటే హుందాగా ఉండేదని వివరించారు. ఈ ఘటనపై విచారణ జరిపించాలనీ, కులవివక్షకు బాధ్యులైన వారిని చట్ట ప్రకారం శిక్షించాలని డిమాండ్ చేశారు.

317 జీవో సమస్యలను పరిష్కరిస్తాం

- 14న ఉద్యోగ సంఘాలతో సమావేశం
- గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు : మంత్రివర్గ ఉపసంఘం చైర్మెన్ దామోదర రాజనర్సింహ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో 317 జీవో ద్వారా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రివర్గ ఉపసంఘం చైర్మెన్ దామోదర రాజనర్సింహ చెప్పారు. మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో 317 జీవోపై ఏర్పడిన మంత్రివర్గ ఉపసంఘం సమావేశాన్ని రాజనర్సింహ అధ్యక్షతన నిర్వహించారు. ఉపసంఘం సభ్యులు మంత్రులు డి శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. 317, 46 జీవోల వల్ల ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులను అడిగి వారు తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి ఉన్నతాధికారులకు రాజనర్సింహ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. 317 జీవోలోని లోటుపాట్లు, పలు అంశాలపై లోతుగా అధ్యయనం చేయాలని నిర్ణయించామని తెలిపారు. ఆ జీవోపై వివిధ ఉద్యోగ సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలతో ఈనెల 14న సాయంత్రం సమావేశం నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఫిర్యాదులను స్వీకరించడానికి గ్రీవెన్స్‌సెల్‌ను ఏర్పాటు చేయాలనీ, రాష్ట్ర సర్వీసెస్ శాఖ సెక్రెటరీ నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని వివరించారు. అందుకు ఆన్‌లైన్ ద్వారా అవకాశం కల్పించాలని సూచించారు. వారి సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రభుత్వం ముందుకు వచ్చిందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో హోంశాఖ ముఖ్య కార్యదర్శి జితేందర్, విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి క్రిస్టినా జెడ్ చోంగ్తు, పీఆర్సీ కమిటీ చైర్మెన్ శివశంకర్, సచివాలయ సర్వీసెస్ సెక్రెటరీ నిర్మల, విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజాతోపాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

కార్మికులకు తీవ్ర అన్యాయం

- వేతనాలు పెంచకుండా పాతజీవోలనే కొత్తగా ఇచ్చారు
- షెడ్యూల్డ్ ఎంప్లాయ్‌మెంట్స్ వేతనాలపై సీఐటీయూ అభ్యంతరాలు : కార్మికశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఐ. రాణీ కుముదినికి వినతిపత్రం అందజేత

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కార్మికులకు 73 షెడ్యూల్డ్ ఎంప్లాయ్‌మెంట్స్‌లలో కనీస వేతనాల సవరణ పేరిట వేతనాలు పెంచకుండా పాతజీవోలనే కొత్తగా విడుదల చేసి కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందని సీఐటీయూ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పాలడుగు భాస్కర్, ఉపాధ్యక్షులు భూపాల్ ఆవేదన వ్యక్తం చేశారు. జీవోలపై సవరణలు, సూచనలు చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు పలు సవరణలు సూచిస్తూ మంగళవారం హైదరాబాద్‌లో కార్మిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఐ.రాణి కుముదినికి సీఐటీయూ తరపున వారు వినతిపత్రం అందజేశారు. '2006 నుంచి 2012 మధ్యన ఉమ్మడి రాష్ట్రంలో కార్మిక శాఖ కనీస వేతనాలను సవరించింది. అప్పటినుంచి 2024 వరకు కనీస వేతనాల సవరణ జరగలేదు. ఐదేండ్లకోసారి వేతనాలు సవరించాలనే నిబంధనను యాజమాన్యాలు, యాజమాన్య సంఘాల ఒత్తిడితో తొక్కిపెట్టారు. 2023 డిసెంబర్‌లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా టీఆర్ఎస్ బాటలోనే కార్మికుల వేతనాలు పెంచకుండా జీఓలు జారీ చేసింది. వీటిపై కూడా సీఐటీయూ పలు అభ్యంతరాలున్నాయి. సగటున రూ.11 వేల వేతనం నిర్ణయించడం సరిగాదు. దీన్ని బట్టి చూస్తే కాంగ్రెస్ ప్రభుత్వం పెంచింది సున్నా. పెరిగిన ధరలకనుగుణంగా కనీస వేతనం వాస్తవంగా రూ.28,233 నిర్ణయించాలి. కనీస వేతనాల చట్టం 1948, 1992 సుప్రీంకోర్టు జడ్జిమెంట్, 15వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ తీర్మానాల మేరకు పెరిగిన ధరలకనుగుణంగా కార్మికుల కనీస వేతనాలు నిర్ణయించాలి. వీటన్నింటినీ రాష్ట్ర ప్రభుత్వం పక్కనబెట్టి నిర్ణయించడం అశాస్త్రీయం. గత ప్రభుత్వం 2021 జూన్‌లో 5 రంగాలకు ఫైనల్ నోటిఫికేషన్లు ఇచ్చింది. వాటిలో కనీస వేతనం అన్‌స్కిల్డ్ వర్కర్‌కు రూ.18,019గా నిర్ణయించింది.

వీటిపైన యాజమాన్య సంఘాలు అభ్యంతరం వ్యక్తం చేస్తే పెండింగ్‌లో పెట్టింది. దీనిపై హైకోర్టులో కేసు కూడా నడుస్తున్నది. వీటన్నింటినీ కాదని ప్రస్తుత ప్రభుత్వం వేతనాలు తగ్గిస్తూ ఆగమేఘాల మీద జీఓలు ఇవ్వడం పారిశ్రామికేతర ప్రయోజనాలు తప్ప కార్మికుల కష్టాలను, విజ్ఞప్తులను పట్టించుకోలేదు' అని వినతిపత్రంలో సీఐటీయూ నేతలు పేర్కొన్నారు.

టెంపరేచర్ @ 40 డిగ్రీలు

మార్చిలోనే భానుడి భగభగ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

భానుడు భగభగ మండిపోతున్నాడు. ఎండవేడిమితో బెదరగొడుతున్నాడు. ఉక్కపోతతో అల్లాడిస్తున్నాడు. మార్చి రెండో వారంలోనే గరిష్ట ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకుపైగా నమోదవుతున్నాయి. రాత్రిపూట కనిష్ట ఉష్ణోగ్రతలు కూడా కొన్ని చోట్ల 24 డిగ్రీల వరకు నమోదవుతున్నాయి.

మంగళవారం నాడు ఆదిలాబాద్ జిల్లా తాళ్లమడుగులో అత్యధికంగా 40.8 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత రికార్డయింది. దస్తూరాబాద్(నిర్మల్‌జిల్లా)లో 40.4 డిగ్రీలు, మల్లాపూర్(జగిత్యాల)లో 40.4 డిగ్రీలు, అలియాబాద్(మేడ్చల్ మల్కాజిగిరి)లో 40 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో ఆయా జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికను వాతావరణ శాఖ జారీ చేసింది.

చాలా జిల్లాల్లోనూ 39 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. హైదరాబాద్‌లోనూ పలుచోట్ల 38 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. వచ్చే మూడ్రోజుల పాటు పొడి వాతావరణం ఉంటుందనీ, ఉష్ణోగ్రతలు కూడా పెరుగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది.

హైదరాబాద్‌లోనూ వచ్చే మూడ్రోజుల పాటు 36 నుంచి 38 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు నమోదవుతాయని పేర్కొంది. ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటుతున్న క్రమంలో, ఉక్కపోత తీవ్రమవుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదైన ప్రాంతాలివే.

తాళ్లమడుగు(ఆదిలాబాద్)	40.8 డిగ్రీలు
దస్తూరాబాద్ (నిర్మల్)	40.4 డిగ్రీలు
మల్లాపూర్(జగిత్యాల)	40.4 డిగ్రీలు
అలియాబాద్(మేడ్చల్ మల్కాజిగిరి)	39.9 డిగ్రీలు
సత్నాల(ఆదిలాబాద్)	39.6 డిగ్రీలు
నిజామాబాద్	39.6 డిగ్రీలు
కడెం పెద్దూరు	39.5 డిగ్రీలు
వీర్నపల్లి(రాజన్నసిరిసిల్ల)	39.4 డిగ్రీలు
గుబ్బగుర్తి(ఖమ్మం)	39.3 డిగ్రీలు
ములుగు(సిద్దిపేట)	39.3 డిగ్రీలు

సీఏఏ వల్ల ఎలాంటి ప్రయోజనం లేదు..

- ఆ చట్టాన్ని రాష్ట్రంలో అమలు చేయం : సీఎం స్టాలిన్

చెన్నై: సార్వత్రిక ఎన్నికల వేళ కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన వివాదాస్పద పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ)పై ప్రతిపక్షాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. తాజాగా తమిళనాడు సీఎం స్టాలిన్ సైతం ఈ చట్టాన్ని వ్యతిరేకించారు.సీఏఏ చట్టం వల్ల ఎలాంటి ప్రయోజనాలు ఉండవని, అలాంటి చట్టాన్ని తమిళనాడు రాష్ట్రంలో అమలు చేయబోమని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ) వల్ల ఎలాంటి ఉపయోగం గానీ, ప్రయోజనాలు గానీ లేవు. ఇది పూర్తిగా అసమంజసమైనది. ఇది భారతీయ ప్రజల మధ్య విభేదాలను సృష్టిస్తుంది.

కొత్త సమగ్ర సాగునీటి చట్టం వచ్చేనా ?

- ఆస్తుల రక్షణ, వరదల నిర్వహణ లక్ష్యం
- భూములు ఆక్రమిస్తే 'ఐపీసీ' కొరడా
- పరిశ్రమల నుంచి సాగునీటి
- చార్జీల వసూలుకు చట్టబద్ధత

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్



సాగునీటి ప్రాజెక్టుల ఆస్తుల రక్షణ, వరదల నిర్వహణ, పరిశ్రమల నుంచి సాగునీటి ఛార్జీల వసూలు, విద్యుత్ కేంద్రాలు, పంప్‌హౌజ్ తదితర అంశాలపై స్పష్టతతో కూడిన కొత్త సమగ్ర సాగునీటి చట్టం రూపకల్పనకు రాష్ట్ర సాగునీటి శాఖ ప్రయత్నించింది. గత సంవత్సరం అక్టోబరు ఈ తరహా సన్నాహాలు చేసింది. కొన్ని సమావేశాలు నిర్వహించింది. ప్రభుత్వం మారడంతో కొంత సమయం పట్టే అవకాశాలు ఉన్నాయి. పాత చట్టాల్లోని లోపాలను అధ్యయనం చేయడం, ఇతర రాష్ట్రాల్లో అమల్లో ఉన్న వాటిని పరిశీలించి పటిష్టమైన కొత్త చట్టాన్ని తయారుచేయడం లక్ష్యం. ఇందుకోసం ఇండియన్ పీనల్ కోడ్(ఐపీసీ)ని సైతం వాడుకోనున్నారు. దీనిపై సాగునీటి శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్‌ల స్థాయిలో 2020లోనే ప్రత్యేకంగా ఒక కమిటీని నియమించిన సంగతి తెలిసిందే.

పాతవి నాలుగున్నా..

పాతవి నాలుగు చట్టాలున్నా, అవీ లోపభూయిష్టంగా ఉన్నాయనీ, వాటితో ఎప్పటికప్పుడు ఉత్పన్నమయ్యే సమస్యలు పరిష్కారం కావడం లేదనే ఉద్దేశ్యంతో కొత్త చట్టం అవసరమని భావిస్తున్నారు. ఈ తరుణంలో కొత్త సమగ్ర చట్టానికి ఊపిరిపోసేందుకు సమాలోచనలు చేశారు. తద్వారా సాగునీటి రంగంలో వస్తున్న అనవసర సమస్యలు, ఇబ్బందులకు చెక్ పెట్టేందుకు కొంత అంతర్గత కృషి జరిగింది. ఈ చట్టంలో సాగునీటి శాఖతోపాటు ప్రాజెక్టుల ఆస్తులను రక్షించడానికి కావాల్సిన రక్షణలు కల్పించాలనే కోణంలో గతంలో కసరత్తు జరిగింది. విద్యుత్ కేంద్రాలు, పంపు హౌజ్‌లు, కాలువలు, ఆస్తుల రక్షణ కోసం అవసరమైన అన్నీ అంశాలపై చర్చించి ఆమేరకే చట్టాన్ని రూపొందించాలని సాగునీటి శాఖ ఉన్నతాధికారులు భావించారు.

కొత్త చట్టం అందుకే

సాగునీటి శాఖ గత సంవత్సరం సెప్టెంబరులో పరిశ్రమలకు సరఫరా చేసే నీటికి యూజర్ ఛార్జీలు వసూలుకు అవసరమైన నిబంధనలు కొత్త చట్టంలో పొందుపరచాలని గత ప్రభుత్వం భావించింది. ఈ విషయంలో కొత్త సర్కార్ నిర్ణయం ఎలా ఉండనుందో వేచిచూడాల్సిందే. రాష్ట్రంలోని ఆయా ప్రాజెక్టులకు సంబంధించిన భూములను ఆక్రమిస్తే ఐపీసీ సెక్షన్ల ఆధారంగా కేసుల నమోదుకు అవకాశం కల్పించనున్నారు. సాగునీటి శాఖ పరిధిలో 11 లక్షల ఎకరాల భూములు ఉన్నాయి. అలాగే 1.25 కోట్ల ఎకరాలకు సాగునీటిని ఆయా ప్రాజెక్టుల ద్వారా అందిస్తున్నట్టు గత ప్రభుత్వం చెప్పింది. దాదాపు 80 శాతం భూములకు నీటి సరఫరా జరుగుతున్నదనే ప్రచారం చేసింది. కాగా మిగతా భూములకు భూగర్భజలాలపైనే ఆధారపడాల్సి వస్తున్నది. వరదల నిర్వహణ, భారీ సాగునీటి ప్రాజెక్టులను కొత్త చట్టం పరిధిలోకి తేవాలని సాగునీటి శాఖ యోచిస్తున్నది.

ఆయా రాష్ట్రాల్లో అధ్యయనం

కేరళ, మహారాష్ట్ర, జమ్మూకాశ్మీర్ తదితర రాష్ట్రాల్లోని చట్టాలను అధ్యయనం చేయాలని ప్రభుత్వం సాగునీటి శాఖకు సూచించిన విషయం విదితమే. 1947, 1965, 1984, 1994లో వచ్చిన సాగునీటి, రైతుల చట్టాలకు మార్పులు చేయడం ద్వారా కొత్త చట్టాన్ని రూపొందించాలని సర్కారు నిర్ణయించింది. ఈమేరకు కొంతకాలం వేగంగా కసరత్తు కొనసాగింది. సర్కారు మారడం, కాళేశ్వరం పరిధిలోని మేడిగడ్డ పిల్లర్లు కుంగడం, అన్నారం బ్యారేజీలో సీపేజీ(బుంగలు) రావడంతో గత సెప్టెంబరులో సాగునీటి శాఖ ఉన్నతాధికారులతో కొత్త చట్టం రూపకల్పన కోసం ప్రత్యేకంగా భేటి జరిగింది. ఈ సందర్భంగా కొంతమేర కదలిక వచ్చింది. వచ్చే వారం రోజుల్లో మరోసారి సమావేశం జరిగే అవకాశాలు ఉన్నాయని సమాచారం. పాత చట్టాలను పక్కాగా పరిశీలించడం ద్వారా కొత్త చట్టానికి కోరలు తొడగాలనే యోచనలో ప్రభుత్వం ఉన్నట్టు తెలిసింది. ఆదిశగానే కొత్త సమగ్ర సాగునీటి చట్టం రూపొందే అవకాశాలు ఉన్నాయి.

మరికొంత సమయం..

కాళేశ్వరం హడావిడి పూర్తయ్యాక కొత్త ప్రభుత్వం కొత్త సాగునీటి చట్టంపై దృష్టిపెట్టే అవకాశాలు ఉన్నాయి. 'సాగునీటి శాఖకు చెందిన అన్నీ అంశాలపై కొత్త ప్రభుత్వం దృష్టిలో ఉన్నాయి. ప్రాజెక్టులు, ఆయకట్టు, నిధులు అన్ని విషయాలపైనా అవగాహన ఉంది. కొత్త చట్టంపై దృష్టిపెట్టడానికి ఇంకా కొంత సమయం పట్టొచ్చు' అని పేరు రాయడానికి ఇష్టపడని ఒక ఇంజినీర్ ఇన్ చీఫ్ 'నవతెలంగాణకు తెలిపారు.

మహిళా ఉద్యమ దిక్సూచి ఐద్వా

- సీనియర్ నాయకురాలు టీ జ్యోతి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్



మహిళల హక్కులకోసం గళమెత్తుతూ నిరంతర పోరాటాలు నిర్వహిస్తున్న ఏకైక మహిళా సంఘం ఐద్వా అని ఆ సంఘం సీనియర్ నాయకురాలు టి జ్యోతి చెప్పారు. మహిళా ఉద్యమానికి తమ సంఘం దిక్సూచి అని తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని వీరనారి ఐలమ్మ భవనంలో ఐద్వా అవిర్భావ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ ఐద్వా ఆధ్వర్యంలో ప్రజాస్వామ్యం, సమానత్వం, స్త్రీ విముక్తి కోసం నిరంతరం పోరాటాలు జరుగుతున్నాయన్నారు. ఆ పోరాటాల ఫలితంగా ఆస్తి హక్కు, సమాన పనికి సమానవేతనం, గృహ హింస, లైంగిక వేధింపుల నిరోధం, నిర్భయ చట్టలు వచ్చాయని గుర్తు చేశారు. అవి ఉన్నప్పటికీ మహిళలపై హింస, లైంగిక వేధింపులు రోజురోజుకు అనేక రూపాల్లో పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. మహిళలు వ్యవసాయం, విద్య, వైద్యం, క్రీడలు, సైన్స్, శాస్త్ర సాంకేతిక రంగాల్లో పురోగతి సాధిస్తున్నారని వివరించారు. అయినా వారి పట్ల చిన్న చూపు, వివక్షత కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతంత్ర్యం వచ్చి 75ఏండ్లు పూర్తయినా రాజ్యాంగ లక్ష్యాలు నేరవేరలేదని తెలిపారు. మోడీ అధికారంలోకి వచ్చిన 10 ఏండ్ల నుంచి ప్రజా, మహిళా, కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మరోపక్క కేంద్రం నిత్యావసర ధరలు పెంచి పేద, మధ్యతరగతి ప్రజలపై భారాలు మోపుతున్నదని చెప్పారు. భిన్నంత్వంలో ఏకత్వం కలిగిన దేశంలో నివసించే ముస్లింలకు ఈ దేశ పౌరసత్వం వర్తించిందంటూ చెప్పటమేంటని ప్రశ్నించారు. ఐద్వా ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మీ మాట్లాడుతూ సంఘం ఏర్పడిన నుంచి అన్ని వర్గాల మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై అధ్యయనం చేసి వాటి పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తున్నాయని తెలిపారు. కుటుంబపరంగా, సామాజికంగా అనేక ఆటంకాలను మహిళలు ఎదుర్కొంటున్నారని వాపోయారు. అయితే వీరికి పని ప్రదేశాల్లో భద్రత లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్ణయాధికారాల్లోనూ మహిళల భాగస్వామ్యం ఉండాలని చెప్పారు. చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐద్వా ఉపాధ్యక్షురాలు కె.ఎస్ ఆశాలత, రాష్ట్ర కమిటీ సభ్యురాలు శశికళ, నాయకురాలు పద్మ, లక్ష్మి, మంజుల, కవిత తదితర పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ - సంతోష్‌నగర్



ఏఐవైఫ్ వాల్ పోస్టర్‌ను ఏఐవైఫ్ హైదరాబాద్ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్.మహమూద్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా యువతకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఈ నెల 18,19,20వ తేదీల్లో నిర్వహిస్తున్నట్టు చెప్పారు. విజేతలకు భగత్ సింగ్ మెమొంటోలు అందజేస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ ఆవిష్కరణలో దశరథ్ నాయక్, గోపాల్ నాయక్, మత్రు, హరి తదితరులు పాల్గొన్నారు.

నైతిక విజయం మాదే : కార్పొరేటర్ నీలా రవి నాయక్



నవతెలంగాణ - మీర్‌పేట్

మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌పై పెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయినా నైతికంగా విజయం మాదే అని 29వ డివిజన్ కార్పొరేటర్ నీలా రవి నాయక్ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న మేయర్ చేస్తున్న అరాచకాలను ఎదిరించేందుకు ఒక సాధారణ మహిళ వెంట 29మంది కార్పొరేటర్లు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిలిచారంటేనే నైతిక విజయం సాధించామని తెలిపారు. కొంతమంది కార్పొరేటర్లు నమ్మించి మోసం చేసారని మండిపడ్డారు. ప్రస్తుతానికి భౌతికంగా గెలవకపోయిన ఎప్పటికైనా ధర్మం గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తనకు సహకరించిన కార్పొరేటర్లకు, నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

మూసీ ప్రక్షాళన వెంటనే చేపట్టాలి



- సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సౌత్ జిల్లా కమిటీ కార్యదర్శి అబ్బాస్

నవతెలంగాణ - సంతోష్‌నగర్

మూసీ పరివాహక ప్రాంత ప్రజలకు ఎటువంటి నష్టం చేకూర్చకుండా సరైన మాస్టర్ ప్లాన్ చేసి, ప్రక్షాలన కార్యక్రమాలను వెంటనే చేపట్టాలని సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సౌత్ జిల్లా కమిటీ కార్యదర్శి ఎం.డి. అబ్బాస్ డిమాండ్ చేశారు. సంతోష్‌నగర్, ఐఎస్ సదన్‌లోని పార్టీ కార్యాలయంలో మంగళవారం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూసీ నది ప్రక్షాలన చేపట్టి, పరిసరాలను అభివృద్ధి కేంద్రాలుగా మార్చాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సీపీఐ(ఎం) స్వాగతిస్తున్నదని తెలిపారు.

మూసీ నది కాలుష్యం నుండి ప్రజలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు. హైదరాబాద్ నగర పరిసరాల్లోని పరిశ్రమల నుండి వెలువడే రసాయనాలు నాలాల ద్వారా చేరుతున్నాయని, దీంతో దోమల బెడద, దుర్గంధం తదితర సమస్యల వలన ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యల నుండి ప్రజలను రక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. మూసీకి ఇరువైపుల అక్రమ కట్టడాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. మూసీ శుద్ధతో వికారాబాద్ నుండి మిరియాలగూడ క్రిష్ణానది మధ్యనున్న దాదాపు 40గ్రామాలకు పైగా తాగు, సాగు నీటి సమస్య తీరుతుందని హర్షం వ్యక్తం చేశారు. పేదలకు ఎటువంటి నష్టం లేకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టి, శుద్ధి కార్యక్రమాలు వెంటనే ప్రారంభించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి. విఠల్, పి.నాగేశ్వర్, ఎల్.కోటయ్య, ఎం.మీన, అబ్దుల్ సత్తార్, శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

15,16న నగరానికి రాష్ట్రపతి రాక..



- పర్యటన ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి
- జిల్లా కలెక్టర్ అనుదీప్

నవతెలంగాణ-సిటీబ్యూరో

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ నెల 15,16వ తేదీల్లో హైదరాబాద్‌లో పర్యటించనున్న నేపథ్యంలో వారి పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టి.. విజయవంతం చేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్రపతి నిలయంలోని సమావేశ మందిరంలో పోలీస్, ఆర్అండ్‌బీ, ఫైర్, ఎనర్జీ, బీఎస్ఎన్ఎల్, ఐటీ, పీఆర్అండ్ఆర్‌డీ, కంటోన్మెంట్ అధికారులతో కో-ఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత రాష్ట్రపతి ఈనెల 15 శుక్రవారం నాడు హైదరాబాద్ చేరుకొని కన్హాశాంతి వనం, సికింద్రాబాద్ బొల్లారం రాష్ట్రపతి నిలయం సందర్శిస్తారని తెలిపారు. 16 శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి 11.30 గంటల వరకు రాష్ట్రపతి నిలయంలో ఉంటా రని, 12గంటలకు బయలుదేరి వెళ్తారని కలెక్టర్ తెలిపారు. ఎలాంటి లోటుపాట్లకు తావివ్వకుండా ప్రోటోకాల్ ప్రకారం పటిష్ట ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పోలీస్ శాఖ అధికారులు లా అండ్ ఆర్డర్ పటిష్ట బందోబస్తు, ఆర్అండ్‌బీ అధికారులు బారికేటింగ్, రోడ్ల మరమ్మతులు, లైటింగ్ ఏర్పాట్లను చూడాలన్నారు. అగ్నిమాపక శాఖ ఫైర్ ఫైటర్స్‌ను, వైద్య ఆరోగ్యశాఖ వైద్యులను, మెడిసిన్స్ అందుబాటులో ఉంచాలన్నారు. ఆర్పీ నిలయం సిబ్బంది పరిసరాలలో చెత్తా చెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని ఎలక్ట్రిసిటీ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ఈ సమావేశంలో కంటోన్మెంట్ బోర్డు సీఈవో, ఈఈ ఆర్అండ్‌బీ శ్రీనివాసరావు, డీఎంఅండ్ హెచ్‌వో డాక్టర్ వెంకట్, ఏసీపీ వీవీఎస్ రామలింగరాజు, అగ్నిమాపక శాఖ అధికారి మధుసూదన్ రావు, అటవి శాఖ అధికారి వి.జ్యోతి, ఆర్డీవో, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





దుబ్బకుంటలో బోర్డు పాతిన మున్సిపల్ సిబ్బంది

నవతెలంగాణ-తుర్కయంజాల్

తుర్కయంజాల్‌లోని దుబ్బకుంటను కాపాడేందుకు రెవెన్యూ, మున్సిపాలిటీ అధికారులు రక్షణ చర్యలు చేపట్టారు.



మంగళవారం కబ్జాకు గురైన కుంట ప్రాంతంలో మున్సిపల్ అధికారులు ప్రభుత్వ స్థలంగా గుర్తిస్తూ బోర్డును ఏర్పాటు చేశారు. అలాగే కబ్జాకు గురైన దుబ్బకుంటను అబ్దుల్లాపూర్‌మెట్ ఎమ్మార్వో రవీందర్ దత్తు పరిశీలించారు. ఉన్నతాధికారుల సలహా తీసుకొని దుబ్బకుంట కాపాడడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. సర్వే నెంబర్ 631ను పూర్తిగా రీ సర్వే చేయిస్తామని అన్నారు. ప్రభుత్వ భూమిని గుర్తించి హద్దురాళ్లు ఏర్పాటు చేయిస్తామన్నారు. ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పున్న నిర్మల జన్మదిన వేడుకలు

నవతెలంగాణ - చైతన్యపురి

ఆర్కేపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెంట్ కార్పొరేటర్ అభ్యర్థి పున్న నిర్మల జన్మదిన వేడుకలను పారిశుద్ధ్య కార్మికుల మధ్యన మంగళవారం ఘనంగా నిర్వహించారు. డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న గణేష్ నేత ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో టీపీసీసీ సభ్యుడు దేప భాస్కర్ రెడ్డి నిర్మలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండి మధుసూదన్ రావు, తలాటి



రమేష్, నల్లంకి ధనరాజ్, జెల్లా జగన్నాథం, గడ్డం లక్ష్మీనారాయణ, కౌకుంట్ల రవితేజ, దుర్గాప్రసాద్, మహేందర్, సాయి, బండి గోపాలరావు, సంగం రమేష్ దోర్నాల చంద్రమౌళి, సందీప్, నాగేశ్వర్ రావ్, రేణుక, జయశ్రీ పాల్గొన్నారు.

సబితమ్మను కలసిన కార్పొరేటర్లు



నవతెలంగాణ - మీర్ పేట్

మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి కార్పొరేటర్లతో కలిసి మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని మంగళవారం కలిశారు. మీర్‌పేట్ మేయర్‌పై పెట్టిన అవిశ్వాసం వీగిపోవడంతో శుభాకాంక్షలు తెలియజేశారు. సబితమ్మను కలిసిన వారిలో కార్పొరేటర్లు సిద్దాల పద్మ అంజయ్య, ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్, బొక్క రాజేందర్ రెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, జేటవత్ శ్రీనివాస్ నాయక్, లక్ష్మణ్, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మీ సేవకుడిగా వస్తున్న : ఈటల



నవతెలంగాణ - హయత్ నగర్

నాయకుడిగా కాదు మీ సేవకుడిగా మల్కాజిగిరి ప్రజల ముందుకు వస్తున్నానని బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మన్సూరాబాద్ డివిజన్ పరిధిలో జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ రెడ్డి నేతృత్వంలో మార్నింగ్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మన్సూరాబాద్ పెద్ద చెరువు నందు వాకర్స్‌ను, సహారా స్టేట్స్ కాలనీ సభ్యులను ఈటల రాజేందర్ కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా డబ్బుతోనే కేంద్ర ప్రభుత్వం నార్తన్ స్టేట్స్‌ను అభివృద్ధి చేసిందని హేళనగా గత ప్రభుత్వంలో కేసీఆర్ మాట్లాడారని అన్నారు. ప్రజలు కట్టిన పన్నులకు కాపలాదారులు మాత్రమేనని యజమానులు కారు అని తెలిపారు. వారసత్వ రాజకీయాలు లేకుండా ఈ దేశమే సర్వస్వం అని, 140 కోట్ల మంది ప్రజల క్షేమమే ధ్యేయమని బతికేటటువంటి వ్యక్తి మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ అని గర్వంగా చెప్పుకుంటానని అన్నారు. అలాంటి వ్యక్తి సారథ్యంలో పనిచేయడం సంతృప్తినిస్తుందన్నారు. ఈ సమావేశంలో బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి, కన్వీనర్ కొత్త రవీందర్ గౌడ్, కార్పొరేటర్ వెంకటేశ్వర్ రెడ్డి, తుంగతుర్తి బీజేపీ ఇంచార్జి కడియం రామచంద్రయ్య, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వేమన్ రెడ్డి, వివిధ కాలనీల సంక్షేమ సంఘం నాయకులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కూతురు పెండ్లి కోసం

దాచుకున్న డబ్బులు చోరీ



నవతెలంగాణ - మీర్‌పేట్

కూతురు పెండ్లి కోసం దాచిపెట్టుకున్న డబ్బులు, బంగారం చోరీకి గుర య్యాయి. ఈ ఘటన మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధి హస్తినాపురంలోని మెయిన్ రోడ్డు పక్కన మంగళవారం తెల్లవారు జామున జరిగింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం..వనపర్తి జిల్లా, ఆత్మకూరు మండలం, జూరాల గ్రామానికి చెందిన గుండాల పద్మ-హనుమంతు దంపతులు. రెండేళ్ల కిం దట బతుకుదెరువుకు హైదరాబాద్‌కు వచ్చారు. నగరంలోని హస్తినాపూర్‌లో బిల్డర్ శ్రీనివాస్, మోహన్ దగ్గర వాచ్ మెన్‌గా పనిచేస్తున్నారు. మంగళవారం తెల్లవారుజామున గుర్తుతెలియని దుం డగులు దాదాపు రూ.3లక్షలు, తులం బంగారం, మొబైల్ ఫోన్‌ను ఎత్తుకెళ్లారు. వీరికి అశోక్, అఖిల అనే ఇద్దరు పిల్లలు ఉన్నారు. వీళ్లు డిగ్రీ చదువుతున్నారు. వారికి సంబంధించిన సర్టిఫికెట్స్ సైతం ఎత్తుకెళ్లారు. దీంతో బాధితురాలు పద్మ మీర్‌పేట్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. కూతురు పెండ్లి కోసం కష్టపడి దాచుకున్న నగదు పోవడంతో కన్నీరుమున్నీరుగా విలపించారు. సీసీ టీవీ ఆధారంగా కేసును పరిశీలించి, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియాలో

అమలవుతున్న రూల్ ఆఫ్ రిజర్వేషన్లు



- జీఎస్ఐ అదనపు డైరెక్టర్ జనరల్, విభాగాధిపతి సీహెచ్. వెంకటేశ్వరరావు

నవతెలంగాణ -నాగోల్

భారత ప్రభుత్వం గైడెన్స్ ప్రకారం జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియాలో అన్ని క్యాడర్లలో సకాలంలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేస్తున్నామని జీఎస్ఐ అడిషనల్ డైరెక్టర్ జనరల్, విభాగాధిపతి సిహెచ్ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. నాగోల్ డివిజన్‌లోని బండ్లగూడలో గల జీఎస్ఐలో జియోలాజికల్ సర్వే ఇండియన్ షెడ్యూల్డ్ క్యాస్ట్ అండ్ షెడ్యూల్డ్ ట్రైబ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్, సదరన్ రీజియన్ త్రైమాసిక సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిహెచ్. వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా జీఎస్ఐ ఎస్సీ, ఎస్టీ, ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఆదార్ల మహేష్, రీజినల్ సెక్రటరీ మదిర సత్యనారాయణలు ఘనంగా సత్కరించారు. అనంతరం అదనపు డైరెక్టర్ జనరల్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ భారత ప్రభుత్వ గైడ్ లైన్ ప్రకారం, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియాలో రిజర్వేషన్ రోస్టర్ యొక్క నేటి కార్యకలాపాలు, పదోన్నతి పొందే సమయంలో ఖచ్చితంగా పర్యవేక్షించబడి, అమలు చేయబడుతుందని స్పష్టం చేశారు. రిజర్వేషన్ల అంశంపై చర్చించామని, రిజర్వేషన్ నిబంధనల ఉల్లంఘన జరగదని అన్నారు. అలాగే లోయర్, అప్పర్ డివిజన్ క్లర్క్, మల్టీ టాస్కింగ్ ఫోర్స్ (ఎంటీఎస్) వంటి కొత్త రిక్రూట్‌మెంట్‌లతో అసిస్టెంట్ పోస్టుల భర్తీకి భారత ప్రభుత్వ మార్గదర్శకాలు, ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు వేగంగా పనులు జరుగుతున్నాయని చెప్పారు. ఈ సమావేశంలో డైరెక్టర్ (పి అండ్ ఏ) హర్మోహన్ మిశ్రా, డైరెక్టర్ (జియాలజీ) మరియు ఎల్ వో ఎస్ కాంబ్లే, అసిస్టెంట్ డైరెక్టర్ (పి అండ్‌ఏ) కె. రాజగోపాల్, అసోసియేషన్ సభ్యులు కబిరాజ్ సేఠి, బి.లింగ్యా, బి.శ్రీనివాసరావు, జె.రాజశేఖర్, కిషోర్ కుమార్, ఎం.చక్రేశ్వర్, ఎ.మేఘరాజ్, బి.కె.అమర్‌నాథ్, ఎ.శివశంకర్, బి.ఆనంద్ కుమార్, జి.మల్లేష్, ఎస్‌యు:కేరళ జాన్ పౌన్‌రాజ్, ఎస్‌యు:తమిళనాడు మరియు పాదుచ్చేరి సి.కె.రాజా, కె.ముత్మిల్ సెల్వన్, మహిళా ప్రతినిధి బి.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పేదింటి అమ్మాయి పెండ్లికి చేయూత



- ఉప్పల శ్రీనివాస్ గుప్త

నవతెలంగాణ- నాగోల్

పేదింటి అమ్మాయి పెండ్లికి ఉప్పల ఫౌండేషన్ చేయూతనిచ్చి అండగా నిలిచిందని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్య నిర్వాహక అధ్యక్షుడు, ఉప్పల ఫౌండేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస గుప్త అన్నారు. హైదరాబాద్‌లోని ఎల్బీనగర్‌కు చెందిన మంజుల వివాహం కోసం సహాయ సహకారాలు అందించాలని కోరుతూ ఆమె బంధువులు శ్రీనివాస గుప్తను ఆయన నివాసంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. స్పందించిన శ్రీనివాస గుప్త వెంటనే ఉప్పల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళ సూత్రం, మెట్టెలు, చీర, గాజులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పెండ్లి కూతురు బంధువులు, సంతోష్ కుమార్ విశ్వ బ్రాహ్మణ జనరల్ సెక్రటరీ ఎల్బీనగర్, ఐవీఎఫ్ రాష్ట్ర అదనపు కార్యదర్శి కటకం శ్రీనివాస్, రాష్ట్ర యువజన కోశాధికారి నరేష్ గుప్తా, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, చింతల రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పరిశోధనల వైపు అడుగులెయ్యాలి

శాంతి నికేతన్ పాఠశాల చైర్మెన్ రాధాకృష్ణ

నవతెలంగాణ- హయత్ నగర్

విద్యార్థులు శాస్త్రీయ ఆలోచనతో పరిశోధనల వైపు అడుగులు వేయాలని శాంతి నికేతన్ పాఠశాల చైర్మన్ రాధాకృష్ణ అన్నారు. హయత్ నగర్‌లోని లెక్చరర్ కాలనీలో ఉన్న శాంతి నికేతన్ పాఠశాలలో మంగళవారం విద్య వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైన్స్ ఎగ్జిబీషన్స్‌తో విద్యార్థుల్లో ఉన్న ప్రతిభ బయట పడుతుందన్నారు. అంతేకాదు విద్య, వైజ్ఞానిక, నైపుణ్యత, సృజనాత్మక ఆలోచనలు పెరుగుతాయని అన్నారు. దేశాభివృద్ధి సాంకేతిక వినియోగంతో పాటు నూతన ఆవిష్కరణలపై ఆధారపడి ఉంటుందని, ఎక్కడ ఆవిష్కరణలు చేస్తారో అక్కడ అభివృద్ధి వేగంగా జరుగుతుందన్నారు. విద్యార్థులను ఉన్నత శిఖరాలవైపు నడిపించడంలో శాంతి నికేతన్ ముందంజలో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల డైరెక్టర్ జాన్సీ రాధాకృష్ణ, సాహితీ, ఫణిశ్రీ, ప్రభంజని, ఉపేందర్ పాల్గొన్నారు.



అధ్యాపకులకు సత్కారం



నవతెలంగాణ-సిటీబ్యూరో

వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల స్టాఫ్ క్లబ్ ఆధ్వర్యంలో ఇంటర్, డిగ్రీ, పీజీ పాఠ్య పుస్తకాలలో అధ్యాయాలు రాసిన అధ్యాపకులను మంగళవారం సత్కరించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా.జి.సుకన్య అధ్యక్షత వహించారు. కళాశాల ఆంగ్ల అధ్యాపకులు డా.అనితా అబ్రహం, డా.బంగ్లా భారతి పి.జి.ఆర్.ఆర్. సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ఎం.ఏ. మొదటి సంవత్సరం విద్యార్థుల కోసం ఇంగ్లీష్ టెక్స్ట్ బుక్‌లో చెరొక అధ్యాయం రాశారు. డిగ్రీ విద్యార్థుల టెక్స్ట్ బుక్ అయిన ఇన్స్పైరింగ్ ఇంగ్లీష్‌లో ఇద్దరు కలిసి ఒక అధ్యాయం రాసారు. తెలుగు అధ్యాపకులు డా.జె.భారతి పి.జి.ఆర్.ఆర్. సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ఎం.ఎ. తెలుగు మొదటి సెమిస్టర్ విద్యార్థులకు నిర్దేశమైన తెలుగు పుస్తకంలో ఒక అధ్యాయం రాసారు. డా.జె.చిన్నబాబు తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠంవారి ఇంటర్మీడియట్ భౌతిక శాస్త్ర పుస్తక రచయితలలో తానూ ఒకరుగా నిలిచారు. డా.ఆంజనేయులుతో పాటు ఎం.సంగీత, ఎస్.నాగమణి డిగ్రీ బి.బి.ఎ. విద్యార్థుల కోసం మేనేజీరియల్ అకౌంటింగ్, ఫైనాన్షియల్ సెక్యూరిటీ అనాల సిస్, ఫైనాన్షియల్ మేనేజ్మెంట్ పుస్తకాలను రచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.సుకన్య మాట్లాడుతూ అటానమస్ స్టేటస్ పొందుతున్న ఈ సందర్భంలో అధ్యాపకులు విద్యార్థుల కోసం చేసిన ఈ కృషి వారి వ్యక్తిగత ఔన్నత్యంతో పాటు, కళాశాల స్థాయిని కూడా పెంచుతుందని కొనియాడారు. స్టాఫ్ క్లబ్ సెక్రటరీ ఎస్.రవి ప్రసాద్ మాట్లాడుతూ అధ్యాపకులు చేసిన కృషి ఫలితంగా ఎందరో విద్యార్థులకు నేడు టెక్స్ట్ బుక్స్ రూపంలో తగినంత మెటీరియల్ సులభంగా లభిస్తుందని వారి కృషిని అభినందించారు. రచయితలు వారి రచనలో ఎదురైన అనుభవాలను తోటి అధ్యాపకులతో పంచుకున్నారు. స్టాఫ్ క్లబ్ సభ్యులు డా.కిశోర్ కుమార్ తో పాటు పలువురు అధ్యాపకులు ఈ కార్యక్రమంలో పాల్గొని రచయితలను అభినందించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్
బుధవారం | మార్చి 13, 2024 | www.navatelangana.com

ఉప్పల్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

- జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్‌కు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వినతి



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఉప్పల్ నియోజకవర్గంలోని పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని కోరారు. కమిషనర్ స్పందిస్తూ నిధులు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, హౌసింగ్ బోర్డు కార్పొరేటర్ ప్రభుదాస్, రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, గ్రేటర్ హైదరాబాద్ నాయకులు సాయి జెన్ శేఖర్, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన శాంతి భద్రతలు అందేలా చూడాలి

- కార్పొరేటర్ సుభాష్ నాయక్ ● మేడిపల్లి సీఐ గోవింద్ రెడ్డిని కలిసిన నాయకులు



నవతెలంగాణ-బోడుప్పల్

మేడిపల్లి పీఎస్ పరిధిలోని ప్రజలకు మెరు టగైన శాంతి భద్రతలు అందేలా నూతన సీఐ గోవింద్‌రెడ్డి బృందం చూడాలని పీర్జాది గూడ కార్పొరేషన్ రెండో డివిజన్ కార్పొరేటర్ కె.సుభాష్ నాయక్ కోరారు. ఈ మేరకు మంగళవారం డివిజన్ వాసులతో కలిసి సీఐని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్వీ కాలనీ అధ్యక్షులు రాధాకిషన్, ధరణి కాలనీ అధ్యక్షులు మంచాల ప్రకాష్, డివిజన్ కార్యదర్శి వి. శ్రీనివాస్, కూరెళ్ల ఉపేందర్, గంగులు, బాల్‌రెడ్డి, శ్రీనాథ్, వెంకటయ్య, శేఖర్ గౌడ్, లింగాల శ్రీనివాస్, కిరణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు ప్రదానం



నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో ఈసీఐఎల్‌లోని ఎస్ఆర్‌డీజీ స్కూల్ విద్యార్థులు నిర్వహించిన సైన్స్ ఫెయిర్‌లో విజేతలకు మంగళవారం బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన జయప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులు అద్భుతమైన ప్రదర్శనలు ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. మూఢనమ్మకాలతో నష్టపోవద్దని, శాస్త్ర విజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు. భవిష్యత్‌లో శాస్త్రవేత్తలుగా ఎదిగి నూతన ఆవిష్కరణలు చేయాలని ఆకాంక్షించారు. పెన్సిలిన్‌ను కనుగొన్న అలెగ్జాండర్ ఫ్లెమింగ్‌ను స్ఫూర్తి తీసుకోవాలన్నారు. స్ఫూర్తి గ్రూపు నాయకులు శ్రీమన్నారాయణ మాట్లాడుతూ విద్యార్థులు ప్రదర్శించిన అన్ని విభాగాలు చాలా బాగున్నాయని పేర్కొన్నారు. విద్యార్థులు సెల్‌ఫోన్లను వినియో టగం తగ్గించి పుస్తకాలు చదవడంతో విజ్ఞానం పెంపొందుతుందన్నారు. అనంతరం విజేతలైన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. తెలుగు విభాగంలో సాత్విక్, విజయ్, హిందీ విభాగంలో అభిజ్ఞ, ప్రజ్ఞాప్రియ, ఇంగ్లీష్ విభాగంలో సంజన, నిత్య, మ్యాథ్స్ విభాగంలో స్వీటీ, ప్రజ్వల, సైన్స్ విభాగంలో ముఖేష్, అశ్మిత,సోషల్ విభాగంలో తేజస్విని, వైష్ణవిలకు సైన్స్ పుస్తకాలను బహుమతులుగా అందజేశారు. స్కూలు లైబ్రరీకి విశ్వం, జీవం, మానవుడు అనే విజ్ఞాన పుస్తకాలను అందజేశారు. ప్రిన్సిపాల్ శోభారెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులకు ఉపయోగపడే బహుమతులు అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించారు.

పన్నులు 100 శాతం వసూలు చేయాలి



- నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి

నవతెలంగాణ-కీసర

పన్నులు 100 శాతం వసూలు చేయాలని నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చైర్మెన్ మాట్లాడుతూ 2023-2024 ఆర్థిక సంవత్సరం ఇంటి పన్నులు, ట్రేడ్ లైసెన్స్ 100శాతం వసూలు చేయాలని బిల్ కలెక్టర్లకు, లైసెన్స్ ఇన్‌స్పెక్టర్‌కు ఆదేశించారు.2023-24 ఆర్థిక సంవత్సరం ఇంటి పన్ను బకాయి ఉన్న వారికి రెడ్ నోటీస్ జారీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి.రాజేంద్రకుమార్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

చదువుకు మించిన మూలధనం మరొకటి లేదు



- పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి
- పేద విద్యార్థిని చదువుకు రూ.50 వేల సాయం అందజేత

నవతెలంగాణ-బోడుప్పల్

ఈ ప్రపంచంలో చదువును మించిన మూలధనం మరొకటి లేదని, అందుకే ఎన్ని కష్టాలు వచ్చినా చదువును ఆపొద్దని పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి సూచించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన డి. వెంకటేష్, పద్మ దంపతుల కుమార్తె మనీష తమ కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగలేకపోవడంతో చదువు మధ్యలోనే ఆపేసింది. దీంతో తనకు నచ్చిన చిత్రలేఖనం, వాల్ పెయింటింగ్‌లో మంచి ప్రావీణ్యత కనబరుస్తున్నదని మిత్రుల ద్వారా విషయం తెలుసుకున్న మేయర్ జక్క వెంకట్‌రెడ్డి పీర్జాదుగూడ మున్సిపల్ కార్యాలయంలో విద్యార్థిని మనీషాకు రూ.50వేల ఆర్థిక సాయం అందజేశారు. ఉన్నతమైన చదువులు చదివి సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ సందర్భంగా మనీష మేయర్, కార్పొరేటర్లు కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సుభాష్ నాయక్, పోచయ్య, అనంతరెడ్డి, దొంతిరి హరిశంకర్‌రెడ్డి, నాయకులు లేతాకుల రఘుపతిరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, రఘువర్ధన్‌రెడ్డి, జావీద్‌ఖాన్, ఆకుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మల్లాపూర్ డివిజన్‌లో పలు అభివృద్ధి పనులకు కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డితో కలిసి మంగళవారం శంకుస్థాపన చేశారు. నెహ్రూనగర్ కాలనీ బ్లాక్-2లో రూ.10లక్షలతో భూగర్భ డ్రయినేజీ, సూర్యనగర్ కాలనీలో రూ.20 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం, ఓల్డ్ మల్లాపూర్‌లోని పీర్ల కొట్టం, (చింత చెట్టు వద్ద) రూ.27 లక్షలతో భూగర్భ డ్రయినేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీ వాసులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చర్లపల్లి రైల్వే టెర్మినల్ పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-కాప్రా

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ప్రధాని నరేంద్ర మోడీ దేశ వ్యాప్తంగా రూ.85 వేల కోట్లతో రైల్వే పనులు శంకుస్థాపన కార్యక్రమాన్ని వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా చర్లపల్లి రైల్వే టెర్మినల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్, కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి, దేవేందర్ రెడ్డి, రైల్వే బోర్డు సభ్యులు ఎం. లక్ష్మణ్ గౌడ్, నాథం, నర్సింగరావు, చల్లా ప్రభాకర్, నాగమణి, రైల్వే అధికారులు శ్రీనివాస్, స్టేషన్ మేనేజర్ దిలీప్ కుమార్, సిన్హా, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

ఆశాల పెండింగ్ డబ్బులు చెల్లించాలి



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆశావర్కర్‌లకు 2022-2023కు చెందిన లెప్రసీ సర్వే పెండింగ్ డబ్బులను తక్షణమే చెల్లించాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) మేడ్చల్-మల్కాజిగిరి కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రఘునాథస్వామిని యూనియన్ జిల్లా కార్యదర్శి రేవతి కల్యాణి ఆశాలతో కలిసి వినతిపత్రం అందజేశారు. లెప్రసీ ఎల్‌సీడీ సర్వేలో వస్తున్న ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరారు. ప్రతి నెలా రెండో తేదీన పారితోషికాలు చెల్లించే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 11వ తేదీ నుంచే లెప్రసీ సర్వే చేయాలని చెబుతున్న అధికారులు దానికి సంబంధించిన మెటీరియల్, సర్వే ఫామ్స్ ఆశాలే డబ్బులు పెట్టి కొనుక్కోవాలని చెప్పడం అన్యాయమని పేర్కొన్నారు. మగవారిని చెక్ చేసేందుకు సర్వేలో మేల్ వర్కర్‌ను పెట్టుకోవాలా? వద్దా? అనే దానిపై స్పష్టత ఇవ్వలేదని చెప్పారు. 2022-2023 సంవత్సరాల్లో లెప్రసీ సర్వేకు సంబంధించి జిల్లా అధికారులు డబ్బులు చెల్లించలేదని తెలిపారు. అవి చెల్లించకుండా మళ్లీ సర్వే చేయాలనడం సరికాదనీ, ఆ డబ్బులను తక్షణే చెల్లించాలని డిమాండ్ చేశారు. సర్వే ఫామ్స్ అందజేయాలనీ, సర్వే పని గంటలను కూడా మార్చాలని సూచించారు. ఎల్‌సీడీ ఆన్‌లైన్ సర్వే ఆశాలతో చేయించకూడదని, ఆశా కార్యకర్త విధులను మాత్రమే ఆశలతో చేయించాలని, నిర్దిష్టంగా మార్గదర్శకాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కోశాధికారి ఉన్నికృష్ణన్, తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు రాధ, జిల్లా కమిటీ నాయకురాలు మంగ, లలిత, కవిత, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని కృష్ణానగర్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ మంగళవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించి కాలనీవాసులకు రోడ్డును త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ శ్రవంతి, వర్క్ ఇన్‌స్పెక్టర్ చారి, కాలనీ ఉపాధ్యక్షులు అంజయ్య గౌడ్, సెక్రటరీ మల్లారెడ్డి, పల్లె శ్రీనివాస్ రెడ్డి, రాజు, చారి, బాలయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిలో నిర్మాణాలను నిలిపేయాలి

- తహశీల్దారుకు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నేత రాపోలు ఉపేందర్



నవతెలంగాణ-బోడుప్పల్

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సర్వే నెంబరు3లోని ప్రభుత్వ భూమిలో చేపట్టిన ఇంటి నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ బోడుప్పల్ కంటెస్టేడ్ కార్పొరేటర్ రాపోలు ఉపేందర్ అధికారులను కోరారు. ఈ మేరకు మంగళవారం మేడిపల్లి తహశీల్దారు ఎస్.ఎం హసీనాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న సర్వే నెంబరు 3లోని ప్రభుత్వ స్థలంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన కార్పొరేటర్ ప్రోద్భలంతో ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి ఇంటి నిర్మాణం చేస్తున్నారని ఆరోపించారు. అట్టి నిర్మాణాన్ని నిలిపివేసి ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు.

మెప్మా ద్వారా మహిళలు స్వయం ఉపాధి పొందాలి



- కమిషనర్ తాజ్ మోహన్‌రెడ్డి
- ఆత్మీయ సమ్మేళన సభకు తరలిన మహిళలు

నవతెలంగాణ-జవహర్‌నగర్

పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ద్వారా మహిళలు పేదరికం నుంచి స్వయం ఉపాధి పొంది, ఆర్థికంగా ఎదగాలని జవహర్‌నగర్ మున్సిపల్ కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి అన్నారు. పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన మహిళ ఆత్మీయ సమ్మేళన సభకు వెళ్లే బస్సును జెండా ఊపి ప్రారంభించారు.

జవహర్ నగర్ మున్సిపల్ కార్యాలయం నుంచి మహిళా స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ప్రతినిధులు, సభ్యులు సభకు బయలు దేరారు.

ఎమ్మెల్యే మల్లారెడ్డి కృషితోనే గ్రామాలు అభివృద్ధి



- ఎంపీపీ వీర్లపల్లి రజిత రాజమల్లారెడ్డి
- డబిల్‌పూర్‌లో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ -మేడ్చల్

మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి కృషి వల్లే గ్రామాలు అభివృద్ధి చెందాయని మేడ్చల్ ఎంపీపీ వీర్లపల్లి రజిత రాజమల్లారెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని డబిల్‌పూర్ గ్రామంలో సీడీపీ నిధులు రూ.10 లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే మల్లారెడ్డి కృషి వల్ల డబిల్‌పూర్ గ్రామం మరింత అభివృద్ధి చెందిందని తెలిపారు. స్థానిక మాజీ సర్పంచ్ వీర్లపల్లి గీతాభాగ్యరెడ్డి డబిల్‌పూర్ అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవనం కావాలని కోరిన వెంటనే ఎమ్మెల్యే మల్లారెడ్డి ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సీడీపీ నిధుల నుండి రూ.10 లక్షల అందజేశారని చెప్పారు. గ్రామ అభివృద్ధికి ఏ అవసరమున్నా నిధులు విడుదల చేసిన మల్లారెడ్డికి గ్రామస్తులందరూ రుణపడి ఉంటామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో, జిల్లా కోఆప్షన్ సభ్యుడు గౌస్, ప్రత్యేక అధికారిని వినూత్న రెడ్డి, ఎంపీటీసీ హేమలత, పంచాయతీ కార్యదర్శి భాస్కర్, మాజీ సర్పంచ్ లు రాజమల్లారెడ్డి,గీత భాగ్య రెడ్డి, మాజీ ఉప సర్పంచ్‌లు అశోక్, సత్యనారాయణ,మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ, మాజీ వార్డు సభ్యులు హరిబాబు, రామోదర్ రెడ్డి,రేణుక శ్రీనివాస్, కె.శ్రీనివాస్, స్వప్న శ్రీనివాస్, నాయకులు తలారి అశోక్,భాగ్య రెడ్డి, రాజమల్లేష్, ఉస్మాన్, ప్రసాద్, రాంచందర్, రవి తదితరులు పాల్గొన్నారు.

అల్వాల్‌లో బన్సాల్ పరివార్ ఐక్యత మేళా



నవతెలంగాణ-అల్వాల్

బన్సాల్ పరివార్ ఐక్యత కోసం 'మేళా శ్యామ్ కా' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని నిర్వాహకులు మనీష్ బన్సాల్, సురేంద్ర బన్సాల్‌లు తెలిపారు. మంగళవారం అల్వాల్‌లో వారు మీడియాకు ఓ ప్రకటన విడుదల చేశారు. ఈనెల 16వ తేదీన కొంపల్లిలోని శ్రీ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్‌లో బన్సాల్ పరివార ఆధ్వర్యంలో "మేల శ్యామ్‌కా" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు, మైనంపల్లి హనుమంతరావును ఆహ్వానించామని తెలిపారు.

వైద్యుల నిర్లక్ష్యంతో శిశువు మృతి..!

- అన్ని వైద్య పరీక్షలు నిర్వహించి ఎలాంటి సమస్యలేదని చెప్పి చిన్నారిని బలిగొన్న వైనం
- ఇన్‌స్టాగ్రామ్‌లో వీడియోలు చేస్తూ డాక్టర్లు టైంపాస్ చేస్తున్నారని ఆరోపణ



నవతెలంగాణ-మేడ్చల్



వైద్యుల నిర్లక్ష్యంతో అప్పుడే పుట్టిన చిన్నారి మృతి చెందిన సంఘటన మేడ్చల్ పట్టణంలోని ప్రజ్ఞ ఆస్పత్రిలో చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. మేడ్చల్ పట్టణానికి చెందిన సంకీర్తన అనే మహిళ గర్భం దాల్చిన మొదటి నెల నుంచి గత తొమ్మిది నెలలుగా ప్రజ్ఞ ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటుంది. తొమ్మిది నెలలు నిండడంతో సోమవారం ఉదయం పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు ఆస్పత్రిలో చేర్పించారు. వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్లు సాధారణ డెలివరీ చేస్తామని చెప్పారు. కాగా మధ్యాహ్నం 3గంటల ప్రాంతంలో పురిటి నొప్పులు ఎక్కువై ప్రసవమైన నిమిషం వ్యవధిలోనే పుట్టిన శిశువు చనిపోయింది. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు, బంధువులు వైద్యుల నిర్లక్ష్యం వల్లే ముక్కుపచ్చలారని తన పాప చనిపోయిందని శిశువు తండ్రి శ్రీకాంత్ ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయం నుంచి వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్లు ఏ సమస్య వల్ల తన పాప చనిపోయిందో గుర్తించకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. చికిత్స చేసే సమయంలో జూనియర్ డాక్టర్లు మాత్రమే ఉన్నారని సీనియర్ గైనకాలజిస్ట్ అందుబాటులో లేరని బాధితులు ఆరోపించారు. ఆస్పత్రి డాక్టర్లు, సిబ్బంది పేషెంట్లను గాలికి వదిలేసి ఇన్‌స్టాగ్రామ్‌లో వీడియోలు చేస్తూ టైం పాస్ చేస్తున్నారని వాపోయారు. ఇదే విషయమై డాక్టర్ సరళని వివరణ కోరగా నార్మల్ డెలివరీ చేసే సమయంలో పాప మెడకు పేగు చుట్టుకొని రక్త ప్రసరణ ఆగి ఊపిరాడకుండా చనిపోయిందని వివరణ ఇచ్చారు. ఇలాంటి ఘటనలు నార్మల్ డెలివరీ జరిగే సమయంలో చాలా అరుదుగా జరుగుతాయని అన్నారు.

'పది' విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మండల పరిధిలోని పూడూరు గ్రామ జెడ్పీహెచ్ఎస్ పదో తరగతి విద్యార్థులు పరీక్షలు ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ప్రముఖ న్యాయవాది నక్క మల్లికార్జున్ అన్నారు. మంగళవారం పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లతో పాటు పరీక్ష కిట్‌ను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలు బాగా రాసి జిల్లాలోనే ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో హెచ్ఎం మధుసూదన్‌రెడ్డి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు కుమార్ యాదవ్, అనంత్‌రెడ్డి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

రూ.15 కోట్లతో పరారైన మిషన్ భగీరథ ఏఈ రాహుల్ అరెస్టు



నవతెలంగాణ-కీసర

పనులు ఇప్పిస్తానని చెప్పి రూ. 15 కోట్లు వసూల్ చేసి పరారైన మిషన్ భగీరథ కీసర మండల ఏఈ రాహు ల్ అరెస్టు అయ్యాడు. ఈ ఘటన మేడ్చల్ జిల్లాలో ని కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసు లు తెలిపిన వివరాల ప్రకారం కీసర మండల మిషన్ భగీరథ పథకంలో ఏఈగా పనిచేస్తున్న రాహుల్ పనులు ఇప్పిస్తానని ప్రయివేట్ కాంట్రాక్టర్ల నుంచి అప్పనంగా భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేసి 8 నెలల నుంచి పరారీలో ఉన్నాడు. పరాయిదేశం పారిపోయే క్రమంలో ఢిల్లీ విమానాశ్రయంలో పోలీసులకు పట్టుబడ్డాడు. రూ. 15 కోట్ల వరకు డబ్బులు వసూలు చేసినట్లు బాధితులు కీసర పోలీసు స్టేషన్ ఫిర్యాదు చేశారు. తమకు ఎలాగైనా న్యాయం చేయాలని బాధిత కాంట్రాక్టర్లు కీసర పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించారు. రాహుల్ భార్య ఎలక్ట్రికల్ డిపార్టుమెంట్‌లో ఏఈ కాగా తల్లిదండ్రులు ప్రభుత్వ ఉద్యోగులుగా తెలిపారు.

మహంకాళి ఆలయ కమిటీ ఉపాధ్యక్షుడిగా మహేందర్



నవతెలంగాణ-కీసర

నాగారం మున్సిపాలిటీ రాంపల్లి గ్రామంలోని మహంకాళి ఆలయ కమిటీ ఉపాధ్యక్షులుగా మంచాల మహేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యా రు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో మహంకాళి ఆలయ కమిటీ ఉపాధ్యక్షుడిగా నియమించిన గ్రామ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. మహంకాళి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

రోడ్డును ఆక్రమించి ప్రహరీ నిర్మించిన వారిపై చర్యలు తీసుకోవాలి

- కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన మోహన్‌రెడ్డి, మర్రి నర్సింహరెడ్డి



నవతెలంగాణ-ఘట్కేసర్

ప్రభుత్వ స్థలాన్ని, రోడ్డును ఆక్రమించి ప్రహరీ గోడ నిర్మించిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని బొక్కోనిగూడకు చెందిన ఎంపాల మోహన్ రెడ్డి, మర్రి నర్సింహారెడ్డిలు మంగళవారం కలెక్టర్ ఫిర్యాదు చేశారు. రోడ్డును ఆక్రమించి ప్రహరీ గోడ నిర్మించడం వల్ల ప్రజల రాకపోకలకు ఎన్నో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. అధికారులు వెంటనే ప్రహరీ గోడను తొలగించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు.

నాగారం మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు మంజూరు



నవతెలంగాణ-కీసర

నాగారం మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు ప్రభుత్వం నిధులను మంజూరు చేసింది. స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ ద్వారా ఐటీమంత్రి శ్రీధర్ బాబు రూ.38 లక్షలను మంజూరు చేశారు. ఈ ఆర్డర్ కాపీని మంగళవారం నాగారం మున్సిపల్ కమిషనర్‌కు నాగారం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ముప్పు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. అడిగిన వెంటనే అభివృద్ధి పనుల కోసం నిధులను మంజూరు చేసిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబులకు, అందుకు కృషి చేసిన మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట దమ్మాయిగూడ అధ్యక్షులు ముప్ప రామారావు పాల్గొన్నారు.

సీఐ నాగరాజుకు శుభాకాంక్షలు తెలిపిన పత్తి కుమార్



నవతెలంగాణ-కాప్రా

జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వచ్చిన సీఐ నాగరాజును కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులు పత్తికుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగం కిరణ్, పాతకోటి రామలింగం, సందీప్ గౌడ్, నవీన్,రాజు పాల్గొన్నారు.

శామీర్‌పేట ఇన్‌స్పెక్టర్‌ను కలిసిన ఎంసీపల్లి కాంగ్రెస్ నేతలు



నవతెలంగాణ-శామీర్‌పేట

ఇటీవల శామీర్‌పేట సీఐగా బాధ్యతలు చేపట్టిన శ్రీనాథ్‌ను మంగళవారం కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘం అధ్యక్షులు తూము వేణు గోపాల్‌రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేతలు మర్యదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలపారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మూడు చింతలపల్లి నాయకుడు ఉద్దమర్రి గ్రామ మాజీ సర్పంచ్ దోసకాయల వెంకటేష్ , మూడు చింతలపల్లి మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు గుర్రం బస్వా రెడ్డి , మండల కోశాధికారి మర్యాల వీరేశం గుప్తా, ఎంసీ పల్లి మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కటికేల వైద్య నాథ్ పాల్గొన్నారు.

రాజీవ్ గాంధీనగర్‌లో కార్పొరేటర్ పాదయాత్ర



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆల్విన్ కాలని డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్ కాలనీలోని, 40 ఫీట్ల రోడ్డులో డ్రయినేజీ సమస్యగా ఉందని, కాలనీ ప్రజలు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా, కార్పొరేటర్ రాజీవ్ గాంధీ నగర్ కాలనీలో పాదయాత్ర చేసి సమస్యను స్వయంగా ఆయన పరిశీలించారు.. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ నగర్ కాలనీలోని నలభై ఫీట్ల రోడ్డులో గతంలో నిర్మించిన డ్రయినేజీ వ్యవస్థ చిన్నగా ఉండడంతో నిత్యం నిండిపోయి ప్రజాలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కాలనీలో నివాసాలు పెరిగినందున ప్రజల అవసరాల దృష్ట్యా పెద్ద డ్రయినేజీ వ్యవస్థ నిర్మించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డివిజన్ ప్రధానకార్యదర్శి గుడ్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి



- కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కాలనీలలో మౌలిక వసతులు కల్పించేలా కృషి చేస్తానని బాలాజీనగర్ డివిజన్ కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు అన్నారు. మంగళవారం డివిజన్ పరిధి లోని పవర్ నగర్, చిత్తారమ్మ నగర్, ఖైత్లాపూర్‌లలో 300 ఎంఎం డయా పైప్ లైన్లు, ఆంజనేయ నగర్‌లో 450 ఎంఎం డయా పైప్ లైన్ల పనులను కార్పొరేటర్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ సలోమీ, డివిజన్ అధ్యక్షులు సిహెచ్ ప్రభాకర్ గౌడ్, బడ బందల భాస్కర్ రావు, శ్రీనివాస్ పబ్బత్రి, సురేష్ పాల్గొన్నారు.

త్వరతగతిన పనులు పూర్తి చేయాలి



- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

అధికారులు కాంట్రాక్టర్లతో సమన్వయపరచుకుంటూ పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం అల్లాపూర్, మూసాపేట్ డివిజన్‌లోని రామారావు నగర్, కబీర్ నగర్, బబ్బు గూడా, రాజీవ్ గాంధీ నగర్‌లోని నాలాలను ఆయన పరిశీలించారు. ప్రధానంగా ఈ నాలాల పునరుద్ధరణ పనులు త్వరితగతిని పూర్తిచేసేలా కాంట్రాక్టర్లకు ఎమ్మెల్యే సూచనలు చేశారు. పనులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న నిధులు విడుదలకు తన వంతు కృషి చేస్తానన్నారు. అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఈ నాలాలను అభివృద్ధి చేయాలని పనులు సత్వరమే పూర్తి చేయకపోతే రాబోయే వర్షాకాలంలో నాలాలు పొంగి ఇండ్లు నీట మునిగే ప్రమాదం ఉందన్నారు. ఏమైనా ఇబ్బంది ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కానీ ప్రజలకు ఇబ్బంది కలిగించొద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, సబియ గౌసుద్దిన్, మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్, మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, ఐలయ్య, అధికారులు పాల్గొన్నారు.

ఎస్‌టీపీ ప్లాంట్ నిర్మాణ పనులను పరిశీలించిన : ఎమ్మెల్యే

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మంగళ వారం కుకట్‌పల్లి ఖాజా కుంట చెరువు వద్ద నిర్మాణం అవుతున్న ఎస్‌టీపీ ప్లాంట్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హ యాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎస్‌టీపీ ప్లాంట్ల నిర్మాణం కొరకు, నియోజకవర్గంలోని అనేక చోట్ల నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించామన్నారు. అలాగే కాజా కుంట చెరువు ఎస్‌టీపీ ప్లాంట్ పనులకు సంబంధించి రూ. 390 కోట్లు నిధులు మంజూరు చేసి పనులు చేపట్టామని తెలిపారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ సత్వరమే పనులు పూర్తి చేయాలని సూచించారు. పనుల్లో జాప్యం జరుగుతోంద ని త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్లాంట్‌ని అందు బాటులోకి తీసుకురావాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ. డివిజన్ అధ్యక్షుడు సంతోష్ అధికారులు పాల్గొన్నారు.



ఎస్ఎఫ్ఐ పోరాట ఫలితమే గురుకులానికి రూ.1.50 కోట్లు కేటాయింపు

- ఎస్ఎఫ్ఐ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్



(ఫైల్ ఫోటో)



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎస్ఎఫ్ఐ పోరాట ఫలితంగానే ఘట్కేసర్ గురుకుల్ భూమిని రక్షిస్తూ గురుకుల్ భూమిలో ప్రభుత్వ కళాశాలల అభివృద్ధి కోసం రూ.1.50 కోట్ల నిధులు కేటాయించినట్టు ఎస్ఎఫ్ఐ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి జిల్లా కమిటీగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ...ఘట్కేసర్ గురుకుల్ భూమిని రక్షించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించామని గుర్తు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గురుకుల్ భూమి కబ్జాకి గరవుతుందని, గురుకుల్ భూమి చుట్టూ పహరీ గోడలు నిర్మించాలనీ, నిధులు కేటాయించి గురుకుల్ భూమిలో ప్రభుత్వ విద్యాసంస్థలను అభివద్ధి చేయాలని ఘట్కేసర్ గురుకుల్ కళాశాల నుంచి కీసర పాత కలెక్టరేట్ వరకు 60 మందితో దాదాపు 26 కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహించినట్టు తెలిపారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు చేసి గత ప్రభుత్వ హయాంలో ఉన్న ప్రభుత్వ అధికారులకు, ప్రజాప్రతినిధులకు అందరికీ వినతి పత్రాలు ఇచ్చినట్టు తెలిపారు. తమ పోరాట ఫలితంగానే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం గురుకుల్ భూమి రక్షణ కోసం గురుకుల్ కళాశాలలో అభివద్ధి చేయడం కోసం రూ.1.50 కోట్ల నిధులు కేటాయించినట్టు తెలిపారు. పేద బడుగు, బలహీన విద్యార్థులు చదువుకునే గురుకుల్ భూమిలో కేజీ నుంచి పీజీ వరకు విద్యాసంస్థలు నిర్మించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఇలాగే జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలు, కళాశాలల అభివద్ధి కోసం మరిన్ని నిధులు కేటాయించాలని కోరారు.

బాటసారుల దాహర్తీ తీర్చేందుకు చలివేంద్రాలు



- కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

బాటసారుల దాహర్తీ తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతగానో దోహదపడుతాయని కేపీహెచ్‌బీ డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు అన్నారు. కేపీహెచ్‌బీ డివిజన్ పరిధిలోని 3వ ఫేజ్ రమ్య గ్రౌండ్ వద్ద భవన నిర్మాణ కార్మికులు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో ఎంతోమంది దాహార్తి తీర్చే చలివేంద్రం ప్రారంభించడం సంతోషకరమన్నారు. మానవసేవే మాధవసేవగా ముందుకు వెళుతున్న భవన నిర్మాణ కార్మికులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సాంబశివరావు, శ్రీకాంత్, ప్రకాష్, వేగానందం, సలీం, ఏడుకొండలు, రంజిత్, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలి

- జన విజ్ఞాన వేదిక మాజీ రాష్ట్ర అధ్యక్షులు, విశ్రాంతి ప్రొఫెసర్ బి.ఎన్.రెడ్డి
- నాగార్జున పాఠశాలలో "సైన్స్ ఫెస్ట్ 2024" వేడుకలు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

విద్యార్థులు చిన్ననాటి నుంచే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని భావితరాల శాస్త్రవేత్తలుగా ఎదగాలని జనవిజ్ఞాన వేదిక మాజీ రాష్ట్ర అధ్యక్షులు, విశ్రాంత ప్రొఫెసర్ బి.ఎన్.రెడ్డి సూచించారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి, మగ్దూం నగర్‌లోని నాగార్జున హైస్కూల్లో ఏర్పాటు చేసిన "సైన్స్ ఫెస్ట్ 2024" వైజ్ఞానిక ప్రదర్శనను జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కోశాధికారి రావుల వరప్రసాద్,పాఠశాల చైర్మన్ బోయినపల్లి కిషన్ రావులతో కలిసి ప్రారంభించారు. ముందుగా విద్యార్థులు శాస్త్రీయతతో తయారుచేసిన ప్రయోగాలను తిలకించి అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గత తరం శాస్త్రవేత్తలను స్ఫూర్తిగా తీసుకొని శాస్త్రీయ ఆలోచనలతో పరిశోధించాలని అప్పుడే శాస్త్రవేత్తలవుతారని ఆకాంక్షించారు.శాస్త్రీయ విజ్ఞాన పితామహుడు డాక్టర్ సి.వి.రామన్ ఆశయాలను పునికి పుచ్చుకొని దేశం గర్వించదగ్గ శాస్త్రవేత్తలు కావాలని ఆ దిశగా ఎదగాలని వ్యాఖ్యానించారు. శాస్త్రవేత్తలు కష్టపడి చేసిన పరిశోధనల పై పూర్తిస్థాయిలో అధ్యయనం చేయాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల మనోభావాలకనుగుణంగా తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలన్నారు. కరోనా విపత్కర సమయంలో శాస్త్రవేత్తలు కనుగొన్న ఔషధాల తోనే కరోనా వైరస్ కనుమరుగైందన్నారు.జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కోశాధికారి రావుల వరప్రసాద్ మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాలలో రాణించే విధంగా విద్యార్థులు ఎదగాలని అన్నారు. శాస్త్రీయ అవగాహన లేకపోతే భవిష్యత్తులో పెను ప్రమాదాలు జరగనున్నాయన్నారు. శాస్త్రవేత్తలు లేకపోతే దేశమే లేదని మన దేశం ఇప్పటికీ వెనుకబడి ఉందని భవిష్యత్తులో సైన్స్ పరంగా మన దేశం ఎంతో ఎదగాలని అందుకు నేటి తరం విద్యార్థులు కష్టపడి,ఇష్టపడి పరిశోధించాలని తెలిపారు.పాఠశాల చైర్మెన్ బోయినపల్లి కిషన్ రావు మాట్లాడుతూ మూఢనమ్మకాలను నమ్మొద్దని పెరుగుతున్న సైన్స్ కారణంగా మనుషుల్లోని ఆలోచన విధానం మారాలన్నారు. ఇటువంటి వైజ్ఞానిక ప్రదర్శనతో విద్యార్థుల్లో మేధోసంపత్తి పెరుగుతుందని అన్నారు.గత మూడున్నర దశాబ్దాలుగా తమ పాఠశాలలో చదువుకున్న ఎంతోమంది విద్యార్థులు ఉన్నతులుగా ఎదిగారని తెలిపారు.విద్యతో పాటు శాస్త్రీయ రంగాలలో ప్రతిభ వెలికి తీస్తే ఉన్నతులుగా ఎదుగుతారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహావిష్కణ



- మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని సూరారం కాలనీలోని అంబేద్కర్ గౌడ్‌లో ఎస్సీ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ... డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ పేరొందిన స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త, రాజకీయవేత్త, బీహార్లోని వెనుకబడిన వర్గాలనుంచి వచ్చి భారత పార్లమెంటులో నలభై ఏండ్లపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహ రించాడు అని అన్నారు. ఆనాటి సమాజంలో చదువుకు దూరమై దుర్భర జీవితాన్ని గడుపుతున్న.. పీడిత దళిత దీన జనుల కోసం శ్రమించిన సంస్కరణల యోధుడు అని తెలిపారు. ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని సురేష్ రెడ్డి కొనియాడారు. అనంతరం విగ్రహ ఏర్పాటుకు కృషి చేసిన దాత స్థానిక కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డిని దళిత, బీసీ సంఘాల నాయకులు, ప్రజా, ఉద్యోగ, కార్మిక సంఘాల నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు జేమ్స్, దేవయ్య, శంకర్, డివిజన్ పార్టీ ప్రధాన కార్యదర్శి శివాజీ మహిళా అధ్యక్షురాలు మంగ, మహాలక్ష్మి, జహంగీర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ ఎలక్ట్రీషియన్ మృతి

నవతెలంగాణ-బాలానగర్

రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలకు గురైన వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ పి. నవీన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఫతేనగర్‌కు చెందిన నరేశ్(36) ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 5న తన ద్విచక్ర వాహనంపై జీడిమెట్ల నుంచి బాలానగర్ వైపు వస్తున్నాడు. ఈ క్రమంలో ఐడీపీఎల్ కాలనీ డీమార్ట్ వద్ద అదుపు తప్పిన వాహనం కాలిబాటను ఢీకొని కిందపడడంతో తీవ్ర గాయాలకు గురయ్యాడు. 108లో గాంధీ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ 8 న మృతి చెందాడు. ఆ సమయంలో మృతుడి వివరాలు లభ్యం కాకపోవడంతో వేలిముద్రలు సేకరించిన పోలీసులు నరేశ్‌గా గుర్తించి, కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా వారు సోమవారం మృతదేహాన్ని గుర్తుపట్టారు. ఈ మేరకు పోస్టు మార్గం అనంతరం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మత సామరస్యంతో పండుగలు జరుపుకోవాలి

- మేడ్చల్ ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

మత సామరస్యం, సోదర భావంతో పండుగలు జరుపుకోవాలని మేడ్చల్ ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రానున్న రంజాన్, హెూలీ, ఉగాది, గుడ్ ఫ్రైడే పర్వదినాలను పురస్కరించుకొని సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని వర్గాల మత పెద్దలతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ... ఎన్నికలు సమీపిస్తున్నందున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉన్నప్పటికీ చిన్నచిన్న ఘటనలు జరిగితే వాటిని రాజకీయాలకు ముడిపెట్టొద్ద న్నారు. ఎలక్షన్ కోడ్ దృష్టిలో ఉంచుకొని రాలీలకు దూరంగా ఉండాలన్నారు. అన్ని వర్గాల వారు పరమత సహనం కలిగి ఉండాలన్నారు. ఏ వర్గం వారికి అయినా ఇతరుల వలన ఇబ్బందికర సమస్యలు తలెత్తితే పరిష్కారానికై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకు రావాలని సూచించారు. ఎవరైనా శాంతి భద్రతలకు వివాదం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలక మైందని తెలిపారు. సూరారం ఎస్ హెచ్ ఓ ఏ.వెంకటేశం, పోలీస్ అధికారులు, సిబ్బంది, వివిధ సంఘాల మత పెద్దలు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గాన్ని అభినందించిన కార్పొరేటర్



నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలో ఇందిరానగర్ కాలనీలో వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి హాజరయ్యారు. ఈమేరకు కార్పొరేటర్ నూతన కార్యవర్గాన్ని అభినందించి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఇంద్రానగర్ బస్తీ అసోసియేషన్ కార్యవర్గ బస్తీ అభివృద్ధిలో అధికారులకు సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్నికల చైర్మెన్ నరసింహ రెడ్డి నూతన అధ్యక్షులు గిరి సాగర్, ప్రధాన కార్యదర్శి అర్జున్, కోశాధికారి రాజు ముదిరాజ్‌తో పాటు కార్య నిర్వాహక సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

టీఎస్‌జేయూ రాష్ట్ర కార్యవర్గం ఎన్నిక

- టీఎస్‌జేయూ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మెరుగు చంద్రమోహన్, తోకల అనిల్ కుమార్



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీఎస్‌జేయూ) రాష్ట్ర కార్యవర్గ సమావేశం మంగళవారం హైదరాబాద్ ఆర్టీసీ చౌరస్తాలోని రాష్ట్ర కార్యాలయంలో జరిగింది. నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ ఇండియా (ఎన్ యుజెఐ) ఉపాధ్యక్షులు నారగౌని పురుషోత్తం అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులుగా సీనియర్ జర్నలిస్ట్ మెరుగు చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శిగా తోకల అనిల్ కుమార్, రాష్ట్ర కార్యదర్శిగా కొమ్మల వాసు కుమార్, కోశాధికారిగా పాపని నాగరాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యూనియన్ కు అనుబంధంగా ఇందిరాగాంధీ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ ఏర్పాటు చేయాలని తీర్మానించారు. అదే విధంగా ఇప్పటి వరకు ఉన్న 18 జిల్లా కార్యవర్గాలకు తోడు మిగిలిన 15 జిల్లాలలో మహాసభలు నిర్వహించి కమిటీలను ఎన్నుకోవాలని తీర్మానించారు. అదే విధంగా జిల్లా మహాసభల అనంతరం రాష్ట్ర మహాసభ నిర్వహించి పూర్తిస్థాయి కార్యవర్గ రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకోవాలని తీర్మానించారు. వివిధ రాజకీయ పార్టీలకు అనుబంధంగా ఉన్న మీడియా సంస్థలకు ప్రభుత్వపరంగా ప్రకటనలు ఇవ్వవద్దని తీర్మానించారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లేందుకు రాష్ట్ర కార్యవర్గం చర్యలు తీసుకోవాలని సమావేశం నిర్ణయించింది. నూతనంగా ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అధ్యక్షతన చేపడుతున్న పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర కార్యవర్గం అభినందించింది. దశాబ్ద కాలంగా గత ప్రభుత్వ ఎలాంటి సహకారానికి నోచుకోని తెలంగాణలోని స్థానిక పత్రికలకు ఎం ప్యానల్ మెంట్ కల్పించ డంతో పాటు అడ్వర్ టైజ్ మెంట్లు విడు దల చేయాలని తీర్మానించారు.

బతుకు తెరువు కోసం వచ్చి వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-బాలానగర్

ఊరిలో చేసిన అప్పులు తీర్చాలన్న తపనతో బతుకుదెరువు కోసం నగరానికి వచ్చిన వ్యక్తి మృతి చెందిన వచ్చిన సంఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ పి. నవీన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలం కోండ్ర పేట గ్రామానికి చెందిన మల్లారపు సతీశ్ (40) ఆర్థిక ఇబ్బందుల కారణంగా అప్పులు నగరానికి వచ్చి స్థిరపడ్డారు. అప్పులు తీర్చేందుకు ఉపాధి కోసం భార్య అంజలితో కలిసి నెల రోజుల క్రితం నగరానికి వచ్చి రాజుకాలనీలో అద్దెగదిలో ఉంటుంన్నారు. ఇద్దరూ హౌస్ కీపింగ్ చేసుకుంటున్నారు. వీరికి ఇద్దరు అబ్బా యిలు, ఒక అబ్బాయి పెద్దపల్లి జిల్లాలోనే ప్రభుత్వ వసతి గృహాల్లో ఉంటూ చదువుకుంటున్నారు. ఇదిలా ఉండగా అప్పులు ఇచ్చిన వారి నుంచి ఒత్తిడి పెరగడం, వచ్చే డబ్బు సరిపోకపోతుండడంతో పలుమార్లు భార్యతో చెప్పి బాధపడేవాడు. ఈ నెల 10న భార్య పనికెళ్లగా సతీశ్ ఇంట్లోనే ఉన్నాడు. అదే రోజు స్థానిక ప్రాంతంలో నివా సం ముందే తన బావ సుధాకర్‌కు ఫోన్ చేసి ఎంత కష్టపడినా అప్పులు తీర్చలేకపోతున్నానని, ఆత్మహత్య చేసుకుంటున్నానని చెప్పి ఫోన్ పెట్టేశాడు. అతను హుటా హుటిన సతీశ్ ఇంటికి చేరుకోగా అప్పటికే గుర్తుతెలియని రసాయనం తాగి పడి పోయి ఉన్నాడు. వెంటనే అంబులెన్స్‌లో గాంధీ ఆస్పత్రికి తరలించగా అక్కడ వైద్యులు చికిత్స అందించి తాగిన రసాయనాన్ని కక్కించారు. మంచినీరు మాత్రం తాగొద్దని వైద్యులు సూచించినా అప్పటికే చనిపోవాలని నిర్ణయించుకున్న సతీశ్ ఎవరూ లేని సమయంలో పక్కనే బకెట్లో ఉన్న నీరు తాగడంతో చికిత్స పొందుతూ తెల్లవారుజామున తుదిశ్వాస విడిచాడు. భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

దోబీఘాట్ అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్



నవతెలంగాణ-బాలానగర్

మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని శోభన కాలనీలో నిర్మాణ పనుల్లో భాగంగా కాలనీ పరిధిలోని దోబీఘాట్‌లో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో రూ. 40 లక్షలతో నిర్మిస్తున్న కమిటీ హాల్ భవన నిర్మాణ పనులను కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, డీఈ శ్రీదేవితో కలిసి పరిశీలించారు. ఈమేరకు కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ స్థానిక రజక సంఘం నాయకులతో కలిసి పరిశీలించారు. పర్యవేక్షణలో భాగంగా ధోబీ ఘాట్ రజక కులస్తులకు పనులను పలు అనుమానాలను కూడా డీఈ శ్రీదేవితో కలిసి నివృత్తి చేశారు. ఈ నేపథ్యంలో కమ్యూనిటీ హాల్‌కు సంబంధించి ప్రహరీ నిర్మాణం కూడా కావాలని,కట్టిస్తామని హామీ ఇచ్చారు. నిర్మాణ పనులు, పూర్తిలో భాగంగా ఇంకేమన్న పనులకు కావాల్సిన నిధులు ఏర్పాటు చేసి పనులు పూర్తి చేస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆనంద్, భాగయ్య, అశోక్, శీను, సురేందర్ నాయుడు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

మురుగు దుర్గంధంతో, దోమల బెడదతో ఇబ్బందులకు గురవుతున్న స్థానికులు...



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి సర్కిల్ ఆల్విన్ కాలని డివిజన్ ధరణి నగర్‌లో మురుగు వరదలా పారుతుండటంతో, దోమల బెడద తో, అనారోగ్యానికి గురవుతూ ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ధరణి నగర్ నుంచి జీఎస్ఆర్ నగర్ కాలని వెళ్ళే దారిలో రోడ్డుపై గత వారం రోజులుగా మురుగు వరదలా పారుతున్నప్పటికి, సంబంధిత జీహెచ్ఎంసీ సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతి నిధులు స్పందించడం లేదని, దీని వల్ల స్థానికులు, రోడ్డుపై వెళ్ళే పాద చారులు, వాహన దారులు మురుగు దుర్గంధంతో ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. అంతేకాక స్థానికులు దోమల బెడదతో, అనారోగ్యాలకు గురవుతూ.. ఆస్పత్రుల చుట్టూ తిరుగుతు సమస్యలు ఎదుర్కుంటున్నామని పేర్కొన్నారు. కావున సంబంధిత జీహెచ్ఎంసీ సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధి వెంటనే స్పందించి మురుగు సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

డ్రయినేజీల సమస్య పరిష్కారానికి నిరంతరం కృషి

● ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



నవతెలంగాణ-అంబర్‌పేట

డ్రయినేజీ మంచినీటి సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి చేస్తున్నానని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. మంగళవారం గోల్నాక డివిజన్ పరిధిలోని అశోక్ నగర్‌లో నూతనంగా సీవరాజ్ పనులను గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్‌తో కలిసి అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ శంకుస్థాపన చేశారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా మౌలిక సదుపాయాలు కల్పించి దశలవారీగా అభివృద్ధి పనులు పూర్తి చేస్తున్నామని తెలిపారు. పాదయాత్ర నిర్వహించి స్థానిక ప్రజల నుంచి సమస్యలు అడిగి తెలుసుకుని పారిశుద్ధ్యపై అధికారులు దృష్టి సారించాలని చెత్తకుప్పలను వెంటనే తొలగించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఆర్కే బాబు, నర్సింగ్ యాదవ్, సురేష్ గౌడ్, బుచ్చిరెడ్డి, మల్లేష్ గౌడ్, సంతోష్, శ్రీనివాస్, నర్సింగ్ ముదిరాజ్, లక్ష్మణ్‌గౌడ్ నాయకులు పాల్గొన్నారు.

10

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

హైదరాబాద్

బుధవారం | మార్చి 13, 2024 | www.navatelangana.com

ఇండియాస్ టాలెంట్ జీకే కాంపిటీషన్‌లో సెయింట్ మార్క్స్ బాయ్స్ టౌన్ హై స్కూల్‌కు అవార్డు



నవతెలంగాణ-ధూల్‌పేట్

పాతబస్తీ జహానుమాలోని సెయింట్ మార్క్స్ బాయ్స్ టౌన్ హై స్కూల్ విద్యార్థుల ఉత్తమ ప్రతిభ ఉత్తమ అవార్డును పొందింది. నేషనల్ నాలెడ్జ్ ఒలంపైడ్ సొసైటీ నిర్వహించిన ఇండియాస్ టాలెంట్ జీకే కాంపిటీషన్‌లో 25 మంది విద్యార్థులు పాలుపొందరు. స్కూల్ జీకే కాంపిటీషన్ ఇన్‌చార్జీ ఓం ప్రకాష్ దిల్లికర్ మార్గదర్శకాలతో 340 మంది పాల్గొన్న ఈ పోటీల్లో 25 మంది బాయ్స్ టౌన్ హై స్కూల్ విద్యార్థులు ప్రతిభని చాటారు. విద్యార్థులతో ప్రతిభ, ఉత్తమ పనితీరుతో స్కూల్ అవార్డును కైవసం చేసుకుంది. దీంతో స్కూలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి స్కూల్ ప్రధానోపాధ్యాయులు రెవరెండ్ బ్రదర్ షౌరెడ్డి టాపర్‌లను మెడల్స్‌తో సత్కరించారు. విద్యార్థుల ప్రతిభను అభినందించారు.



మెరుగైన వసతులు కల్పిస్తూ పార్కులను అభివృద్ధి చేస్తాం



● ఎమ్మెల్యే ముఠా గోపాల్

నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గంలోని ముషీరాబాద్ డివిజన్ ఫ్రెండ్స్ కాలనీలో టేబుల్ ట్రైన్ తొమ్మిది లక్షల వ్యయంతో ఫుట్‌పాత్ పనులను కళాధార్ నగర్ పార్క్‌లో రూ.14 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులను స్థానిక కార్పొరేటర్ సుప్రియ నవీన్ గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే ముఠా గోపాల్ ప్రారంభించారు. నియోజకవర్గంలోని పార్కులను పచ్చదనంతో పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. సందర్శకులకు మెరుగైన వసతులు కల్పిస్తూ పార్కులను అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు ముఠా జై సింహ , స్థానిక డివిజన్ ప్రెసిడెంట్ శ్రీధర్ రెడ్డి, కార్యదర్శి ఆకుల అరుణ్ కుమార్, దీన్ దయాల్ రెడ్డి, శివ ముదిరాజ్, భాస్కర్ నేత, సదా ముదిరాజ్, మీడియా ఇన్‌చార్జీ ముచ్చ కుర్తి ప్రభాకర్, టెంట్ హౌస్ శ్రీను, ఎయిర్టెల్ రాజు, గోరఖ్నాథ్, నర్సింగ్ రావు, మచ్చేందర్, శ్రీధర్, బల్వంత్, శోభ, ఉమారాణి, ప్రవంతి, గంగారాం, సాయి చాణిక్య రెడ్డి, జీహెచ్ఎంసీ డి.గీత, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థికీ ఉన్నతమైన విద్య అందించడమే లక్ష్యం

నవతెలంగాణ-ముషీరాబాద్



ప్రతి విద్యార్థికి ఉన్నత విద్య అందించడమే లక్ష్యంగా మేము పనిచేస్తామని శ్రీసాయి రాం హై స్కూల్ చైర్మెన్ నర్సింహ గౌడ్ అన్నారు. ఇందిరాపార్క్ వద్ద శ్రీసాయి రాం హై స్కూల్ లో 43 ఏండ్ల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ కవాడిగుడ డివిజన్ కార్పొరేటర్ రచన శ్రీ ముఖ్య అతిధులుగా విచ్చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో చిన్నారుల ఆట, పాటల నృత్యాలతో అందరినీ అలరించారు. ఈ సందర్భంగా చైర్మెన్ నర్సింహ గౌడ్ మాట్లాడుతూ కార్పొరేటర్ స్కూల్స్‌కి ధీటుగా తమ పాఠశాలలో పేదలకు ఉన్నత విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా ఇక్కడ చదివిన ప్రతి ఒక్క విద్యార్థి డాక్టర్లు, లాయర్లు, ప్రభుత్వ ఉద్యోగాలను కూడా స్థిరపడ్డారని కొనియాడారు. విద్యార్థులను తీర్చిదిద్దడానికి తల్లిదండ్రులు ఇక్కడ ఎంతో మొగ్గు చూపడంతో వారి భవిష్యత్తుకు మంచి మార్గం దొరుకుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ కే.సిద్ధార్థ, కరస్పాండెంట్ ప్రమీల ,ప్రిన్సిపల్ రాజశేఖర్, బి.యాదగిరి గౌడ్, టీచర్స్, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్‌లో 'ఒక స్టేషన్ ఒక ఉత్పత్తి' స్టాల్ ప్రారంభం



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

నాంపల్లిలోని రైల్వే స్టేషన్‌లో మంగళవారం 'ఒక స్టేషన్ ఒక ఉత్పత్తి' స్టాల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న నాంపల్లి రైల్వే స్టేషన్ మేనేజర్ సహజ్ ప్రకాష్, స్టేషన్ డైరెక్టర్ అనిరుత్ పవర్, కమర్షియల్ ఇన్ స్పెక్టర్, నాంపల్లి ప్రభుత్వ రైల్వే పోలీస్ ఇన్ స్పెక్టర్ బి ప్రవీణ్ కుమార్, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఇన్ స్పెక్టర్ కల్పన, రైల్వే కానిస్టేబుల్ శ్రీనివాసులు, రైల్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్‌కే సంపూర్ణ మద్దతు

తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి ట్రెజరర్ సోషల్ మీడియా కమిటీ చైర్మెన్ సనత్ నగర్ దుర్గాప్రసాద్ నాయి



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

రానున్న పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకే సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర అధ్యక్షులు బెల్లపు దుర్గారావు ఒక ప్రకటనలో తెలిపారని తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి ట్రెజరర్ సోషల్ మీడియా కమిటీ చైర్మెన్ సనత్ నగర్ దుర్గాప్రసాద్ నాయి తెలిపారు. మంగళవారం కోఠిలో ఆయన మాట్లాడు తూ.. రాష్ట్ర అధ్యక్షులు బెల్లపు దుర్గారావు, ప్రధాన కార్యదర్శి కీర్తి యుగంధర్‌లు తనను సికింద్రాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం తక్షణమే ఫెడరేషన్లకు పాలకమండలి ఏర్పాటు చేసి బడ్జెట్ కేటా యించాలన్నారు. ఫెడరేషన్ ఉన్న కులాలు, మేర, గంగపుత్ర, బొందిలి, దూదే కుల, ఆరెకటిక తదితర డిమాండ్ ఉన్న కులాలకు ఫెడరేషన్ ఏర్పాటు చేసి పాలకమండలి ఏర్పాటు చేసి బడ్జెట్ కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఫెడరేషన్ కులాల డిమాండ్లకు అనుకూలంగా ఉన్న కాంగ్రెస్‌కే మా పూర్తి మద్దతు ఉంటుందని తెలియజేశారు.



అభివృద్ధి పనులు పరిశీలించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు లవంగు ఆంజనేయులు ఆ పార్టీ అధికార ప్రతినిధి మహేష్ ముదిరాజ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు లేకుండా అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో త్వరగా పూర్తి చేయాలని సంబంధించిన అధికారులకు కాంట్రాక్టర్ దృష్టి సారించాలని కోరారు.

నవతెలంగాణ-అంబర్‌పేట

కేంద్ర ప్రభుత్వ గిరిజన వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

● తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మూడ్ ధర్మానాయక్

● రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని పిలుపు



నవతెలంగాణ-ధూల్‌పేట్

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న గిరిజన వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మూడ్ ధర్మానాయక్ అన్నారు. తెలంగాణ గిరిజన సంఘం హైదరాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఫలుక్ నామ, రవీందర్ నాయక్ నగర్‌లో ఈనెల20న జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఠాను నాయక్ ఫోటోతో కూడిన గోడ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వం గిరిజన వ్యతిరేక విధాలను అవలంభిస్తు గిరిజనులపై వివక్ష చూపుతుందన్నారు. దీనికి వ్యతిరేకంగా కామ్రేడ్ ఠాను నాయక్ స్ఫూర్తితో పోరాటానికి రావాలని గిరిజనులకు పిలుపునిచ్చారు. "మార్చి 20న" ఠాను నాయక్ వర్ధంతి సభ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుపుకుంటున్నామన్నారు. వారు చేసిన పోరాట స్ఫూర్తితో తమ హక్కుల సాధన కోసం మరో పోరాటం చేయాలన్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం గిరిజనుల హక్కులను కాలరాస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుపరం చేస్తు, కారు చౌకగా అమ్మేస్తున్నదని మండిపడ్డారు. మరోసారి బీజేపీ ప్రభుత్వం కేంద్రంలో వస్తే గిరిజనులకు అన్యాయం జరుగుతుందన్నారు. దేశంలో గిరిజనుల నిష్పత్తి ప్రకారం 10 శాతం రిజర్వేషన్ పెంచాలని డిమాండ్ చేశారు. అనేక గిరిజన తెగలు ఇప్పటికీ షెడ్యూల్ ట్రై తెగలుగా గుర్తించబడలేదని వాటికోసం గిరిజనులు అనేక ఆందోళన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన భాష అనేక తెగల్లో తమ భాషను మాట్లాడుకుంటున్నారన్నారు. భాష కనుమరుగయ్యే పరిస్థితి ఉన్నదని అందుకోసం గిరిజనులు మాట్లాడే భాషకు లిపి కనుగొని ఎనిమిదవ షెడ్యూల్‌లో చేర్చి విద్యా బోధించి భాషను రక్షించాలని వారు కోరారు. గిరిజనుల జనాభా ప్రకారం బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోవడంతో గిరిజనులు మరింత దారిద్ర రేఖకు దిగువన జీవిస్తున్నారన్నారు. కేటాయించినటువంటి బడ్జెట్‌లో 50శాతం కూడా ఖర్చు చేయకుండా దారి మళ్ళిస్తున్నారని ఆరోపించారు. గిరిజనులు ఇతర తరగతులతో పాటు బ్రతకాలంటే వారికి రావాల్సిన వాటా అందించి అభివృద్ధి వైపు పయనించే విధంగా చూడాలని కోరారు. ఈ నెల 20వ తేదీన జరిగే రాష్ట్ర సదస్సును గిరిజనులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరి జన సంఘం జిల్లా అధ్యక్షులు వి రామ్ కుమార్ నాయక్, సీఐటీయు జిల్లా కార్యదర్శి ఎస్ కిషన్ నాయక్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఏ కృష్ణా నాయక్, శీను నాయక్, రమేష్, శంకర్, చంద్రు, చిన్న తదితరులు పాల్గొన్నారు.

నెహ్రూ జూలాజికల్ పార్క్‌లో ఏనుగు దత్తత



నవతెలంగాణ-ధూల్‌పేట్

నెహ్రూ జూలాజికల్ పార్క్‌లో ఆసియా ఏనుగును రిటైర్డ్ ఇండియన్ ఆర్మీ ఆఫీసర్ ఎ. కృష్ణ మూర్తి ఒక నెల కాలానికి ఆసియా ఏనుగును దత్తత తీసుకున్నారు. మంగళవారం జూను సందర్శించిన ఆయన వన్యప్రాణుల దత్తత తీసుకునేందుకు ముందుకువచ్చారు. ఒక నెల దత్తత రూ.లక్ష చెక్కును జూ క్యూరేటర్ డాక్టర్.సునీల్ ఎస్. హిరేమత్ కు అందజేశారు. ఈ సందర్భంగా క్యూరేటర్ డాక్టర్.సునీల్ ఎస్. హిరేమత్ మాట్లాడుతూ.. ఏనుగు దత్తత తీసుకుని కృష్ణ మూర్తి వన్యప్రాణుల పట్ల గొప్ప సంజ్ఞను ప్రదర్శించారన్నారు. ఆయనను అభినందించారు. అనంతరం ఆయనను జూ అధికారులు చుట్టేపించారు. జూ జంతుప్రదర్శనశాల లోపలికి వెళ్ళి, జూ యాజమాన్యం చేపట్టిన రోగనిరోధక సంరక్షణ చర్యలను ఎ. కృష్ణ మూర్తి చూసి ప్రశంసించారు. ఆయన ఏనుగుల ఎన్‌క్లోజర్‌ను సందర్శించి ఏనుగుల ఆహారం, వాటి ఆరోగ్య పరిస్థితిని సమీక్షించారు. జూలోని వన్యప్రాణులను దత్తత తీసుకునే అవకాశం కల్పించినందుకు జూ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. జూలోని వన్యప్రాణుల పట్ల చూపిన ప్రేమ, ఆప్యాయతను చూసి ఆయన జులోని మరిన్ని జంతువులను హిప్పోపొటామస్, గ్రేట్ ఇండియన్ ఖడ్గమృగం, లంగూర్, మలయన్ సన్ ఎలుగుబంటిని కూడా దత్తత తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో జూ క్యూరేటర్ ఎ. నాగమణి, శ్రీను, జూ సిబ్బంది పాల్గొన్నారు.

ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటుకు అడుగులు వేసిన ప్రభుత్వానికి ధన్యవాదాలు

● మెపా తెలంగాణ రాష్ట్ర కమిటీ

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

కేబినెట్ సమావేశంలో ముదిరాజ్‌ల చిరకాలవాంఛ అయిన కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు నూతన ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌లకు మెపా-ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ,ప్రధాన కార్యదర్శి బి. సంజీవన్ కుమార్,గౌరవ అధ్యక్షులు బి. డా.జగన్ మోహన్‌లు ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. గతంలో మెపా ప్రాతినిధ్యం మేరకు వివిధ ముదిరాజ్ సంఘాల ప్రాతినిధ్యం మేరకు ఈ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భవిష్యత్ లో ఇంతటి తో ఆగకుండా ఎన్నికల మేనిఫెస్టో లో రిజర్వేషన్ అంశం ముదిరాజ్ లని బీసీ డి నుండి బీసీ ఏ లోకి మారుసామన్నారు. ఆ దిశగా కూడా ఆలోచన చేయాలని కోరారు.



ఎంఎన్‌ఓలకు అడిషనల్ హెచ్‌ఆర్‌ఏ చెల్లించాలి



● బీఎంఎస్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనిల్ కుమార్

నవతెలంగాణ-ధూల్‌పేట్

ఉస్మానియా ఆసుపత్రిలో పనిచేస్తున్న ఎంఎన్‌ఓలకు అడిషనల్ హెచ్‌ఆర్‌ఏ చెల్లించాలని బీఎంఎస్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గొల్లపల్లి అనిల్ కుమార్ అన్నారు. బీఎంఎస్ యూనియన్ ఆధ్వర్యంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నాగేందర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మెడికల్ అండ్ హెల్త్ జీఓ ఎంఎస్ నంబర్ 386 ప్రకారం ఎంఎన్‌ఓలకు అడిషనల్ హెచ్‌ఆర్‌ఏ చెల్లించాలని ఉందన్నారు. ప్రత్యేకంగా ఈ జీఓ ప్రకారం చెల్లించాలని ఉన్నప్పటికీ, పే స్కేల్ జీఓనందు ఎఫ్ఎన్‌ఓల పేరు మాత్రమే ఉందని, మీ పేర్లు లేవని ఇవ్వడం లేదన్నారు. అడ, మగ తేడా లేకుండా వార్డులలో ఇద్దరు చేసే పని ఒక్కటేనని అన్నారు. నిలిపి వేసిన అడిషనల్ హెచ్‌ఆర్‌ఏను ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఎంఎస్ యూనియన్ నాయకులు ఎం నరేందర్, జీపి కృష్ణ, జంగేశ్వర్, రాజు, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

బీసీలను మోసం చేస్తున్న రాజకీయ పార్టీలను పార్లమెంటు ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలి

● బ్లూ ఇండియా పార్టీ అధ్యక్షుడు బొంగు ప్రసాద్ గౌడ్



నవతెలంగాణ-ముషీరాబాద్

బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని బ్లూ ఇండియా పార్టీ అధ్యక్షుడు బొంగు ప్రసాద్ గౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బ్లూ ఇండియా పార్టీ నాయకుల రాష్ట్ర స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షులు బొంగు ప్రసాద్ గౌడ్, జనరల్ సెక్రెటరీ భూపాల్ హాజరై మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి ఈ దేశాన్ని పాలిస్తూ వస్తున్న కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఈ దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీల అభివృద్ధి సంక్షేమం స్థితిగతుల విషయములలో కాలానుగుణంగా మార్పులు తీసుకొచ్చేటటువంటి ప్రణాళికలు రచించి అమలు చేసిన దాఖలాలు లేవన్నారు. దీనికి సంబంధించి బిపి మండల్ కమిషన్ రిపోర్ట్ గాని ఇతర బీసీ కమిషన్ రిపోర్ట్‌లను గాని కేంద్రంలో అధికారం చలాయించిన ఈ పార్టీ లు ఏవి కూడా అమలు చేయలేకపోయన్నారు. ఆత్మగౌరవం స్వయం పాలన స్వేచ్ఛ సమానత్వం మన బ్లూ ఇండియా పార్టీ ద్వారానే సాధ్యమైతదని మన పార్టీ మన సభ్యత్వాలు మన ఓట్లు మన పాలన నినాదంతో ముందుకు వెళ్తామని కోరారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి బొంపల్లి మధు, ఉపాధ్యక్షులు షేక్ అమీనుద్దీన్, సుంకరి లింగారెడ్డి, కార్యదర్శులు రాకేష్ నాయక్, శ్రీలత, విట్టల్, గత ఎన్నికల్లో వివిధ అసెంబ్లీ స్థానాలు నుంచి పోటీ చేసిన నేరుడి ప్రసాద్ కోడూరి రవి, ఇస్లావత్ రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

జోనల్ కమిషనర్ ఆదేశాలతో అంబేడ్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి పరిశీలన..

● పర్యవేక్షించిన ఇంజినీరింగ్ అధికారులు..



నవతెలంగాణ-ధూల్‌పేట్

పాతబస్తీ జంగంమెట్ నాగుల బండ, అంబేద్కర్ బస్తీలో అంబేడ్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి జీహెచ్ఎంసీ చార్మినార్ జోనల్ కమిషనర్ వెంకన్న ఆదేశాలతో ఇంజనీరింగ్ విభాగం అధికారులు నగర్ బీజేపీ ప్రధాన కార్యదర్శి బొయిని విజయ కుమార్ ఆధ్వర్యంలో పర్యవేక్షించారు. గత 40ఏళ్ల కమ్యూనిటీ శిథిలావస్థకు చేరి నిరుపయోగంగా మారిందని ప్రజావాణి కార్యక్రమంలో బొయిని విజయకుమార్ చార్మి నార్ జోనల్ కమిషనర్ వెంకన్నకు వినతి పత్రం అందజేశారు. నవతెలంగాణ పత్రిక లో ప్రచురితంతో స్పందించిన ఆయన ఆదేశాల మేరకు ఫలక్ నుమా సర్కిల్ ఇంజనీరింగ్ విభాగం ఏఈలు కుమార్, మహేష్‌లు ఆ స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. ప్రణాళికలను అధికారులకు అందిస్తామని అధికారులు పేర్కొన్నారని విజయ్‌కుమార్ తెలిపారు. కమ్యూనిటీ హాల్ నిరుపయోగంగా శిథిలా వస్థలో ఉండటంతో స్థానిక ప్రజలు ఇబ్బం దులకు గురవుతున్నారన్నారు. అధికారులు త్వరిత గతిన పనులు చేపట్టాలని కోరారు.

'వినియోగదారుల కమిషన్‌లో ఇన్‌చార్జిల రిజిస్టర్ పాలన రద్దు చేయాలి'

● కన్స్యూమర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు మల్లు శివరాం



నవతెలంగాణ-హిమాయత్ నగర్

జిల్లాల వినియోగదారుల కమిషన్ సభ్యుల రిక్రూట్మెంట్ అనిశ్చిత పరిస్థితిని తొలగించి, కమిషన్ లో ఇన్‌చార్జిల రిజిస్టర్ పాలనను వెంటనే రద్దు చేయాలని కన్స్యూమర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మల్లు శివరాం డిమాండ్ చేశారు. మంగళవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మల్లు శివరాం మాట్లాడుతూ వినియోగదారుల సేవలో లోపాలు ఎక్కడ ఉన్న వాటిపై కొరడా దింపించే వినియోగదారుల కమిషన్‌లో జరుగుతున్న నిర్లక్ష్యం కారణంగా జిల్లాల కమిషన్ సభ్యుల నియామకంలో అనిశ్చిత పరిస్థితి నెలకొందని, తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల కమిషన్ లో గత కొంత కాలంగా ఇన్‌చార్జిల పాలన కొనసాగుతుందన్నారు.కమిషన్ లో జారీ చేసే నోటిఫికేషన్‌లో అన్ని రిజిస్టర్ పేరుతో వెలువడతాయని, అందులో భాగంగా 2022 ఆగస్టులో ఇద్దరు సభ్యుల నియామకం కోసం నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని, అందుకు దరఖాస్తు చేసుకోవడం కోసం వివిధ రంగాల్లో అనుభవం కలిగిన వారితో పాటు న్యాయవాద వృత్తిలో 15 ఏళ్ల అనుభవం కలిగిన వారు దరఖాస్తు చేసుకోవచ్చని నోటిఫికేషన్ లో తెలిపారని, అందుకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి చాలా మంది దరఖాస్తు చేసుకొని, వ్రాత పరీక్షలకు హాజరైనారని, 2022 డిసెంబర్ మాసంలో లిఖితపూర్వక పరీక్ష తర్వాత ఇద్దరు సభ్యుల నియామకానికి గాను, ఆరుగురుని ఇంటర్వ్యూకి పిలవడం జరిగిందని, అట్టి ఇంటర్వ్యూలు తెలంగాణ హైకోర్టు ఒక సీనియర్ జడ్జి అధ్యక్షతన ముగ్గురు సభ్యులతో మౌఖిక పరీక్షలు నిర్వహించి ఎంపిక చేసిన వారి జాబితాను జీవో జారీ చేయుటకు ప్రభుత్వానికి సెలక్షన్ కమిటీ 2023 జనవరి మాసంలో పంపడం జరిగిందని, అట్టి నియామక ప్రక్రియకు సంబంధించి సివిల్ సప్లై శాఖ జీవో జారీ చేయవలసి ఉండగా 2023 ఆగస్టు మాసంలో పరీక్షల యందు అత్యధిక మార్కులు వచ్చిన కె.కాత్యాయనికి రంగారెడ్డి జిల్లా వినియోగదారుల కమిషన్ సభ్యురాలుగా, బి.రాజిరెడ్డిని హైదరాబాద్ జిల్లా వినియోగదారుల కమిషన్ సభ్యులుగా నియమస్తూ జీవో జారీ చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఇన్‌చార్జీ రిజిస్టర్ మార్చిలో పూర్తి స్థాయి రిజిస్టర్‌ను నియమించాలని కోరారు. గత కొంత కాలంగా వినియోగదారుల రాష్ట్ర కమిషన్‌లో డిపాజిట్ చేసిన డబ్బుల విషయంలో అవకతవకలు జరిగాయని, ఈ విషయంలో సివిల్ సప్లై కమీషనర్ ఎస్.బి.చౌహాన్ సమగ్ర విచారణ జరిపి డిపాజిట్ డబ్బులు దుర్వినియోగం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల కమిషన్ పక్క భవన నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించిన ప్పటికీ అధికారుల అలసత్వం వల్ల భవన నిర్మాణంలో నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని మల్లు శివరాం తెలిపారు. ఈ సమావేశంలో కన్స్యూమర్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.శారద, ఉపాధ్యక్షులు కూరపాటి మధు, ఏపీ రాష్ట్ర అధ్యక్షులు కె.జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించాలి

● రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్



నవతెలంగాణ-ముషీరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేసి నాణ్యమైన విద్యను పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలకు అందించాలని రాజ్యసభ సభ్యుడు, డాక్టర్ కే.లక్ష్మణ్ డిమాండ్ చేశారు. సిఎస్ఆర్ నిధులతో గాంధీనగర్ అశోక్‌నగర్ కాలనీ వాసుల సౌకర్యార్థం రూ.10 లక్షల 54 వేల వ్యయంతో ఓపెన్ జిమ్, అశోక్ నగర్ కల్చరల్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్‌లో అవసరమైన ఫర్నిచర్ ముషీరాబాద్ గంగపుత్ర కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు కార్యాలయానికి ఫర్నిచర్, మొరంబొంద ప్రభుత్వ ప్రీ ప్రైమరీ పాఠశాలకు ఆర్వోప్లాంట్ తదితర మౌలిక సదుపాయాలను కార్పొరేటర్లు, పావని వినయ్‌కుమార్, సుప్రియ నవీన్‌గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను పుట్టిన జన్మభూమిని విస్మరించకుండా ఘట్కేసర్‌లో తనకు రాజకీయ ఎదుగుదలకు సహకరించిన ముషీరాబాద్ నియోజకవర్గం తన వంతు బాధ్యతగా పలు సేవా కార్యక్రమాలను అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు ఆయన వెల్లడించారు. దేశ ప్రధాని మోదీ అసాధ్యం అనుకున్న వాటిని కూడా సాధ్యం చేసి చూపించారని ఆయన పేర్కొన్నారు. ప్రజా జీవితంలో తాను ఈ సేవ చేయడానికి పార్టీ ఇచ్చిన అవకాశాన్ని శుభ పరిణామంగా భావిస్తున్నట్లు ఆయన తెలి పారు. ప్రధానంగా ముషీరాబాద్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయడంతో పాటు ఆయా పాఠశాలలకు వాచ్మెన్, స్వీపర్ తదితర ఖాళీలను భర్తీ చేయాలని సూచించారు. ప్రభుత్వం గొప్పలు చెప్పకుండా పేదవాళ్లకు ఎంతో దోహదపడుతున్న ప్రభుత్వ విద్యా సంస్థలను సంస్థల్లో మౌలిక సదుపాయాల కల్పనతో నాణ్యమైన విద్య ను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పూసరాజు, వినయ్ కుమార్, నవీన్ గౌడ్, కిషోర్, తదితర నాయకులు పాల్గొన్నారు

నేడు కింగ్ కోఠి ఆస్పత్రిలో జాతీయ ల్యాబ్ టెక్నీషియన్ల దినోత్సవం

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

జాతీయ లాబ్ టెక్నీషియన్‌ల దినోత్సవాన్ని బుధవారం కింగ్ కోఠి ఆసుపత్రిలో నిర్వహిస్తున్నట్లు ల్యాబ్ టెక్నీషియన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎంఎస్ మూర్తి తెలిపారు. మంగళవారం జిల్లా ఆస్పత్రిలో ఆయన మాట్లాడుతూ.. జాతీయ ల్యాబ్ టెక్నీషియన్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి తెలంగాణ జన సమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం, కింగ్ కోఠి జిల్లా ఆస్పత్రి సూపరింటెం డెంట్ డాక్టర్ రాజేంద్రనాథ్, డాక్టర్ మల్లికార్జున్, ఉస్మానియా ఆసుపత్రి నర్సింగ్ సూపరింటెండెంట్ సుజాత రాథోడ్ హాజరవుతున్నట్లు తెలిపారు. డాక్టర్లు, ఫార్మసిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్ పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.



నిరుపేద టైలర్స్‌కు అండగా ఉంటా

● ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



నవతెలంగాణ-అంబర్‌పేట

నిరుపేద టైలర్స్ కి అండగా ఉంటానని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. శుక్రవారం గోల్నాక డివిజన్ పరిధిలోని రక్త శ్రీనివాస్ ఆధ్వర్యంలో నడుస్తున్న టైలర్స్‌ని పరిశీలించి ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ మాట్లాడుతూ రెడీమేట్ బట్టల షాపులు వచ్చినంక టైలరింగ్ కు ఆధారనా తగ్గిపోయిందని ప్రతి ఒక్కరు టైలరింగ్ కార్మికులకు అండగా ఉండి వారికి ఉపాధి దొరికే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు జనార్ధన్, శ్రీని వాసు, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థిగా శంభీపూర్

- ప్రకటించిన పార్టీ అధిష్ఠానం



నవతెలంగాణ-సిటీబ్యూరో

బీఆర్ఎస్ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థిగా శంభీపూర్ రాజు ఎంపికయ్యారు. ఈ మేరకు మంగళవారం పార్టీ అధినేత కేసీఆర్ నాలుగు లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు. శంభీపూర్ రాజు ఎమ్మెల్సీగా కొనసాగుతున్నారు. ఆయన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్‌కు అత్యంత సన్నిహితుడిగా ఉన్నట్టు సమాచారం. అసెంబ్లీ ఎన్నికల్లో కుత్బుల్లాపూర్ సీటు ఆశించిన బంగపడ్డ శంభీపూర్ రాజుకు ఊరటనిస్తూ ఎంపీ అభ్యర్థిగా ప్రకటించారు.

14 న పడమట సంధ్యారాగం చిత్ర యూనిట్‌కు ఘన సత్కారం

నవతెలంగాణ-కల్చరల్

ఈ నెల 14 న రవీంద్ర భారతి ప్రధాన వేదిక పై ప్రముఖ మహిళా సంస్థ అభినందన నిర్వహణలో సెల్ వెల్ కార్పొరేషన్ బండారు సుబ్బారావు సౌజన్యంతోవివిధ తెలుగు చానల్స్ లోని టీ.వీ.సీరియల్స్ లో నటీ నటుల తో పాటు పడమట సంధ్యారాగం సీరియల్ యూనిట్ ను సత్కరించనున్నట్లు సంస్థ స్థాపకురాలు భవాని పత్రికా విలేకరులకు తెలిపారు.ముఖ్య అతిథిగా రాష్ట్ర బి. సీ.కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళ భరణం కృష్ణమోహన్ రావు పాల్గొనగా సాహితీవేత్త డాక్టర్ వోలేటి పార్వతీశం అధ్యక్షత వహిస్తారు. పారిశ్రామిక వేత్త లు బండారు సుబ్బారావు,అర్.వేంకటేశ్వర రావు సభలో పాల్గొంటారు కార్యక్రమానికి తొలుత ప్రముఖ గాయకుడు డీ. ఏ.మిత్ర వీ. ఎ లక్ష్మి ల సినీ సంగీత విభావరి, అభి నందన సంస్థ సభులచే నత్యాలు కోలాటం ప్రదర్శన వుంటుందని భవాని తెలిపారు.

నత్యాలు, పాటలతో మహిళా దినోత్సవం సందడి



నవతెలంగాణ-కల్చరల్

బంగారు తెలంగాణ ఫోక్ ఆర్ట్స్ అకాడమీ నిర్వహణలో శ్రీ త్యాగరాయ గాన సభ ప్రధాన వేదిక పై అంతర్జాతీయ మహిళా దినోత్సవం వైవిధ్య భరితంగా జరిగింది. పలువురు శాస్త్రీయ జానపద నత్యాలు పాటల తో సందడి చేశారు. ఈ సందర్భంగా గా జరిగిన సభా కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది వెంకటేశ్వరి అధ్యక్షత వహించగా అతిథులు గా ఆంధ్ర నాట్య గురువు సుభ రాజేశ్వరి,(మువ్వ) సమాజిక కార్యకర్త వీరభోగ వసంత రాయలు పాల్గొని సంస్థ నిర్వాహకుడు విక్కీ మాస్టర్ కళా రంగానికి చేస్తున్న కృషి అభినందించారు. విక్కీ మాస్టర్ మాట్లాడుతూ రాష్ట్రం నుంచే కాకుండా అమెరికా నుంచి కళాకారులు నాట్య ప్రదర్శనలో పాల్గొన్నారని తెలిపారు. పాల్గొన్న కళాకారులకు జ్ఞాపికలు అందజేశారు.

కోర్టు తీర్పులకు ప్రాధాన్యత ఇవ్వని మీడియా




నవతెలంగాణ-కల్చరల్

టీ.వీ.చానల్స్ లేదా ప్రింట్ మీడియాలో మహిళల పై జరిగే దాడులు ఆకత్య సంఘటనలకు అధిక ప్రాధాన్యం ఇస్తాయని కానీ న్యాయ స్థానంలో తీర్పులు, శిక్షల గురించిన సమాచారాన్ని మాత్రం తగిన ప్రాముఖ్యత ఇవ్వటం లేదని న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి న్యాయమూర్తి పీ.పద్మావతి అన్నారు. చిక్కడపల్లిలోని పోస్టల్ క్వార్టర్స్‌లో రాష్ట్ర అల్ పెన్షనర్స్ రిటైర్డ్ ఉద్యోగ సంఘం మహిళా విభాగం నిర్వహణ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పద్మావతి పాల్గొని మాట్లాడుతూ నేటి తరం యువతుల్లో మానసికమైన ధడత్వం కలిగించాలన్నారు. ఆకత్యాలకు పాల్పడే వారు బయటవారే కానక్కర్లేదని కుటుంబ సభ్యుల్లోనూ ఉంటారని అట్టి కేసులు ఎక్కువగా వస్తున్నాయని తెలిపారు. మహిళలకు మహిళలే తోడు గా నిలవాలని ఆత్మ రక్షణ ప్రతిఘటనకు చైతన్యం అవసరమని పేర్కొన్నారు.సమస్యలు తప్పని సరిగా ఉంటాయి.. వాటిని ఎదుర్కొనే సత్తా పరిష్కారం కోసం పోరాటం కొన సాగుతూ ఉండాలన్నారు. న్యాయ సేవా అధికార సంస్థ మహిళలకు ఉచితం గా కూడా కోర్టు సేవలు అందిస్తుందని తెలిపారు.

అధ్యక్షత వహించిన సంస్థ ఉపాధ్యక్షురాలు డాక్టర్ అరుణ మాట్లాడుతూ స్త్రీలు ఆర్థికంగా నిలదొక్కుకున్నా వివక్షత మాత్రం తగ్గలేదని అవేదన వ్యక్తం చేశారు కేంద్ర ప్రభుత్వ పాలకులు స్త్రీల పట్ల చూపుతున్న వివక్షత ఆందోళన కలిగిస్తోందని తెలిపారు. మహిళలు కోసం ఏర్పర్చిన చట్టాలు 25 వరకు ఉన్నా అమలు మాత్రం జరగటం లేదని న్యాయ వ్యవస్థ రాజకీయ వ్యవస్థలను నియంత్రించాలని కోరారు. ఉద్యమ నాయకురాలు కమల కుమారి మాట్లాడుతూ ఉత్తర ప్రదేశ్, కాశ్మీర్, గుజరాత్ , మణిపూర్ లో మహిళలు బాలికల పై జరిగిన ఆకత్యాలు ప్రస్తావిస్తూ అక్కడి పాలకులు కేంద్ర అండదండలతో పాలన చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇంత దుర్మార్గపు కేంద్ర ప్రభుత్వం మహిళలకు విలువ ఏమీ ఇస్తుందని ప్రశ్నించారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రం కార్యదర్శి వినయ కుమార్ మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య పేదలకు విద్య వైద్యం కోసం ఎంతో కషి చేశారని ఆ లక్ష్యం తోనే విజ్ఞాన కేంద్రం ఆయన పేరిట ఏర్పాటు అయిందని తెలిపారు పేదలకు అందుబాటులో ఉండే లాగా జనరిక్ మందులు విక్రయం పలు ప్రాంతాలలో చేపట్టామన్నారు. ఎవరైనా ఆసక్తి ఉంటే వారికి సహకరిస్తామని తెలిపారు. అలాగే విద్య బోధన లో భాగంగా ట్యూషన్స్ చేపట్టామని బోధన పట్ల ఆసక్తి ఉన్నవారు వుంటే వారి ప్రాంతం లో ట్యూషన్స్ చెబితే ఆర్థికంగా సహకరిస్తామని తెలిపారు. వేదిక పై రాష్ట్ర అధ్యక్షుడు నారాయణ రెడ్డి, కార్యదర్శి కష్ణ మూర్తి, సంయుక్త తదితరులు పాల్గొన్నారు.

దుండిగల్ టీపీవోగా బి.సంజున



దుండిగల్ మున్సిపాలిటీ టీపీవోగా బి. సంజునా మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో టీపీఎస్ గా పదవి బాధ్యతలు నిర్వహించిన ఆమె ఇకపై దుండిగల్ మున్సిపాలిటీ టీపీవోగా బాధ్యతలు నిర్వహించనున్నారు. గతంలో దుండిగల్ మున్సిపాలిటీలో టీపీవోగా విధులు నిర్వహించిన సాయిబాబా అదనపు బాధ్యతలతో కుత్బుల్లాపూర్ ఏసీపీగా విధులు నిర్వహిస్తున్నారు.

-నవతెలంగాణ-దుండిగల్

IN THE COURT OF SENIOR CIVIL JUDGE, R.R. DISTRICT AT: KUKATPALLY.
O.S.NO. 762 OF 2021

Between:
B.C. Janardhan Reddy ...PETITIONER/PLAINTIFF.
Vs.
Krishna Reddy and others ..RESPONDENTS/DEFENDANTS

To
K. Jyothi W/o late Krishna Reddy, aged about 46 years, Occ: House-wife, R/o H.No.12-4-839, Gulabsingh Bowli, Petla Burj, Hyderabad. (Defendant No.6)

Please take notice that the above named Plaintiff has filed the suit bearing OS No.762 of 2021 against you for Specific Performance of suit Agreement of Sale dated 08.02.2003 and for Perpetual Injunction in respect of plaint schedule described suit land in an extent Ac.3.31 guntas in Sy.No.80 of Hafeezpet Village, Serilingampally Mandal, R.R. District. The above suit is posted to 27.03.2024 for your appearance.

Therefore, make it convenient to present yourself either in person or through authorized agent before the above mentioned court at 10-30 A.M on 27.03.2024. Otherwise, the matter will be decided in exparte.

(BY ORDER OF THE COURT)
P. RAM REDDY
Advocate,
Counsel for the Plaintiff Plot No.5, Road No. 10-C. MLA's & MP's Colony, Jubilee Hills, Hyderabad

---

PUBLIC NOTICE

నేను ఇంటీరియర్ డిజైన్ ఫ్రీలాన్సర్‌ని. మా సంస్థ రెసిడెన్షియల్, కమర్షియల్, రిటైల్ సెక్టార్‌లో ఎండ్ టు ఎండ్ ఇంటీరియర్ సొల్యూషన్స్‌లో ప్రత్యేక మైంది. భారతదేశంలో అన్నీ చోట్లా సేవలు అందిస్తాం. మా ప్రస్తుత ప్రాజెక్ట్‌లు హైదరాబాద్, నాగ్‌పూర్, పూణేలో నడుస్తున్నాయి. మేము ఒప్పుకున్న ప్రాజెక్ట్స్ అన్నీ పూర్తయి కష్టమర్స్‌కి హాండోవర్ చేసే సమయంలో వారు అనుకున్నరీతిలో పూర్తయిందని భావించి తృప్తిగా ఉంటే అవే మాకూ సంతోషకరమైన సంఘటనలు. వారి కండ్లలోని సంతృప్తికరమైన మెరుపులు చూసి నేను విజయం సాధించినట్లుగా ఫీల్ అవుతుంటాను.

అయితే అసక్తి ఉన్న వారు ఎవరైనా ఈ రంగంలో రావొచ్చంటారు..?

కచ్చితంగా రావొచ్చు. అయితే ఈ ఇంటీరియర్ రంగాన్ని ఎంచుకునే ముందు అన్నీ క్షుణ్ణంగా తెలుసుకోవాలి. ఏ మార్గాన్ని ఎంచుకోవాలనుకుంటున్నారో ముందే ఓ నిర్ధారణకు రావాలి. అంటే స్టూడియో లేదా కార్పొరేట్‌లో ఉద్యోగమా లేదా సొంత కంపెనీని ప్రారంభించడం ఇలా దేన్ని ఎంచుకోవాలో ముందే ఓ ప్లాన్ ఉండాలి. ఇది చాలా క్లిష్టమైన నిర్ణయం.. అలాగే ఏ రంగంలో స్థిరపడ దలుచుకున్నారు అనేది ఎంత త్వరగా నిర్ణయం తీసుకుంటే అంత మంచిది. తాత్సారం చేయకూడదు. కాలం గడిచి పోతూ వుంటుంది. అయితే నిర్ణయం తీసుకునే ముందు మాత్రం బాగా ఆలోచించాలి.

ఈ రంగంలోనూ కాంపిటీషన్ ఉంటుందా?

ఈ రంగంలో ఉన్న ప్రతి డిజైనర్ గొప్పవాళ్లే అని నేను నమ్ముతాను. ప్రతి డిజైన్ ప్లాన్ (దృక్పథం) డిజైనర్ నుండి డిజైనర్‌కు, క్లయింట్ నుండి క్లయింట్‌కు మారుతూ ఉంటుంది. ఇందులో చేసే పనిలో మీకు మీరే పోటీగా మారాలి. అప్పుడే కొత్తదనం కనిపిస్తుంది. ఈ రంగంలో ఎంత కొత్తదనం చూపిస్తే అంత గొప్పగా ఎదగొచ్చు.

- మణి నాథ్ కోపల్లె, 9703044410



కాంగ్రెస్, బీఆర్ఎస్ అవినీతి పార్టీలు



(మొదటిపేజీ తరువాయి)

ఆయన పాల్గొన్నారు. అనంతరం భాగ్యలక్ష్మి ఆలయంలో హైదరాబాద్ బీజేపీ అభ్యర్థి మాధవిలతతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎల్బీ స్టేడియంలో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో కనీసం డజన్ స్థానాల్లోనైనా ఎంపీ అభ్యర్థులను గెలిపించాలనీ, ప్రతి ఒక్కరూ తమ బూత్ లెవల్‌లో కష్టపడి ఎక్కువ ఓట్లు సాధించేలా చూడాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ నుంచి ప్రజలకు విముక్తి కలిగిస్తారా? లేదా? అని శ్రేణులను ప్రశ్నించారు. మజ్లిస్ పార్టీ ఎవరు అధికారంలో ఉంటే వారికి వత్తాసు పలుకుతుందని విమర్శించారు. ఈ సారి హైదరాబాద్ స్థానంలో మజ్లిస్ పని ఖతమేనని చెప్పారు. ఇండియా కూటమిలోని పార్టీల్లో ఎక్కువగా కుటుంబ పార్టీలే ఉన్నాయనీ, వాటి అధినేతలు తమ కొడుకునో, కూతుర్నో సీఎంను చేయాలని చూస్తాయని చెబుతూ పలువురు నేతల పేర్లను ప్రస్తావించారు. అలాంటి నేతలు ప్రజల క్షేమాన్ని పట్టించుకుంటారా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలో టూజీ, భోఫోర్స్, ఇలా నింగి నుంచి నేల వరకు అన్నింటినీ దోచుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో అవినీతి జరగలేదని రేవంత్‌రెడ్డి చెప్పగలరా? అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు మంచి చేస్తామంటే ఎవ్వరూ నమ్మరని చెప్పారు. మోడీ పదేండ్ల పాలలో 25 పైసల అవినీతి కూడా జరగలేదన్నారు. కేసీఆర్ నీళ్లు, నిధులు, నియామకాలు ఇస్తామని చెప్పి తెలంగాణ ప్రజలను మోసం చేశారని విమర్శించారు. మోడీ పాలనలో లాల్‌చౌక్‌లో జాతీయ జెండా ఎగురవేశామనీ, ఇప్పుడు పోలీసు పహారా మధ్య వెళ్లాల్సిన పరిస్థితి లేదని అన్నారు. 500 ఏండ్ల అయోధ్య మందిరం ఏర్పాటు కలను నెరవేర్చామన్నారు. మన దేశంలోకి ఉగ్రవాదులు జొరబడాలని చూస్తే తరితరిమి కొట్టామన్నారు. సీఏఏ నాగరికత ఇచ్చేదనీ, హరించేది కాదని చెప్పారు. రైతులకు, యువతకు, మహిళలకు, దళితులకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు అండగా ఉండబోవన్నారు. వారి అభివృద్ధి కోసం పాటుపడేది బీజేపీనేనని నొక్కి చెప్పారు. దేశంలో 400 సీట్లలో గెలిపించి మూడోసారి మోడీని ప్రధానిని చేయాలని కోరారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ..ఎన్నికల ప్రచారానికి శ్రేణులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రియల్టర్లు, బిల్డర్లు, పెద్దపెద్ద వ్యాపారుల నుంచి రాహుల్‌గాంధీ ట్యాక్స్‌ను వసూలు చేస్తున్నదని ఆరోపించారు. కేసీఆర్ నియంతృత్వ పాలనలో తెలంగాణ అభివృద్ధి చెందలేదన్నారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ మాట్లాడుతూ..రాముడి పేరుతో బరాబర్ ఓట్లు అడుగుతామన్నారు. తమ వెనుక రాముడు, ఆయన వారసుడు మోడీ ఉన్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేయాలంటే రూ.5 లక్షల కోట్ల బడ్జెట్ కావాలనీ, ప్రస్తుత బడ్జెట్‌లో వాటి కోసం కేవలం రూ.53 వేల కోట్లు చూపారని విమర్శించారు. బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు లక్ష్మణ్ మాట్లాడుతూ.. 40 రోజులు గ్రామాల్లోనే ఉండి బీజేపీ గెలుపు కోసం కృషి చేయాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సభలో బీజేపీ ఎంపీ అభ్యర్థులు ఈటల రాజేందర్, బూర నర్సయ్యగౌడ్, భరత్, బీబీ పాటిల్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, డి.అర్వింద్‌కుమార్, మాధవీలత, బీజేపీ ఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, వెంకటరమణారెడ్డి, హరీశ్‌బాబు, నేతలు ప్రకాశ్‌రెడ్డి, ప్రేమేందర్‌రెడ్డి, బి.శృతి తదితరులు పాల్గొన్నారు.

అమిత్ షా వచ్చింది దోచుకోవడానికే..

(మొదటిపేజీ తరువాయి)

ఇచ్చిన హామీని మోడీ నెరవేర్చలేదని తెలిపారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల హామీ మేరకు పదేండ్లలో 22 కోట్ల మందికి ఉద్యోగాలివ్వాల్సిందనీ, అలా ఇచ్చి ఉంటే తెలంగాణలో 70 లక్షల మందికి ఉద్యోగాలు వచ్చేవన్నారు. పార్లమెంటు తలుపులను మూసి తెలంగాణ ఇచ్చారంటూ రాష్ట్ర ప్రజలను మోడీ అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ లది ఎప్పుడూ చీకటి ఒప్పందమేనని రేవంత్ రెడ్డి విమర్శించారు. ఒక పార్టీ తొమ్మిది స్థానాల్లో అభ్యర్థులను ప్రకటిస్తే, వాటిని కాదని మరో పార్టీ నాలుగు స్థానాల్లో ప్రకటిస్తున్నాయని గుర్తుచేశారు. ఎవరైనా కాంగ్రెస్ వైపు చూస్తే అలాంటి వారి గుడ్లు పీకీ గోలీలు ఆడుకోవాలని మహిళలకు పిలుపునిచ్చారు.

మహిళా నాయకత్వంలో కాంగ్రెస్

కాంగ్రెస్ పార్టీ ఒక మహిళా నాయకత్వంలో పని చేస్తున్నదని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మాట తప్పకుండా మడమ తిప్పకుండా తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ, ఆరు గ్యారంటీలను ఇచ్చి అమలు చేస్తున్నారని చెప్పారు. కట్టెలపొయ్యిపై వంటలతో మహిళలు పడే బాధను చూడలేక యూపీఏ హయాంలోనే రూ.400కే గ్యాస్‌ను అందించారని తెలిపారు. ఇందిరాగాంధీ, సోనియాగాంధీ, ప్రియాంకగాంధీ...ఇలా కాంగ్రెస్ అంటేనే మహిళాశక్తితో నిండి ఉందని తెలిపారు.

బీఆర్ఎస్‌కు ఆడబిడ్డల ఉసురు

బీఆర్ఎస్ పార్టీకి మహిళల ఉసురుతాకిందని రేవంత్ రెడ్డి అన్నారు. ఆడబిడ్డల కంట కన్నీరు మంచిది కాదనీ పెద్దలు చెబుతారనీ, వారిని ఏడిపించిన కేసీఆర్‌ను బండకేసి కొట్టారని తెలిపారు. మళ్లీ ఓట్ల కోసం వస్తే చేతులకు రొట్టెలు చేసే కర్రతో వాతలు పెట్టాలని సూచించారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో మహిళా సంఘాలను దివాళా



తీయించారనీ, వారి ఆశీర్వాదంతో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని చెప్పారు. అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే తమ పార్టీ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ కవరేజీ రూ.10 లక్షల పెంపుతో పాటు ఒక్కో హామీని అమలు చేసుకుంటూ ముందుకు పోతున్నదని వివరించారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను కూడా ప్రారంభించుకున్నామని గుర్తుచేశారు.

కాంగ్రెస్ ప్రజలకు నచ్చేలా పాలన చేస్తుంటే తమ ప్రభుత్వాన్ని పడగొడతామని కేసీఆర్ కుటుంబం ఫామ్ హౌస్‌లో చిందులు వేస్తోందని రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కుర్చీలో దొరలే కూర్చోవాలా? రైతు బిడ్డ కూర్చో కూడదా? కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు కేసీఆర్, మోడీ కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. మీరు ఓట్లేసి తెచ్చుకున్న ప్రభుత్వాన్ని పడగొడతామంటే ఊరుకుంటారా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో 93 లక్షల మంది ఓట్లతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందనీ, తాను ముఖ్యమంత్రి అయ్యానని రేవంత్ గుర్తుచేశారు. అయ్య పేరు మీదనో, మరొకరి పేరు మీదనో కాలేదని స్పష్టం చేశారు.

ఐదేండ్లలో కోటీశ్వరులుగా కోటి మంది మహిళలు

రాబోయే ఐదేండ్లలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే బాధ్యత తనదని రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రస్తుతం స్వయం సహాయక మహిళా సంఘాల్లో 63 లక్షల మంది సభ్యులుగా ఉన్న వారి సంఖ్యను కోటికి పెంచాలని సూచించారు. నెల రోజుల్లో హైదరాబాద్ మాదాపూర్‌లోని శిల్పారామం పక్కన మహిళా సంఘాలకు స్టాల్స్ ఏర్పాటు చేస్తామన్నారు. ఆయా సంఘాల ఉత్పత్తులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తామని హామీ ఇచ్చారు. రాబోయే కొద్ది రోజుల్లో 10 లక్షల మంది మహిళలతో కవాతు చేస్తామనీ, తమ సైన్యం, బలగం మహిళలేనని ఆయన నొక్కి చెప్పారు.

ఇబ్బందులున్నా ...కోటి రుణం ఇస్తాం : మల్లు భట్టి విక్రమార్క

ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఉన్నా సరే... ప్రతి సంఘానికి రూ.ఒక కోటి రుణం ఇస్తామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఐదేండ్లలో సంఘాలకు రూ.ఒక లక్ష కోట్ల రుణాలిస్తామనీ, దాని వడ్డీని ప్రభుత్వమే చెల్లిస్తుందని స్పష్టం చేశారు. రుణబీమా సౌకర్యం కల్పిస్తుండటంతో ఎవరైనా దురదృష్టవశాత్తు మరణిస్తే వారి కుటుంబ సభ్యులు చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపారు. మంత్రులు సీతక్క, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు మాట్లాడుతూ, మహిళల కోసం తమ ప్రభుత్వం తీసుకున్న కార్యక్రమాలను వివరించారు.

త్వరలో అర్హులందరికీ తెల్లరేషన్ కార్డు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని అర్హులందరికీ త్వరలో తెల్ల రేషన్ కార్డులందించాలని మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశం నిర్ణయించింది. క్యాబినెట్ నిర్ణయాలను సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీడియాకు వివరించారు. ప్రతి నియోజకవర్గానికి 3,500 చొప్పున రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లను రూ.22,500 కోట్లతో నిర్మించేందుకు క్యాబినేట్ ఆమోద ముద్ర వేసింది. లబ్దిదారులను గ్రామసభల్లో ఎంపిక చేయనున్నట్టు మంత్రి తెలిపారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, విద్యుత్ కొనుగోలు ఒప్పందాల్లో జరిగిన అక్రమాలను నిగ్గుతేల్చేందుకు

విశ్రాంత న్యాయమూర్తులతో రెండు కమిటీలను నియమించింది. ప్రాజెక్టుల అవకతవకలపై విచారణ కమిటీకి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పినాకి చంద్రఘోష్ నేతృత్వం వహిస్తారు. విద్యుత్ కొనుగోలు టెండర్ల అవకతవకలపై హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఎల్ నర్సింహారెడ్డి అధ్యక్షతన ప్రభుత్వం విచారణ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీలు ఆయా అంశాలపై సమగ్రంగా విచారణ జరిపి వంద రోజుల్లో ప్రభుత్వానికి నివేదిక అందజేయనున్నాయి. ముదిరాజ్, యాదవ, కురుమ, మున్నూరుకాపు, పద్మశాలి, పెరిక, లింగాయత్, మేర, గంగపుత్ర, ఆర్యవైశ్య, రెడ్డి, మాదిగ, మాల, కొమురం భీం ఆదివాసీ, సంత్ సేవాలాల్ లంబాడి, ఏకలవ్య మొదలగు 16 కులాలకు కార్పొరేషన్ల ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనలను మంత్రివర్గం ఆమోదించిందని పొంగులేటి తెలిపారు. ఔటర్ రింగ్‌రోడ్ చుట్టూ మహిళా రైతు బజార్ల ఏర్పాటు, స్వయం సహాయక సంఘాలు తయారుచేసిన ఉత్పత్తులను మార్కెటింగ్ చేసుకునేందుకు వీలుగా ఓఆర్ఆర్ పరిధిలో 25ఎకరాల్లో కాంప్లెక్స్ నిర్మాణాన్ని చేపట్టనున్నారు. వచ్చే మూడు రోజుల్లో 92శాతం రైతుల ఖాతాల్లో రైతుభరోసా డబ్బులు జమ చేయనున్నట్లు మంత్రి చెప్పారు.

డ్వాక్రా మహిళలను కోటీశ్వరులుగా చేసేందుకు 15 అంశాలతో మహిళా శక్తి ప్రత్యేక పథకం తీసుకురావాలన్న ప్రభుత్వ ప్రతిపాదనకు మంత్రివర్గం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. 2008 డీఎస్సీ అభ్యర్థులకు మినిమం పే స్కేలు ఇచ్చి ఉద్యోగాల్లోకి తీసుకోవాలని నిర్ణయించింది. వేసవికాలంలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖలను రాష్ట్ర మంత్రివర్గం ఆదేశించినట్టు పొంగులేటి వివరించారు. మీడియా సమావేశంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు.

ఎట్టకేలకు...

న్యూఢిల్లీ : 2019 నుంచి తన వద్ద కొనుగోలు చేసిన, నగదుగా మార్చుకున్న ఎన్నికల బాండ్ల సమాచారాన్ని ఎస్‌బీఐ మంగళవారం కేంద్ర ఎన్నికల సంఘానికి అందజేసింది. ఎస్‌బీఐ నుంచి సమాచారం అందిందని సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఎన్నికల కమిషన్ ధ్రువీకరించింది. ఎన్నికల బాండ్ల వివరాలు అందించేందుకు జూన్ 30వ తేదీ వరకూ గడువు ఇవ్వాలంటూ ఎస్‌బీఐ చేసిన అభ్యర్థనను సుప్రీంకోర్టు సోమవారం తోసిపుచ్చిన విషయం తెలిసిందే. ఆ సమాచారాన్ని మంగళవారం సాయంత్రానికి ఎన్నికల కమిషన్‌కు అందజేయాల్సిందేనని న్యాయస్థానం ఆదేశించింది. ఎస్‌బీఐ నుంచి అందిన వివరాలను ఈ నెల 15వ తేదీన వెబ్‌సైట్‌లో ప్రజలకు బహిర్గతం చేయాలని ఎన్నికల కమిషన్‌కు కూడా ఆదేశాలు జారీ చేసింది. కాగా తమకు అందిన సమాచారం 'ముడి' ఫార్మట్‌లో ఉన్నదని, దానిని గడువు లోగా అప్‌లోడ్ చేయడం సవాలుతో కూడుకున్న పనేనని ఎన్నికల కమిషన్ వర్గాలు తెలిపాయి. ఎన్నికల బాండ్ల పథకం రాజ్యాంగ విరుద్ధమని గత నెల 15వ తేదీన సుప్రీంకోర్టు తీర్పు చెప్పిన విషయం తెలిసిందే. ఎన్నికల బాండ్లకు సంబంధించిన వివరాలను ఈ నెల 6వ తేదీ లోగా ఈసీకి అందజేయాలని ఎస్‌బీఐని ఆదేశించింది.

గుట్టలో నన్నెవరూ అవమానించలేదు..: భట్టి

నవతెలంగాణ-హైదరాబాద్ బ్యూరో

యాదగిరి గుట్ట దేవాలయంలో తనకేదో అవమానం జరిగినట్టు సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నారనీ, అది అవాస్తవమని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. తాను పాదయాత్ర సమయంలోనూ యాదగిరిగుట్టలో లక్ష్మీనరసింహాస్వామి దర్శనం చేసుకున్నాననీ, తిరిగి అధికారంలోకి వచ్చి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొక్కు తీర్చుకోవడంలో భాగంగా తానే ఓ చిన్న పీట మీద కూర్చుని, అర్చకుల ఆశీర్వాదం తీసుకున్నానని తెలిపారు. దాన్ని సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేశారనీ, తనను ఎవరూ అవమానించలేదని స్పష్టం చేశారు. "ఉప ముఖ్యమంత్రిగా, విద్యుత్, ఆర్థిక, ప్రణాళికా శాఖల మంత్రిగా ఈ రాష్ట్ర నిర్ణయాలను శాసిస్తున్నాను. ఎవరికో తలవంచేవాడిని కాదు. ఆత్మగౌరవం లేని వాడిని అసలే కాదు" అని అన్నారు. బహుశా ఆ ఫోటో చూసి ఎవరైనా మానసికంగా బాధపడితే మనస్ఫూర్తిగా అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లు

పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే ఉద్యోగార్థుల కోసం రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్స్‌ను త్వరలో ఏర్పాటు చేస్తామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. తన పాదయాత్ర సందర్భంగా అనేకమంది పేదలు తమ పిల్లలకు చదువులు చెప్పించి, లక్షల రూపాయలు ఖర్చు పెట్టి హైదరాబాద్ వంటి చోట్ల పోటీ పరీక్షలకు శిక్షణ ఇప్పించడం తలకు మించిన ఆర్థికభారంగా మారుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారని చెప్పారు. దానికోసమే ప్రసిద్ధి చెందిన అధ్యాపకులతో ఆన్‌లైన్ ద్వారా బోధన ఇప్పించాలని, ఉద్యోగార్థులు హైదరాబాద్ రాకుండా ఎక్కడికక్కడే నాలెడ్జ్ సెంటర్లలో శిక్షణ తీసుకొనేలా ఏర్పాట్లు చేస్తామని తెలిపారు.

43 మందితో రెండో జాబితా

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

లోక్‌సభ ఎన్నికల బరిలో నిలిచే 43 మంది అభ్యర్థులతో కాంగ్రెస్ రెండో జాబితా విడుదల చేసింది. ఇందులో అసోం (12), గుజరాత్ (7), మధ్యప్రదేశ్ (10), రాజస్థాన్(10), ఉత్తరాఖండ్ (3), డమన్ అండ్ డయ్యూ (1) రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. ఈ జాబితాలో 10 జనరల్, 13 ఓబీసీ, 10 ఎస్సీ, 9 ఎస్టీ, 1 మైనార్టీ అభ్యర్థికి అవకాశం కల్పించారు. మంగళవారం ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత) కేసీ వేణుగోపాల్ రెండో జాబితాను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సోమవారం జరిగిన కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ(సిఈసి)లో మహారాష్ట్ర, గుజరాత్, అసోం, మధప్రదేశ్, రాజస్థాన్‌కు సంబంధించిన రాష్ట్రాల అభ్యర్థుల ఎంపికపై చర్చించి నిర్ణయం చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీది ప్రజల అజెండా అన్నారు. పేదల కోసం కాంగ్రెస్ లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేస్తుందని వివరించారు. పేదలు, యువకులు, సామాజిక న్యాయం కోసం పోరాడుతుందన్నారు. కర్నాటక, తెలంగాణలో ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నామని వివరించారు. తాము అధికారంలోకి వస్తే పేద ప్రజల ప్రయోజనాల కోసం పని చేస్తామని హామీ ఇచ్చారు.





ఏడాదిన్నరకు పైగా విరామానికి తెర పడనుంది. రోడ్డు ప్రమాదంలో ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడిన భారత స్టార్ క్రికెటర్ రిషబ్ పంత్ మళ్లీ మైదానంలో అడుగుపెట్టనున్నాడు. 14 నెలల కఠోర రిహాబిలిటేషన్ అనంతరం రిషబ్ పంత్ మ్యాచ్ ఫిట్‌నెస్ సాధించినట్టు బీసీసీఐ వెల్లడించింది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2024లో వికెట్ కీపర్, బ్యాటర్‌గా ఆడేందుకు ఫిట్‌నెస్ క్లియరెన్స్ ఇచ్చింది. మార్చి 23న ఢిల్లీ క్యాపిటల్స్, పంజాబ్ కింగ్స్ మ్యాచ్‌తో రిషబ్ పంత్ పునరాగమనం చేయనున్నాడు.

పంత్ వస్తున్నాడు

• మహ్మద్ షమి, ప్రసిద్ కృష్ణ అవుట్ • ఫిట్‌నెస్‌పై బీసీసీఐ ప్రకటన

నవతెలంగాణ-బెంగళూర్ :

భారత క్రికెట్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న రిషబ్ పంత్ రీ ఎంట్రీకి ముహూర్తం కుదిరింది. 2022, డిసెంబర్ 30న రూర్కీ సమీపంలో రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రిషబ్ పంత్.. ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడిన సంగతి తెలిసిందే. ప్రమాదంలో రిషబ్ పంత్ తీవ్రంగా గాయాల పాలవగా.. అతడికి అంతర్జాతీయ వైద్య నిపుణులు పలు శస్త్రచికిత్సలు చేశారు. అనంతరం బెంగళూర్‌లోని జాతీయ క్రికెట్ అకాడమీలో 14 నెలలు కఠోర రిహాబిలిటేషన్ పూర్తి చేసుకున్నాడు. రీ ఎంట్రీపై కన్నేసిన రిషబ్ పంత్ బెంగళూర్ శివారులోని ఆలూరు గ్రౌండ్స్‌లో ఎన్‌సీఏ ఫిజియోల సమక్షంలో మ్యాచ్ ప్రాక్టీస్ చేసిన సంగతి తెలిసిందే. రిషబ్ పంత్ ఫిట్‌నెస్ పురోగతి, మ్యాచ్ ప్రాక్టీస్ అనంతరం రానున్న ఐపీఎల్ 2024లో అతడు ఆడేందుకు సిద్ధంగా ఉన్నాడని ఎన్‌సీఏ నివేదిక ఇచ్చింది. దీంతో రిషబ్ పంత్ 2024 ఐపీఎల్‌కు అందుబాటులో ఉన్నాడని భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) మంగళవారం మెడికల్ అప్‌డేట్ ఇచ్చింది.

ఫిట్‌నెస్ సాధించాడు :

'2022 డిసెంబర్ 30న జరిగిన రోడ్డు ప్రమాదం నుంచి రిషబ్ పంత్ కోలుకున్నాడు. ఐపీఎల్ 2024లో ఆడేందుకు పంత్ మ్యాచ్ ఫిట్‌నెస్ సాధించాడు. వికెట్ కీపర్, బ్యాటర్‌గా రిషబ్ పంత్ రానున్న ఐపీఎల్‌లో ఆడవచ్చు' అని బీసీసీఐ ఓ ప్రకటనలో తెలిపింది. బీసీసీఐ ప్రకటనకు ముందే, బోర్డు కార్యదర్శి జై షా కీలక వ్యాఖ్యలు చేశారు. రిషబ్ పంత్ 2024 టీ20 ప్రపంచకప్‌లో ఆడితే భారత్‌కు బోనస్‌గా ఉంటుందని తెలిపాడు. 'రిషబ్ పంత్ ప్రాక్టీస్‌లో వికెట్ కీపింగ్‌తో పాటు బ్యాటింగ్ బాగా చేస్తున్నాడు. రానున్న టీ20 ప్రపంచకప్‌లో రిషబ్ పంత్ ఆడితే అది భారత్‌కు పెద్ద అనుకూలత అవుతుంది. భారత క్రికెట్‌కు రిషబ్ పంత్ విలువైన ఆటగాడు. వికెట్ కీపింగ్ చేయగలిగితే ప్రపంచకప్‌లో ఆడేందుకు మార్గం సుగమం అవుతుంది. ఐపీఎల్‌లో పంత్ ఏం చేస్తాడో చూద్దాం' అని జై షా అన్నాడు. ఇక రిషబ్ పంత్ బెంగళూర్‌లో కఠోర సాధన చేస్తున్నాడు. ఆలూరు గ్రౌండ్స్‌లో రిషబ్ పంత్ ఫిబ్రవరి నుంచి సుమారు 20 మ్యాచ్ అనుకరణ కసరత్తులు చేశాడు. ఎన్‌సీఏ నిపుణుల ఆధ్వర్యంలో 20 ఓవర్ల పాటు బ్యాటింగ్ చేశాడు. ఈ సమయంలో పంత్ ఎటువంటి అసౌకర్యానికి గురి కాలేదని ఎన్‌సీఏ ఫిజియోలు నివేదికలో పేర్కొన్నారు. అయితే, రిషబ్ పంత్ వికెట్ కీపింగ్ సాధన మార్చిలోనే మొదలైంది. ఐపీఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌కు రిషబ్ పంత్ సారథ్యం వహిస్తాడని ఆ ఫ్రాంచైజీ యజమాని పార్థ్ జిందాల్ ప్రకటించాడు. అయితే, ఐపీఎల్ ప్రథమార్థం మ్యాచుల్లో పంత్ స్పెషలిస్ట్ బ్యాటర్‌గా ఆడనున్నాడు. మ్యాచ్ సందర్భంగా రిషబ్ పంత్ ఫిట్‌నెస్‌పై ఓ అంచనాకు వచ్చిన తర్వాతే వికెట్ కీపింగ్ బాధ్యతలు తీసుకుంటాడని ఫ్రాంచైజీ స్పష్టం చేసింది.



ఆ ఇద్దరు అవుట్ :

భారత సీనియర్ పేసర్, 2023 ఐసీసీ ప్రపంచకప్ హీరో మహ్మద్ షమి, యువ పేసర్ ప్రసిద్ కృష్ణలు 2024 ఐపీఎల్‌కు దూరమయ్యారు. ఐపీఎల్ 2023లో మహ్మద్ షమి గుజరాత్ టైటాన్స్ తరఫున 23 వికెట్లు పడగొట్టాడు. టైటాన్స్ రన్నరప్‌గా నిలువగా షమి పర్పుల్ క్యాప్ అందుకున్నాడు. హార్దిక్ పాండ్య సేవలు ముంబయికి కోల్పోయిన టైటాన్స్‌కు మహ్మద్ షమి లేకపోవటం పెద్ద లోటు. రంజీ ట్రోఫీలో కర్ణాటక తరఫున ఆడుతూ గాయపడిన ప్రసిద్ కృష్ణ వరుసగా రెండో సీజన్‌కు రాజస్థాన్ రాయల్స్‌కు ఆడటం లేదు. ఈ ఇద్దరూ ఎప్పుడు అందుబాటులోకి వస్తారు, మ్యాచ్ ఫిట్‌నెస్ సాధిస్తారనే అంశాలపై బోర్డు స్పష్టత ఇవ్వలేదు.

ముషీర్ ఖాన్ సెంచరీ

- ముంబయి రెండో ఇన్నింగ్స్ 48/10
- విదర్భ లక్ష్యం 538, ప్రస్తుతం 10/0

రాణించిన శ్రేయస్, రహానె

ముంబయి రంజీ ట్రోఫీలో 42వ టైటిల్ లాంఛనం చేసుకుంది!. యువ బ్యాటర్ ముషీర్ ఖాన్ (136) సెంచరీతో చెలరేగగా.. కెప్టెన్ అజింక్య రహానె (73), శ్రేయస్ అయ్యర్ (95) అర్థ సెంచరీలు బాదారు. రెండో ఇన్నింగ్స్‌లో 418 పరుగుల భారీ స్కోరు సాధించిన ముంబయి.. విదర్భకు 538 పరుగుల రికార్డు లక్ష్యాన్ని నిర్దేశించింది. అద్భుతం ఏదైనా జరిగితే తప్ప ముంబయి 42వ సారి రంజీ విజేతగా నిలువటం ఖాయమే!.

నవతెలంగాణ-ముంబయి :



యువ ఆటగాడు, సర్ఫరాజ్ ఖాన్ సోదరుడు ముషీర్ ఖాన్ (136, 326 బంతుల్లో 10 ఫోర్లు) రంజీ ట్రోఫీ ఫైనల్లో సూపర్ సెంచరీ నమోదు చేశాడు. సీనియర్ ఆటగాళ్లు విఫలమైన తరుణంలో వరుస ఇన్నింగ్స్‌ల్లో నిలకడగా పరుగులు సాధించిన ముషీర్ ఖాన్.. టైటిల్ పోరులోనూ తడఖా చూపించాడు. విదర్భ బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొని 326 బంతుల్లో 10 బౌండరీలతో బాధ్యతాయుత శతకం సాధించాడు. కెప్టెన్ అజింక్య రహానె (73, 143 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్) వరుస వైఫల్యాల నుంచి బయటపడ్డాడు. అర్థ సెంచరీతో రాణించాడు. ముషీర్ ఖాన్‌తో కలిసి మూడో వికెట్‌కు 130 పరుగులు జోడించిన రహానె ముంబయిని భారీ స్కోరు దిశగా నడిపించాడు. రహానె నిష్క్రమించినా.. మరో సీనియర్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ (95, 111 బంతుల్లో 10 ఫోర్లు, 3 సిక్స్‌లు)తో కలిసి ముషీర్ ఖాన్ కీలక భాగస్వామ్యం నమోదు చేశాడు. అయ్యర్, ముషీర్ జోడీ నాల్గో వికెట్‌కు 168 పరుగులు జత చేసింది. ఈ జోడీ మెరుపులతో ముంబయి దాదాపుగా మ్యాచ్‌ను విదర్భ నుంచి లాగేసుకుంది. సెంచరీ ముంగిట అయ్యర్ నిష్క్రమించినా.. టెయిలెండర్లు విలువైన జరుగులు చేశారు. శామ్స్ ములాని (50, 85 బంతుల్లో 6 ఫోర్లు) అర్థ సెంచరీతో ధనాధన్ మోత మోగించాడు. 130.2 ఓవర్లలో 418 పరుగులకు ముంబయి రెండో ఇన్నింగ్స్‌లో ఆలౌటైంది. విదర్భకు 538 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. ఛేదనలో విదర్భ 10/0తో పోరాడుతుంది. ఓపెనర్లు అతర్వ (3), ధ్రువ్ (7) అజేయంగా ఆడుతున్నారు. మరో రెండు రోజుల ఆట మిగిలి ఉండగా విదర్భ విజయానికి 528 పరుగులు పరుగులు అవసరం కాగా.. ముంబయికి 10 వికెట్లు అవసరం. విదర్భ బౌలర్లలో హర్ష్ దూబె (5/144), యశ్ ఠాకూర్ (3/79) రాణించారు.

మెరిసిన మాస్టర్ బ్లాస్టర్ :

ముంబయి, విదర్భ రంజీ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్‌కు మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ హాజరయ్యారు. దేశవాళీ క్రికెట్‌లో ప్రతిష్టాత్మక టైటిల్ పోరు మూడో రోజు ఆటకు చూసేందుకు సచిన్ టెండూల్కర్ వాంఖడే



స్టేడియానికి వచ్చారు. మాజీ క్రికెటర్లు, ముంబయి క్రికెట్ అసోసియేషన్ ఆఫీస్ బేరర్లతో కలిసి ఆటను వీక్షించారు. 'ఫైనల్లో ముంబయి రెండో ఇన్నింగ్స్‌లో ఎంతో క్రమశిక్షణ, సహనం, పట్టుదలతో కూడిన ఆటతీరు కనబరిచింది. రహానె, ముషీర్ భాగస్వామ్యం ముంబయిని ముందజంలో నిలుపగా.. శ్రేయస్, ముషీర్ భాగస్వామ్యం మ్యాచ్‌ను ప్రత్యర్థి నుంచి లాగేసుకుంది. ముంబయి క్రికెట్ సంఘం స్నేహితులు, సహచర క్రికెటర్లతో కలిసి మ్యాచ్‌ను వీక్షించటం బాగుంది' అని సచిన్ టెండూల్కర్ 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు.

సంక్షిప్త స్కోరు వివరాలు :

ముంబయి తొలి ఇన్నింగ్స్ : 224/10
విదర్భ తొలి ఇన్నింగ్స్ : 105/10
ముంబయి రెండో ఇన్నింగ్స్ : 418/10
విదర్భ రెండో ఇన్నింగ్స్ : 10/0

జైస్వాల్‌కు ఐసీసీ అవార్డు

ప్లేయర్ ఆఫ్ ది మంత్ సొంతం



దుబాయ్ : భారత బ్యాటింగ్ యువ సంచలనం యశస్వి జైస్వాల్ ఐసీసీ అవార్డును సొంతం చేసుకున్నాడు. ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్‌లో రెండు ద్వి శతకాలు సహా 712 పరుగులు సాధించిన యశస్వి ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ (ఫిబ్రవరి)గా నిలిచాడు. ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన భారత బ్యాటర్‌గా నిలిచిన యశస్వి.. విశాఖపట్నం, రాజ్‌కోట్ టెస్టుల్లో ద్వి శతకాలు బాదాడు. 'ఐసీసీ అవార్డు దక్కటం ఆనందంగా ఉంది. భవిష్యత్‌లో మరిన్ని సాధిస్తానని ఆశిస్తున్నాను. ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్‌ను ఆస్వాదించాను. రాజ్‌కోట్‌లో ద్వి శతక సంబురాలు చేసుకున్నప్పుడు జీవితంలో ఉత్తమ క్షణాలను అనుభవించాను' అని యశస్వి జైస్వాల్ అన్నాడు. 22 ఏండ్ల వయసులోనే రెండు డబుల్ సెంచరీలు సాధించిన జాబితాలో సర్ డొనాల్డ్ బ్రాడ్‌మన్, వినోద్ కాంబ్లి సరసన నిలిపింది. న్యూజిలాండ్ ఆటగాడు కేన్ విలియమ్సన్, పథుమ్ నిశాంక (శ్రీలంక)లను వెనక్కి నెట్టి ఈ అవార్డును జైస్వాల్ గెల్చుకున్నాడు.

సింధు ముందంజ

• ఆల్ ఇంగ్లాండ్ చాంపియన్‌షిప్స్



బర్మింగ్‌హామ్ : భారత అగ్ర షట్లర్ పి.వి సింధు ఆల్ ఇంగ్లాండ్ చాంపియన్‌షిప్స్‌లో ముందంజ వేసింది. మహిళల సింగిల్స్‌లో రెండో రౌండ్లోకి ప్రవేశించింది. మంగళవారం జరిగిన తొలి రౌండ్ మ్యాచ్‌లో సింధుకు వాకోవర్ లభించింది. వరల్డ్ నం.26 లి యెవని (జర్మనీ) తొలి గేమ్‌ను 21-10తో నెగ్గిన తర్వాత లీ రేసు నుంచి తప్పుకుంది. రెండో రౌండ్లో దక్షిణ కొరియా స్టార్ అన్ సె యంగ్‌తో సింధు తలపడనుంది. ఆకర్షి కశ్యప్ 16-21, 11-21తో, హెచ్.ఎస్ ప్రణయ్ 21-14, 13-2, 13-21తో పరాజయం పాలయ్యారు.

జకోవిచ్‌కు చుక్కెదురు

• ఇండియన్ వెల్స్ మూడో రౌండ్లో ఓటమి



ఇండియన్ వెల్స్ : ఐదుసార్లు చాంపియన్, వరల్డ్ నం.1 నొవాక్ జకోవిచ్‌కు ఇండియన్ వెల్స్‌లో ఊహించని ఓటమి ఎదురైంది. 20 ఏండ్ల ఇటలీ కుర్రాడు, వరల్డ్ నం.123 లూకా నార్డి 2-1తో సెర్బియా యోధుడిపై అద్భుత విజయం సాధించాడు. రెండున్నర గంటల పాటు సాగిన మూడో రౌండ్ మ్యాచ్‌లో 6-4, 3-6, 6-3తో జకోవిచ్‌పై లూకా గెలుపొందాడు. 'ఈ రోజు వరకు నేను ఎవరో ప్రపంచానికి తెలియదు. అభిమానులు మ్యాచ్‌ను ఆస్వాదించారని అనుకుంటున్నాను. జకోవిచ్‌పై విజయంతో చెప్పలేనంత సంతోషంగా ఉన్నాను. వరల్డ్ నం.1 జకోవిచ్‌ను ఓడించటం నిజంగా ఓ అద్భుతం. నేను ఏమాత్రం ఊహించని విజయం' అని లూకా నార్డి అన్నాడు.



స్ఫూర్తి నింపే తురుమై వచ్చేయ్ పాట

చైతన్య రావు, భూమి శెట్టి జంటగా నటించిన చిత్రం 'షరతులు వర్తిస్తాయి'.
కుమారస్వామి(అక్షర) దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని స్టార్ లైట్ స్టూడియోస్ బ్యానర్‌పై నాగార్జున సామల, శ్రీష్ కుమార్ గుండా, డాక్టర్ కృష్ణకాంత్ చిత్తజల్లు నిర్మించారు.
ఈ సినిమా ఈ నెల 15న థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. తాజాగా ఈ సినిమా నుంచి 'తురుమై వచ్చేయ్..' లిరికల్ సాంగ్‌ను బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేతుల మీదుగా రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,'ఈ సినిమా పోస్టర్స్, సాంగ్స్ చూపించారు. కంటెంట్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంది. కరీంనగర్ నేపథ్యంగా సినిమా చేయడం సంతోషకరం. తెలంగాణ నేపథ్యంగా మరిన్ని సినిమాలు రావాలని ఆశిస్తున్నా. 'తురమై వచ్చేయ్..' పాట రిలీజ్ చేశాను. ఈ పాట వినగానే నచ్చేలా ఉంది. ఈ సినిమా హిట్ కావాలని కోరుకుంటున్నా' అని తెలిపారు.
'ఈ పాటకు సినిమాలో మంచి ఇంపార్టెన్స్ ఉంటుంది. సమస్యను ఎదిరించే క్రమంలో హీరో ఎలాంటి తెగువ చూపించాడు అనేది ఈ పాటలో ఇన్‌స్పైరింగ్‌గా తెరకెక్కించారు' అని హీరో చైతన్య రావ్ చెప్పారు.
దర్శకుడు కుమార స్వామి మాట్లాడుతూ, 'సమస్యలకు భయపడకుండా ఎదిరించి నిలవాలనే స్ఫూర్తిని అందించేలా ఈ పాటను రూపొందించాం. మా సినిమాలో ఈ సాంగ్ ప్రత్యేక ఆకర్షణ అవుతుంది' అని తెలిపారు.
'తురుమై వచ్చేయ్..' పాటకు పసునూరి రవీందర్ లిరిక్స్ అందించగా..అరుణ్ చిలువేరు మ్యూజిక్ కంపోజ్ చేశారు. ఎంఎల్‌ఆర్ కార్తికేయన్ పాడారు. 'తురుమై వచ్చేయ్, మెరుపే తెచ్చేయ్, తొడగొట్టి దమ్ము చూపి దుమ్ములేపెసేయ్, పదునే పెట్టేయ్, కథరే చూపెయ్, బరిదూకి ధూమ్ తడాఖా ఆట కట్టించెయ్, జనమంతా ఆదరిస్తే, ఏలేటి ఆ గద్దె నీ విద్దె కాదా, పవరుంటె ఎవ్వరైనా తలొంచి నీ చెంత గులాము కారా..'అంటూ నిరాశ నిండిన వారిలో స్ఫూర్తినింపేలా సాగుతుందీ పాట అని చిత్ర బృందం తెలిపింది.

గామికి సర్వత్రా అద్భుతమైన ప్రశంసలు

విశ్వక్ సేన్ నటించిన చిత్రం 'గామి'. విద్యాధర్ కాగిత దర్శకత్వంలో కార్తీక్ కుల్ట్ క్రియేషన్స్‌పై కార్తీక్ శబరీష్ నిర్మించిన ఈ చిత్రంలో చాందినీ చౌదరి కథానాయిక. ఈ సినిమాకు క్రౌడ్ ఫండ్ చేశారు. వి సెల్యులాయిడ్ సమర్పణలో ఈనెల 8న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులని అద్భుతంగా అలరించి, విమర్శకుల ప్రశంసలని అందులోని ఘన విజయాన్ని సాధించింది. 'గామి' ప్రస్తుతం అద్భుతమైన కలెక్షన్స్‌తో అన్ని చోట్లా సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతున్న నేపథ్యంలో నిర్మాత కార్తీక్ శబరీష్ మీడియాతో ముచ్చటించారు.



కార్తీక్ శబరీష్

■ మా లాంటి కొత్త వారికి సినిమా చేసిన తర్వాత అది విడుదల చేయడమే పెద్ద విజయం లాంటింది. 'గామి'కి అన్ని చోట్లా నుంచి అద్భుతమైన ప్రశంసలు దక్కడం చాలా బలాన్ని ఇచ్చింది. సినిమా విజయం సాధించడంతో ప్రశంసలు దక్కడం మరిన్ని మంచి చిత్రాలు చేయగలమనే నమ్మకాన్ని ఇచ్చింది. ఈ సందర్భంగా ప్రేక్షకులందరికీ ధన్యవాదాలు.

■ నేను తమాడ మీడియంలో షో ప్రొడ్యుసర్‌గా షార్ట్ ఫిలిమ్స్‌కి పని చేసేవాడిని. అక్కడ చాలా మంది ఎన్‌ఆర్‌ఐ లు తమ పేరు చూసుకోవాలనే ఇష్టంతో షార్ట్ ఫిల్మ్‌ని నిర్మించేవారు. ఇలాంటి వారందరిని ఒక్క చోటికి చేర్చి ఒక సినిమా తీస్తే బావుటుందనే ఆలోచన వచ్చింది. 'మను' అలా చేసిన చిత్రమే. గామి చిత్రానికి కూడ అదే స్ఫూర్తి. అంతకుముందు దర్శకుడు విద్యాధర్‌తో షార్ట్ ఫిలిమ్స్ చేశా. తనతో మంచి అనుబంధం ఉంది. అందుకే ఈ సినిమా తీశాం.

■ గేమ్ ఆఫ్ థ్రోన్స్‌కి పని చేసిన వీఎఫ్ఎక్స్ టీంతో గామికి వర్క్ చేశారు. దర్శకుడు విద్యాధర్ ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నాడు. గామిలో చాలా వీఎఫ్ఎక్స్ వర్క్ ఉంది. దాన్ని వీలైనంత వరకూ మన పరిధిలో ఎలా చేయగలమని ఆలోచించాం. ప్రత్యేకంగా సింహం సీక్వెన్స్‌ని వారితో చేయించుకొని దానికి అదనంగా వాడాల్సిన హంగులని మన టీంతో చేయించుకునేలా ప్లాన్ చేసుకున్నాం. దాని కారణంగా దాదాపు వారి ఇచ్చిన కొటేషన్ కి 40శాతం తగ్గించగలిగాం.

■ ప్రస్తుతం చిరంజీవి 'విశ్వంభర' చిత్రానికి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా పని చేస్తున్నాను. అది పూర్తి అయిన తర్వాత కొత్త సినిమా గురించి ఆలోచిస్తాను.

నవచిత్రం

సరికొత్త పాయింట్‌తో శివం భజే



అశ్విన్ బాబు, దిగంగనా సూర్యవంశీ

అశ్విన్ బాబు హీరోగా మహేశ్వర్ రెడ్డి మూలి నిర్మాణంలో తెరకెక్కుతున్న చిత్ర టైటిల్‌ను మేకర్స్ సోమవారం ప్రకటించారు. గంగా ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రొడక్షన్ నెం.1 గా అప్సర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి 'శివం భజే' అని టైటిల్ పెట్టడం ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షించింది. బాలీవుడ్ నటుడు అర్బాజ్ ఖాన్ ముఖ్య పాత్ర పోషిస్తున్న ఈ చిత్రంలో దిగంగనా సూర్యవంశీ కథానాయికగా నటిస్తున్నారు.
ఈ సందర్భంగా చిత్ర నిర్మాత మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, 'కొత్త కథ, కథనాలతో రూపొందుతున్న న్యూ ఏజ్ సినిమా ఇది. కామెడీ, డ్రామా, యాక్షన్ థ్రిల్స్ తో ఆద్యంతం ఉత్కంఠ భరితంగా ఉంటుంది. బాలీవుడ్ నటుడు అర్బాజ్ ఖాన్, తమిళ విలన్ సాయి ధీనా, హైపర్ ఆది ఈ చిత్రంలో ప్రధాన పాత్రలు పోషించారు. ఇప్పటికే 80% చిత్రీకరణ పూర్తి చేసుకుని భారీ రిలీజ్‌కి సిద్ధమవుతున్నాం' అని తెలిపారు. 'మా కథకి సరిగ్గా సరిపోయే టైటిల్ 'శివం భజే' దొరకడం చాలా సంతోషంగా ఉంది' అని దర్శకుడు అప్సర్ అన్నారు.

ఆ జయంలా పెద్ద హిట్ ఖాయం



సత్య మేరుగు, దీపిక

స్రవంతి సినిమా పతాకంపై కంటూరు రవికుమార్ చౌదరి నిర్మాతగా, జి. కిరణ్‌కుమార్ దర్శకత్వంలో సత్య మేరుగు, దీపిక జంటగా రూపొందిస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'జయం'.
ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ పోస్టర్‌లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించింది. ఫిల్మ్ ఛాంబర్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి నిర్మాతల మండలి సెక్రటరీ ప్రసన్నకుమార్, పీపుల్స్ మీడియా ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ శ్రీధర్, నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణలు ముఖ్య అతిథిలుగా హాజరై ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత రవికుమార్ చౌదరి మాట్లాడుతూ,'ఈ కార్యక్రమానికి వచ్చిన అతిథులకు థ్యాంక్స్. దర్శకుడు ఈ కథ చెప్పినప్పుడు ఆ 'జయం'లాగే ఈ 'జయం' కూడా అంతే సక్సెస్ అవుతుందనిపించింది. మంచి విజన్ ఉన్న దర్శకుడు కిరణ్‌కుమార్. నేను ఇప్పటికే 4 సినిమాలను నిర్మించాను. వాటి ద్వారా 10 మంది హీరోలను పరిచయం చేశాను. ఈ సినిమా అందరికీ పేరు తెచ్చిపెడుతుందనే నమ్మకం ఉంది' అని అన్నారు.
'మంచి కథకు మంచి నటులు, టెక్నీషియన్స్ దొరికారు. టైటిల్ ఎంత బాగుంటుందో.. సినిమా కూడా అంతే బాగుంటుంది. మంచి లవ్, యాక్షన్‌ని వినోదంతో మిక్స్ చేశాం. అందరికీ నచ్చే సినిమా అవుతుంది' అని దర్శకుడు కిరణ్‌కుమార్ చెప్పారు. 'నిర్మాత రవికుమార్ చౌదరి ఇంతకు ముందే 4 సినిమాలు తీసి ఉండటంతో ఆయనకు మంచి అనుభవం ఉందని భావిస్తున్నాను. 'జయం' అనే టైటిల్ ఈ సినిమాకు మంచి ప్లస్ పాయింట్ అవుతుంది. తప్పకుండా ప్రేక్షకుల మన్ననలు పొందుతుంది' అని తుమ్మలపల్లి రామసత్యనారాయణ చెప్పారు.
పీపుల్స్‌మీడియా ఎగ్జిక్యూటివ్ నిర్మాత శ్రీధర్ మాట్లాడుతూ,'నిర్మాత చౌదరితో నాకు ముందు నుంచీ పరిచయం ఉంది. మంచి అభిరుచిగల నిర్మాత. ఈ సినిమాకు మంచి కాస్టింగ్, టెక్నీషియన్స్‌ను ఎంచుకున్నారు. తేజ జయం చిత్రం లాగే ఈ జయం కూడా అద్భుత విజయం సాధించాలని కోరుకుంటున్నా. నాకు చేతనైన సాయం చేస్తాను' అని తెలిపారు.
'స్రవంతి బ్యానర్ ద్వారా రవికిషోర్ చాలాపెద్ద ప్రొడ్యూసర్‌గా ఎదిగారు. ఇప్పుడు ఈ స్రవంతి సినిమా ద్వారా ఈ చిత్ర నిర్మాత రవికుమార్ చౌదరి కూడా పెద్ద నిర్మాతగా ఎదగాలని కోరుకుంటున్నా. గ గతంలో తేజ చేసిన జయం ద్వారా ఎంతోమందికి లైఫ్ వచ్చింది. ఈ సినిమాతో కూడా కొందరు కొత్త వారికి లైఫ్ వస్తుందని ఆశిస్తున్నా. చిన్న సినిమాలకు మా ప్రోత్సాహం ఎప్పుడూ ఉంటుంది' అని నిర్మాతల మండలి సెక్రటరీ ప్రసన్నకుమార్ చెప్పారు.

ఇది శంకర్ జైకిషన్‌కి ఘన నివాళి



ఇటీవలే ఫిలిం నగర్‌లోని ఎఫ్‌ఎన్‌సిసి క్లబ్‌లో ఆల్ ఇండియన్ బ్రిడ్జి 12వ టోర్నమెంట్ సందర్భంగా శంకర్ జైకిషన్ మధుర గీతాలను తలచుకుంటూ ఓ కార్యక్రమం ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎఫ్ ఎన్ సి సి ప్రెసిడెంట్ జి. ఆదిశేషగిరిరావు, వైస్ ప్రెసిడెంట్ తుమ్మల రంగారావు, సెక్రటరీ ముళ్ళపూడి మోహన్, జాయింట్ సెక్రెటరీ వి.వి.ఎస్. ఎస్. పెద్దిరాజు, ట్రెజరర్ బి.రాజశేఖర్ రెడ్డి, మెంబర్స్ కాజా సూర్యనారాయణ, బాలరాజు, ఏడిద సతీష్ (రాజా), వరప్రసాద రావు, సామా ఇంద్రపాల్ రెడ్డి, ఫార్మర్ ప్రెసిడెంట్ డాక్టర్ కే. ఎల్.నారాయణ, డైరెక్టర్ బి. గోపాల్, కల్చరల్ కమిటీ చైర్మన్ తమ్మిరెడ్డి భరద్వాజ్, శంకర్ జైకిషన్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఇంటర్నేషనల్ ఆర్గనైజర్ లక్ష్మి , లక్ష్మి నారాయణ, గురువారెడ్డి తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా తమ్మిరెడ్డి భరద్వాజ్ మాట్లాడుతూ, 'ఈ ఫంక్షన్ ఏర్పాటు చేసిన లక్ష్మికి, గురువా రెడ్డికి, మురళికి ధన్యవాదాలు. ఈ చల్లని సాయంత్రం మంచి మ్యూజిక్‌తో ఆహ్లాదకరంగా జరిగింది' అని అన్నారు.
శంకర్ జైకిషన్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఇంటర్నేషనల్ ఆర్గనైజర్ లక్ష్మి మాట్లాడుతూ, 'శంకర్ జైకిషన్ అభిమాన సంఘం 2014లో స్థాపించడం జరిగింది. కారణం నేటి సినిమా పాటలలో మెలోడీ పాటలు తగ్గిపోయాయి. పాత రోజుల్లో పాటలు ఎంత మధురంగా ఉండేవో నేటి యువతకి తెలిసేలా చేయాలి. గోల్డెన్ ఎరాలో అన్ని పాటలు బావుండేవి, అందరూ బాగా చేసే వారు. వారిలో ఒకరైన శంకర్ జైకిషన్ పేరు పెట్టుకున్నాము. ఈ ఆర్గనైజేషన్ ద్వారా ప్రజలకు వైద్య సాయం చేయడం లాంటి ఎన్నో సేవ కార్యక్రమాలు చేస్తున్నాం. భారత దేశంలో ఓ యుద్ధ సమయంలో ఇందిరా గాంధీ ఫండ్స్ అడిగినప్పుడు మొదటిగా శంకర్ జైకిషన్ ముందుకు వచ్చారు. అందుకే ఆయన అంటే మాకు అభిమానం. అదేవిధంగా ఎంతోమందికి ఆపరేషన్ల కోసం సహాయం చేశారు. అదే బాటలో మేము గతంలో కొంతమందికి సహాయం చేశాం. ఈ సంవత్సరం ఈశ్వర్ చంద్ర హాస్పిటల్స్ ద్వారా ప్లాస్టిక్ సర్జరీస్ ఆపరేషన్‌కి సహాయం చేయాలనుకుంటున్నాం. ఒకపక్క మంచి మెలోడీ సాంగ్స్ అందిస్తూనే శంకర్ జై కిషన్ కష్టాల్లో ఉన్నవారికి పేదలకు చేసిన సహాయాన్ని కొనియాడారు' అని అన్నారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar. TELTEL/2014/59462.

బిజినెస్

శాఖహారం ప్రియం

- ప్లేట్ భోజనం 7% భారం
- పప్పులు, టమాట ధరల ఎఫెక్ట్
- క్రిసిల్ రిపోర్ట్




న్యూఢిల్లీ : శాఖహారం వ్యయం పెరిగిపోయింది. ప్రస్తుత ఏడాది ఫిబ్రవరిలో కుటుంబాల శాఖహారం ప్లేట్ వ్యయం 7 శాతం పెరిగిందని క్రిసిల్ ఓ రిపోర్ట్‌లో తెలిపింది. మరోవైపు చికెన్ ధరలు తగ్గడంతో చికెన్ ప్లేట్ వ్యయంలో 9 శాతం తగ్గుదల చోటు చేసుకుందని వెల్లడించింది. ముఖ్యంగా గడిచిన నెలలో పప్పులు, టమాటా, ఉల్లి ధరలు భారీగా పెరగడంతో శాఖహారం భోజనం ప్రియమయ్యిందని రేటింగ్ ఏజెన్సీ క్రిసిల్ విశ్లేషించింది. ఉత్తర, దక్షిణ, తూర్పు, పశ్చిమ ప్రాంతాల్లోని అహారోత్పత్తుల ధరలను విశ్లేషించి భోజనం ప్లేట్ వ్యయాన్ని లెక్కగడుతుంది. ఇది సగటు ప్రజల ఖర్చుల్లో మార్పులను సూచిస్తుంది. ఇందులో ప్రధానంగా తృణ ధాన్యాలు, పప్పులు, కూరగాయలు, మసాలలు, వంట నూనె, గ్యాస్ ధరలను పరిగణలోకి తీసుకుంటుంది. మాంసహారంలో పప్పులకు బదులు బాయిలర్ చికెన్ ధరలను తీసుకుంటుంది.ఏడాదికేడాదితో పోల్చితే గడిచిన నెలలో ఉల్లి, టమాట ధరల్లో వరుసగా 29 శాతం, 38 శాతం పెరుగుదల చోటు చేసుకుంది. శాఖహార ప్లేట్ భోజనంలో 12 శాతం వాటా వీటిదే. ఏడాదికేడాదితో పోల్చితే పప్పుల ధరలు 14 శాతం ఎగిశాయి. శాఖహార భోజనంలో పప్పుల వాటా ఇది వరకు 9 శాతంగా ఉంటే.. ఇప్పుడు 20 శాతానికి చేరింది. పప్పులు, ఉల్లి, టమాటా ధరల పెరుగుదల అనేక కుటుంబాల ఆదాయాలను దెబ్బతీస్తున్నాయి. హెచ్చు ధరలు ప్రజల జేబులకు చిల్లులు పెట్టడంతో పొదుపు శక్తి తగ్గుతోంది.

5.09 శాతంగా రిటైల్ ద్రవ్యోల్బణం..

ప్రస్తుత ఏడాది ఫిబ్రవరిలో రిటైల్ ద్రవ్యోల్బణం సూచీ (సిపిఐ) 5.09 శాతంగా చోటు చేసుకుందని మంగళవారం కేంద్ర గణాంకాల శాఖ వెల్లడించింది. ఇంతక్రితం నెలలో ఇది 5.09 శాతంగా ఉంది. ఫిబ్రవరిలోనూ ఆహార ద్రవ్యోల్బణం 8.30 శాతం నుంచి 8.66 శాతానికి పెరిగింది. గ్రామీణ ద్రవ్యోల్బణం యధాతథంగా 5.34 శాతంగా చోటు చేసుకుంది. పట్టణ ద్రవ్యోల్బణం 4.92 నుంచి 4.78 శాతానికి తగ్గింది. కూరగాయల ధరలు 27.03 శాతం నుంచి 30.25 శాతానికి ఎగిశాయి.

చిన్న సూచీల విలవిల



ముంబయి : చిన్న, మధ్యస్థాయి కంపెనీల షేర్ల ధరలు బుడగల్లా పెరుగుతున్నాయని.. అప్రమత్తంగా ఉండాలని సెబీ ఛైర్‌పర్సన్ మాధబి పురి బచ్ పేర్కొనడంతో స్మాల్, మిడ్‌క్యాప్ స్టాక్స్ తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. మంగళవారం బిఎస్ఇలో మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు వరుసగా 1.31 శాతం, 2.11 శాతం చొప్పున నష్టపోయాయి. మార్చిలో ఇప్పటి వరకు స్మాల్ క్యాప్ సూచీ ఏకంగా 5 శాతం ప్రతికూలతను ఎదుర్కొంది. చిన్న, మధ్య స్థాయి కంపెనీ (ఎస్ఎంఈ)ల విభాగంలో ధరల్లో అవకతవకలు సంకేతాలు కనిపిస్తున్నాయనీ బచ్ సోమవారం హెచ్చరించారు. నష్టభయం అధికంగా ఉండే ఈ విభాగంలో పెట్టుబడులు పెట్టే ముందు మదుపర్లు అత్యంత అప్రమత్తతతో వ్యవహరించాలని సూచించారు. దీంతో ఆ రంగం సూచీలపై ఒత్తిడి నెలకొంది. కాగా బిఎస్ఇ సెన్సెక్స్ 165 పాయింట్ల లాభంతో 73,668కి చేరింది. ఇంట్రాడేలో 73,342 - 74,4004 మధ్య కదలాడింది. నిఫ్టీ 3 పాయింట్ల లాభంతో 22,334 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30లో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, టిసిఎస్, మారుతీ సుజుకీ, ఇన్ఫోసిస్, రిలయన్స్ షేర్లు అధికంగా లాభపడగా.. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జెఎస్‌డబ్ల్యు స్టీల్, ఐటిసి, టాటా మోటార్స్, నెస్లే ఇండియా షేర్లు అధికంగా నష్టపోయిన వాటిలో ముందు వరసలో ఉన్నాయి.

హెలియోస్ ఎంఎఫ్ నుంచి కొత్త ఫండ్

- బ్యాలెన్స్డ్ అడ్వాంటేజ్ ఫండ్ ఆవిష్కరణ



హైదరాబాద్ : హెలియోస్ మ్యూచువల్ ఫండ్ కొత్తగా హెలియోస్ బ్యాలెన్స్డ్ అడ్వాంటేజ్ ఫండ్ (బిఎఎఫ్)ను ఆవిష్కరించింది. ఈ కొత్త ఎన్ఎఫ్ఒ మార్చి 11న తెరువబడిందని.. 20న మూసివేయనున్నామని.. మార్చి 28 తర్వాత తిరిగి మళ్లీ అందుబాటులోకి వస్తుందని హెలియోస్ ఎంఎఫ్ సిఇఒ దిన్‌షా ఇరానీ అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఇది తమకు రెండో ఎన్ఎఫ్ఒ అని తెలిపారు. ఈ నిధులను ఈక్విటీ మార్కెట్లు సహా రుణ, డెరివేటివ్స్, మనీ మార్కెట్ ఇన్‌స్ట్రుమెంట్స్‌లో పెట్టుబడులుగా పెట్టనున్నామన్నారు. కొత్త బిఎఎఫ్‌లో కనీసం రూ.5వేల నుంచి పెట్టుబడిగా పెట్టొచ్చన్నారు. నెల వారిగా అయితే ప్రతీ నెల కనీసం రూ.1,000 చొప్పున.. ఆ పైన ఎన్ని రెట్ల పెట్టుబడి అయినా పెట్టొచ్చని తెలిపారు. కనీసం 12 మాసాల వాయిదాలను చెల్లించాల్సి ఉంటుంది. 2024 జనవరి నాటికి హైదరాబాద్‌లో తమ ఎయుఎం రూ.5,348 కోట్లుగా ఉందన్నారు. ఇటీవల బడ్జెట్ సమావేశాలు, ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సాధారణంగానే మార్కెట్లు, ఎంఎఫ్ విభాగం కొంత స్తబ్దుగానే ఉండొచ్చని దిన్షా పేర్కొన్నారు. త్వరలో బ్యాంకింగ్, ఫైనాన్సియల్ ఫండ్‌ను ఆవిష్కరించే యోచనలో ఉన్నామన్నారు. ఈ సమావేశంలో హెలియోస్ డిప్యూటీ వైస్ ప్రెసిడెంట్ - సేల్స్ అండ్ డిస్ట్రిబ్యూషన్ జగదీష్ ప్రగాడ పాల్గొన్నారు.

వ్యాపారాలకు డిజిటలైజేషన్ కీలకం

- గోడాడి సర్వేలో మహిళా ఔత్సాహికవేత్తలు

న్యూఢిల్లీ : తమ వ్యాపార విజయానికి డిజిటలైజేషన్ కీలకమని 90 శాతం మహిళా ఔత్సాహికవేత్తలు పేర్కొన్నట్లు గోడాడి తెలిపింది. డిజిటలైజేషన్‌తోనే సరైన అవకాశాలు పొందగలరని తమ గోడాడి 2024 గ్లోబల్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌లో వెల్లడయ్యిందని పేర్కొంది. 51 శాతం మహిళా వ్యవస్థాపకులు మిలీనియల్స్ డైనమిక్, ఫార్వర్డ్ థింకింగ్ స్వభావాన్ని కలిగి ఉన్నారని తెలిపింది. విస్తరిస్తున్న మార్కెట్‌ను చేరడానికి కొత్త మార్గాలను ఎంచుకోవాలని, భవిష్యత్తు వ్యాపారాల్లో ఎఐ కీలక పాత్ర పోశించనుందని మహిళ వ్యాపారవేత్తలు భావిస్తున్నారని పేర్కొన్నారు.

మిడ్‌క్యాప్ ఫండ్‌తో రూ.8,490 కోట్ల ఎయుఎం

- మోతీలాల్ ఓస్వాల్ వెల్లడి

ముంబయి : మోతీలాల్ ఓస్వాల్ మిడ్‌క్యాప్ ఫండ్ 10 ఏళ్లను పూర్తి చేసుకుందని తెలిపింది. తమ ఎఎంసి ఫండ్ దాదాపు రూ.8,490 కోట్ల ఎయుఎంను చేరిందని వెల్లడించింది. 2024 జనవరి 31 నాటికి 2,126 ప్రత్యేక పిన్ కోడ్‌లో 5.3 లక్షల మంది రిటైల్ పెట్టుబడిదారులు తమతో భాగస్వామ్యం అయ్యారని తెలిపింది. ఇందులో టాప్ రాష్ట్రాల్లో అంధప్రదేశ్ కూడా ఒక్కటని పేర్కొంది. స్థిరమైన వృద్ధిని సాధించామని మోతీలాల్ ఓస్వాల్ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ అఖిల్ చతుర్వేది తెలిపారు. మిడ్‌క్యాప్ ఒక కేటగిరీగా 2004 నుండి మెరుగైన పనితీరును కనబరుస్తోందని ఫండ్ మేనేజర్ నికేత్ షా పేర్కొన్నారు.

గచ్చిబౌలిలో హెయిర్ ఒరిజినల్స్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ఏర్పాటు

హైదరాబాద్ : నేచురల్ హెయిర్ ఎక్స్‌టెన్షన్స్, విగ్స్ బ్రాండ్ హెయిర్ ఒరిజినల్స్ హైదరాబాద్‌లోని హైటెక్ సిటీలో త్వరలోనే అతిపెద్ద ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది. 2500 చదరపు అడుగుల విస్తీర్ణంలోని ఈ ఫ్లాగ్‌షిప్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేయడంతో తమ డి2సి బ్రాండ్ తమ మార్కెట్ ఉనికిని పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపింది. దీంతో రూ.3 కోట్ల ఆదాయన్ని అంచనా వేస్తున్నట్లు హెయిర్ ఒరిజినల్స్ సిఇఒ జితేంద్ర శర్మ పేర్కొన్నారు.

ఇది ట్రైలర్ మాత్రమే...ఇంకా చాలాదూరం వెళ్ళాలి

- రైల్వే ప్రాజెక్టుల శంకుస్థాపనలో ప్రధాని మోడీ




నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

'ఈ పదేండ్ల పాలన ట్రైలర్ మాత్రమే. నేను ఇంకా చాలా దూరం వెళ్లాలి' అని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. మంగళవారంనాడాయన రూ.1 లక్షా 6వేల కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులకు శంఖుస్థాపన, జాతికి అంకితం చేసే పనులను అహ్మదాబాద్ నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ - విశాఖపట్నం వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌కు జెండా ఊపారు. కేంద్ర రైల్వే కమ్యూనికేషన్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖల మంత్రి అశ్వినీవైష్ణవ్ కూడా పాల్గొన్నారు. రాష్ట్రం నుంచి ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి కూడా వర్చువల్‌గా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో నిర్వహించిన వర్చువల్ కార్యక్రమంలో కేంద్ర మంత్రి జీ కిషన్‌రెడ్డి, దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్, సికింద్రాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ భరతేష్ కుమార్ జైన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ శ్రీలంక, మొజాంబిక్, సెనెగల్, మయన్మార్, సూడాన్ వంటి దేశాలకు మేడ్ ఇన్ ఇండియా లోకోమోటివ్‌లు, కోచ్‌లు ఎగుమతి అవుతున్నాయని తెలిపారు. మేడ్ ఇన్ ఇండియా సెమీ హైస్పీడ్ రైళ్లకు డిమాండ్ పెరగడం వల్ల ఇలాంటి కర్మాగారాలు ఆవిర్భవిస్తూ, రైల్వేల పునరుద్ధరణ, కొత్త పెట్టుబడులు, కొత్త ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నాయని అన్నారు. పదేండ్ల క్రితం కంటే రైల్వేల అభివృద్ధి మరింత వేగవంతం అయ్యిందనీ, ప్రతిపక్షాలు దీన్ని సహించలేకపోతున్నాయని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 2014 నుంచి సాధారణ బడ్జెట్‌లో రైల్వే బడ్జెట్‌లో కలిపేయడం వల్ల రైల్వేల అభివృద్ధికి ఎక్కువ వనరులు అందించడం సాధ్యమైందని తెలిపారు. రైల్వే కారిడార్లను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందనీ, ఆ దిశగా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు.

స్వీడిష్ పార్లమెంట్ వద్ద బైటాయించిన వాతావరణ కార్యకర్తలు

స్టాక్‌హోం : ముదురుతున్న వాతావరణ సంక్షోభం నేపథ్యంలో చేపట్టాల్సిన మార్పులకు సంబంధించి సత్వరమే చర్యలు చేపట్టాలని కోరుతూ స్వీడిష్ వాతావరణ కార్యకర్త గ్రెటా థన్‌బెర్గ్‌తో సహా పలువురు కార్యకర్తలు స్వీడిష్ పార్లమెంట్ వద్ద సోమవారం బైటాయించారు. ప్రత్యేకంగా ఒక సంస్థకు చెందిన వారుగా కన్నా యువతే ప్రధానంగా ఈ ఆందోళనలో పాల్గొన్నారు. స్టాక్‌హోంలోని ప్రభుత్వ భవనాల సముదాయం ప్రధాన ప్రవేశమార్గం వెలుపల వారు కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. రాజకీయ నేతలు లోపలకు వెళ్ళి తమ విధులు నిర్వర్తించనీయకుండా అడ్డుకున్నారు. వేడెక్కుతున్న భూగోళం, మానవాళికి ముప్పుగా పరిణమిస్తున్న వాతావరణ మార్పులు వేటినీ కూడా స్వీడిష్ ప్రభుత్వం అత్యవసర పరిస్థితిగా చూడడం లేదని 21ఏండ్ల వాతావరణ కార్యకర్త గ్రెటా థన్‌బెర్గ్ విమర్శించారు. వాతావరణ సంక్షోభాన్ని పూర్తిగా విస్మరిస్తోందన్నారు. తాము చాలా చేస్తున్నామని, సరైన దిశలోనే ముందుకు సాగుతున్నామని పైకి కనిపించేలా చేస్తూ లోపల మాత్రం పూర్తిగా అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. పైగా వాతావరణ ప్రయోజనాల గురించి తప్పుడు ప్రకటనలు చేస్తోందని ప్రభుత్వాన్ని విమర్శించారు. మొత్తంగా పర్యావరణ నేతగా తమని తాము చెప్పుకుంటూ అలాగే చూపించుకోవడానికి ప్రభుత్వం బాగా ప్రయత్నాలు చేస్తోందని థన్‌బెర్గ్ విమర్శించారు.

మన సగటు తలసరి కాలుష్య ఉద్గారాలను పరిగణనలోకి తీసుకుంటే మొత్తంగా పరిస్థితి అర్ధమవుతుందన్నారు. ఇప్పటికే ఒప్పందం కుదిరిన పర్యావరణ లక్ష్యాలను సాధించేందుకు ఏ విధానాలతో ముందుకు సాగాలన్నదానిపై స్వీడిష్ ప్రభుత్వ ప్రణాళికలపై ఇటీవలి కాలంలో తీవ్ర విమర్శలు ఎదురయ్యాయి.

సనాతన ధర్మం వ్యాఖ్యల కేసు

- ఉదయనిధి స్టాలిన్‌కు బీహార్ కోర్టు సమన్లు



పాట్నా : సనాతన ధర్మం వ్యాఖ్యల కేసులో తమిళనాడు క్రీడా మంత్రి, డీఎంకే నాయకుడు ఉదయనిధి స్టాలిన్‌కు బీహార్‌లోని ఒక కోర్టు సమన్లు జారీ చేసింది. హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉదయనిధి వ్యాఖ్యలు ఉన్నాయని న్యాయవాది ధర్మేంధర్ పాండే వేసిన పిటీషన్‌ను విచారణను స్వీకరించిన బీహార్‌లోని ఆరా కోర్టు మంగళవారం విచారణను ప్రారంభించింది. చీఫ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ మనోరంజన్ కుమార్ ఝా సమన్లు జారీ చేశారు. తదుపరి విచారణను ఏప్రిల్ 1కు వాయిదా వేశారు. గత ఏడాది సెప్టెంబర్ 2న చెన్నైలో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ సనాతన ధర్మంపై ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలు వివాదంగా మారిన సంగతి తెలిసిందే. మద్రాస్ హైకోర్టులో స్టాలిన్‌కు వ్యతిరేకంగా పిటీషన్ దాఖలయింది. అలాగే ముజఫర్‌పూర్ కోర్టులోనూ సుధీర్ కుమార్ ఓజా అనే న్యాయవాది కేసు వేశారు.

పోఖ్రాన్‌లో 'భారత్ శక్తి' సైనిక విన్యాసాలు

- గర్జించిన యుద్ధవిమానాలు, యుద్ధట్యాంకులు



జైపూర్ : రాజస్థాన్‌లోని పోఖ్రాన్‌లో 'భారత్ శక్తి' పేరిట మంగళవారం జరిగిన విన్యాసాలు చూసేవారిని విస్మయానికి గురిచేశాయి. భారత్ అమ్ముల పొదిలోని ఎల్‌సిఎ తేజాస్, ఎఎల్‌హెచ్ ఎంకె-4 వంటి యుద్ధవిమానాలు, అర్జున్, కె-9 వజ్ర, ధనుష్ వంటి యుద్ధట్యాంకులను ఇక్కడ ప్రదర్శించింది. వీటితో చేసిన విన్యాసాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. అలాగే శరంగ్ ఆర్టిలరీ గన్ సిస్టమ్, పినాకా శాటిలైట్ సిస్టమ్, డ్రోన్‌ల సమూహం భారత సైనిక శక్తి చాటి చెప్పాయి. ఈ సైనిక విన్యాసాలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఇతర ఉన్నతాధికారులు ప్రత్యక్షంగా వీక్షించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ భారత సైన్యం గగనతలంలోనూ, భూమిపై ప్రదర్శించిన పరాక్రమాన్ని 'న్యూ ఇండియా'గా వర్ణించారు.

కేరళకు సాయానికి 31లోగా ప్రత్యేక పథకాన్ని రూపొందించాలి

- వన్‌టైమ్ ప్యాకేజీ ఇవ్వాలి
- కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఆదేశం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

కేరళ పరిస్థితులను పరిశీలించి ఈనెల 31లోగా వారికి సాయం చేసేందుకు ప్రణాళిక రూపొందించాలని కేంద్ర ప్రభుత్వానికి అత్యున్నత న్యాయస్థానం సూచించింది. అదే విధంగా కేరళకు వన్‌టైమ్ ప్యాకేజీ అందించాలని సుప్రీంకోర్టు సూచించింది. రుణాలపై ఆంక్షలు తొలగించాలని, ఫెడరలిజాన్ని దెబ్బతీసే కేంద్ర జోక్యాలను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ కేరళ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను సోమవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కెవి విశ్వనాథన్ లతో కూడిన ధర్మాసనం విచారించింది. కేరళ ఈ ఏడాది తీసుకున్న రుణాన్ని వచ్చే ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో మాఫీ చేసేలా నిబంధనలు రూపొందించాలని సూచించింది. అలాగే నిపుణులతో చర్చించి ఏం చేయవచ్చో కోర్టుకు తెలియజేయాలని, ఇందుకు సంబంధించి బుధవారం సమాధానం ఇవ్వాలని కేంద్రాన్ని ధర్మాసనం ఆదేశించింది.

కేరళ తరపు సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపిస్తూ రూ. 13,608 కోట్లు రుణం తీసుకోవాలన్న కేంద్రం ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిందని, అదనంగా రూ.19,000 కోట్లు ఇవ్వాలన్న కేరళ అభ్యర్థనను కేంద్రం తోసిపుచ్చిందని తెలిపారు. అదే సమయంలో కేరళ తరహాలో ఆర్థిక సంక్షోభంలో ఉన్న తొమ్మిది రాష్ట్రాలు ప్రత్యేక సాయం కోసం 14 సార్లు దరఖాస్తు చేసుకున్నాయని, వాటిని కూడా తిరస్కరించామని కేంద్ర ప్రభుత్వం తరపు అటార్నీ జనరల్ (ఎజి) ఆర్ వెంకటరమణి, అదనపు సొలిసిటర్ జనరల్ (ఎఎస్‌జి) ఎన్ వెంకట్రామన్ ధర్మాసనానికి తెలిపారు. ఏప్రిల్ 1న మరో రూ.5,000 కోట్లు రుణం తీసుకోవడానికి అనుమతించాలని కేంద్రం ప్రతిపాదించిందని పేర్కొన్నారు. దీనికి స్పందించిన కపిల్ సిబల్ ఇది కేరళకు దక్కాల్సిన మొత్తమేనని అన్నారు. ఇది శుభపరిణామమని ధర్మాసనం పేర్కొంది.

అయితే ప్రత్యేక పరిస్థితుల్లో సడలింపు ఇవ్వడంలో తప్పేంటని కేంద్రాన్ని కోర్టు ప్రశ్నించింది. కేరళ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వన్-టైమ్ ఎయిడ్ ప్యాకేజీ ఇవ్వాలని కూడా సుప్రీంకోర్టు సూచించింది. అయితే వారు కాస్త ఓపెన్ మైండెడ్‌గా ఉండాలని సుప్రీంకోర్టు పేర్కొంది. "మేము నిపుణులం కాదు. మేము మీకు మార్గాన్ని చెప్పలేము. కానీ బహుశా మీ నిపుణులు చేయగలరు... మీ నిపుణులను అవకాశాన్ని అన్వేషించనివ్వండి. మీ నిబంధనలను సడలించడంలో మీరు కొంచెం ఉదారంగా వ్యవహరించాలి. వచ్చే ఆర్థిక సంవత్సరంలో మరింత కఠినమైన షరతులకు లోబడి మార్చి 31 లోపు వన్-టైమ్ ప్యాకేజీని ఇవ్వగలరో లేదో చూడండి" అని ధర్మాసనం పేర్కొంది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కేరళ విషయంలో ఏం చేయాలనే దానిపై చర్చిస్తామని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ఈ కేసు నేడు మరోసారి విచారణకు రానుంది.

తొలిసారి 'తేజాస్'కు ప్రమాదం



న్యూఢిల్లీ : భారత వాయు సేనకు చెందిన ఒక తేజాస్ తేలిక పాటి యుద్ధవిమానం (ఎల్‌సీఏ) మంగళవారం రాజస్థాన్‌లో కూలిపోయింది. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన తేజాస్ ఇలా కూలిపోవడం ఇదే మొదటిసారి. 2001 జనవరి 4న తేజాస్ తొలిసారిగా గాల్లోకి ఎగిరింది. అప్పటి నుంచి ఈ 23 ఏండ్ల కాలంలో తేజాస్ ఒక్కసారి కూడా ప్రమాదానికి గురిలేదు. మంగళవారం జైసల్మేర్‌కు సమీపంలో ఒక శిక్షణ కార్యాక్రమంలో తేజాస్ కూలిపోయింది. ముందుగానే అప్రమత్తత కావడంతో పైలట్ సురక్షితంగా బయటపడినట్లు అధికారులు తెలిపారు. ప్రమాదం జరగడానికి గల కారణాలు గుర్తించేందుకు అధికారులు విచారణకు ఆదేశించారు. 2001లోనే విజయవతంగా అన్ని పరీక్షలను పూర్తి చేసుకున్న తేజాస్ యుద్ధవిమానం 2016లో భారత సైన్యంలోకి ప్రవేశించింది. ప్రభుత్వ రంగ సంస్థ హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఎఎల్)తో ఈ తేజాస్‌ను ఉత్పత్తి చేస్తోంది.

తమిళనాడులో రెండు స్థానాల్లో సీపీఐ(ఎం) పోటీ

- మదురై, దిండిగల్‌లో డీఎంకేతో పొత్తు



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

లోక్‌సభ ఎన్నికల్లో తమిళనాడులోని రెండు నియోజకవర్గాల్లో సీపీఐ(ఎం) పోటీ చేయనుంది. మదురై, దిండిగల్ స్థానాలకు ఇండియా ఫోరంలో భాగంగా డీఎంకేతో పొత్తు పెట్టుకుంది. గతసారి కోయంబత్తూరు, మదురైలో సీపీఐ(ఎం) పోటీ చేసి రెండు స్థానాల్లో విజయం సాధించింది. ఈసారి కోయంబత్తూరు స్థానంలో కాకుండా దిండిగల్ నుంచి పోటీ చేయాలని నిర్ణయం తీసుకుంది. మదురైలో యధాతథంగా పోటీ చేస్తుంది.

సీఏఏ అమలుకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో పిటిషన్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

వివాదాస్పద పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ)కు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సీఏఏ అమలుకు మోడీ ప్రభుత్వం సోమవారం నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. లోక్‌సభ ఎన్నికలకు ముందు కేంద్రం ఈ నోటిఫికేషన్ జారీ చేయడంపై ప్రతిపక్షాలు భగ్గుమంటు న్నాయి. ప్రతిపక్ష కాంగ్రెస్ సహా సీపీఐ(ఎం), తృణమూల్, సీపీఐ, ఆప్, సమాజ్‌వాదీ, డీఎంకే తదితర పార్టీలు ఈ చట్టాన్ని వ్యతిరేకిస్తున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా ఈ చట్టం అమలుకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ వివాదాస్పద చట్టాన్ని అమలు చేయకుండా స్టే విధించాలని కోరుతూ ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ (ఐయుఎంఎల్) దేశ సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. సీఏఏ వల్ల నిర్దిష్ట మతాలకు మాత్రమే పౌరసత్వం దక్కుతుందని, ఈ చట్టం ప్రాథమికంగా రాజ్యాంగ విరుద్ధమని పిటిషన్‌లో పేర్కొంది.లోక్‌సభ ఎన్నికలకు ముందు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నాలుగేండ్ల కిందట ఆమోదం పొందిన వివాదాస్పద పౌరసత్వ సవరణ చట్టం-2019 (సీఏఏ)ను తాజాగా అమల్లోకి తీసుకొచ్చింది.

ఈ మేరకు సోమవారం సాయంత్రం నోటిఫికేషన్ విడుదల చేసింది. అర్హులైన వారు భారత పౌరసత్వం కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని, దీని కోసం వెబ్ పోర్టల్‌ను కూడా సిద్ధం చేసినట్టు హెూంమంత్రిత్వ శాఖకు చెందిన ప్రతినిధి ఒకరు తెలిపారు. విపక్షాల తీవ్ర నిరసనల మధ్య సీఏఏ బిల్లు-2019, డిసెంబర్ 11న పార్లమెంట్ ఆమోదం పొందిన విషయం తెలిసిందే.

మాదిగలకు రెండు ఎంపీ స్థానాలు కేటాయించండి

- టీపీసీసీ అధ్యక్షులు సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు ఎన్నికల్లో మాదికలకు రెండు ఎంపీ స్థానాలు, ఒకటి జనరల్ సీటు కేటాయించాలని తెలంగాణ రాష్ట్రంలో ఉన్న వివిధ సంఘాలకు చెందిన మాదిగల ప్రతినిధులు రాపోలు రాములు, గద్దె యాదయ్య, గజివేలు మల్లిఖార్జున్, ముత్తపాక నర్సింహరావు, మోదుగు జోగారావు, సురేందర్, పేట భాస్కర్ తదితరులు సీఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో వారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గాంధీభవన్ ముందు ఇదే డిమాండ్లపై ప్లకార్డులు ప్రదర్శించారు. నినాదాలు చేశారు. పెద్దపల్లి పార్లమెంటు టికెట్ కాంగ్రెస్ సీనియర్ నేత గజ్జల కాంతం, వరంగల్ ఎంపీ స్థానాన్ని పార్టీ నేత పిడమర్తి రవిలకు కేటాయించాలని కోరారు. తెలంగాణ ఉద్యమంలో వారు క్రియశీలకంగా పని చేశారని పేర్కొన్నారు.

మానవ హక్కుల సంఘం చైర్మెన్, సభ్యులకు పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

- సాధారణ పరిపాలన శాఖ ప్రకటన

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

మానవ హక్కుల సంఘం చైర్మెన్, సభ్యులకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని సాధారణ పరిపాలన (జీఏడీ) శాఖ కోరింది. మంగళ వారం ఈమేరకు నోటిఫికేషన్ జారీ చేసింది. గతంలో దరఖాస్తుచేసుకున్న వారు మళ్లి చేసుకోవాల్సిన అవసరం లేదని తెలిపింది. https://telangana.gov.in వెబ్‌సైట్‌లో సంప్రదించాలని పేర్కొంది.

4,356 టీచింగ్ పోస్టుల భర్తీకి సీఎం ఓకే

- మంత్రి దామోదర రాజనర్సింహ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో 26 ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో ఖాళీగా ఉన్న 4,356 టీచింగ్ పోస్టులను కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ప్రాతిపదికన భర్తీకి సీఎం రేవంత్ రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. ఈ మేరకు వైద్యారోగ్యశాఖ కోరికను మన్నించినందుకు ఆయన సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. ఇందులో ప్రొఫెసర్ పోస్టులు 498, అసోసియేట్ ప్రొఫెసర్ 786, అసిస్టెంట్ ప్రొఫెసర్ 1459, ట్యూటర్లు 412, సీనియర్ ప్రెసిడెంట్ 1201 ఉన్నాయని తెలిపారు. ఈ నిర్ణయంతో ప్రతి సంవత్సరం 634 కోట్ల 48 లక్షల రూపాయల అదనపు భారం రాష్ట్ర ప్రభుత్వ ఖజానాపై భారం పడుతుందని మంత్రి వెల్లడించారు. దీంతో నేషనల్ మెడికల్ కమిషన్ తనిఖీల్లో ప్రధానంగా ఆధార్ బేస్డ్ అటెండెన్స్ మానిటరింగ్ సమస్యను అధిగమించబోతున్నామని వెల్లడించారు. ఈ నియామకాలు జిల్లా కలెక్టర్ల నేతృత్వంలోని డిస్ట్రిక్ట్ కమిటీ ద్వారా సత్వరమే చేపట్టాలని ఆ శాఖ కార్యదర్శిని మంత్రి ఆదేశించారు.

జూన్ 24 నుంచి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పరీక్ష

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని వివిధ సంక్షేమ శాఖల పరిధిలో 581 హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, వార్డెన్, మ్యాట్రన్, మహిళా సూపరింటెండెంట్ పోస్టుల భర్తీకి జూన్ 24 నుంచి కంప్యూటర్ ఆధారిత నియామక పరీక్షలు (సీబీఆర్టీ) విధానంలో జరగనుంది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) కార్యదర్శి నవీన్ నికోలస్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రోజువారీ రాతపరీక్షల షెడ్యూల్‌ను త్వరలోనే ప్రకటిస్తామని తెలిపారు. ఇతర వివరాలకు www.tspsc.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

గిరిజన సంక్షేమ శాఖలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గ్రేడ్-1 పోస్టులు ఐదు, అదే శాఖలో గ్రేడ్-2 పోస్టులు 106, ఎస్సీ అభివృద్ధి శాఖలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గ్రేడ్-2 (మహిళ) పోస్టులు 70, అదే శాఖలో గ్రేడ్-2 (పురుషులు) పోస్టులు 228, బీసీ సంక్షేమ శాఖలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గ్రేడ్-2 పోస్టులు 140, వికలాంగులు, వయోవృద్ధుల శాఖలో వార్డెన్ గ్రేడ్-1 పోస్టులు ఐదు, అదే శాఖలో మ్యాట్రన్ గ్రేడ్-1 పోస్టులు మూడు, వార్డెన్ గ్రేడ్-2 పోస్టులు మూడు, మ్యాట్రన్ గ్రేడ్-2 పోస్టులు రెండు, స్త్రీ, శిశు సంక్షేమ శాఖలో మహిళా సూపరింటెండెంట్ పోస్టులు 19 చొప్పున మొత్తం 581 పోస్టుల భర్తీకి 2022, డిసెంబర్ 23న టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే. నార్మలైజేషన్ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తామని పేర్కొన్నారు.

జూన్ 30 నుంచి డీఏవో రాతపరీక్షలు

- టీఎస్‌పీఎస్సీ వెల్లడి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ (డీఏవో) గ్రేడ్-2 పోస్టుల భర్తీకి సంబంధించి జూన్ 30 నుంచి కంప్యూటర్ ఆధారిత నియామక పరీక్షలు (సీబీఆర్టీ) విధానంలో జరగనుంది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) కార్యదర్శి నవీన్ నికోలస్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పేపర్-1, పేపర్-2 పరీక్షలుంటాయని పేర్కొన్నారు. రోజువారీ పరీక్షల షెడ్యూల్‌ను త్వరలోనే ప్రకటిస్తామని వివరించారు. నార్మలైజేషన్ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తామని తెలిపారు. 53 డీఏవో పోస్టుల భర్తీకి 2022, ఆగస్టు నాలుగో తేదీన టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్‌ను జారీ చేసిన విషయం తెలిసిందే. ఇతర వివరాలకు www.tspsc.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

మోడల్ స్కూల్ టీచర్లకు వేతనాలు చెల్లించాలి

- పీఎంటీఏటీఎస్ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని మోడల్ స్కూళ్లలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు వేతనాలను వెంటనే చెల్లించాలని పీఎంటీఏటీఎస్ అధ్యక్షులు తరాల జగదీశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు అన్ని రంగాల ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీన వేతనాలిచ్చారని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కానీ మోడల్ స్కూళ్లలో పనిచేస్తున్న రెగ్యులర్ ఉపాధ్యాయులకు ఇప్పటికీ వేతనాలు అందలేదని ఆందోళన వ్యక్తం చేశారు. రూ.50.38 కోట్లు విడుదల చేయాలంటూ జనవరిలో ఆర్థిక శాఖకు విద్యాశాఖ అధికారులు దస్త్రాన్ని పంపించారని పేర్కొన్నారు. ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి సంతకం కోసం ఆలస్యమవుతున్నదని తెలిపారు.

దాన్ని పరిశీలించాలంటూ వారం రోజులుగా అధికారులను, ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లినా వేతనాలు అందలేదని పేర్కొన్నారు. దీంతో ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 ద్వారా వేతనాలు చెల్లించాలనీ, వెంటనే బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని కోరారు. ఆరోగ్య కార్డులను మంజూరు చేయాలని పేర్కొన్నారు.

హాపూర్ మూకదాడి కేసులో...

- 10 మందికి జీవిత ఖైదు

లక్నో : దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన హాపూర్ 2018 మూకదాడి కేసులో మొత్తం 10 మంది నిందితులను స్థానిక కోర్టు మంగళవారం దోషులుగా నిర్ధారించింది. 10 మందికీ జీవిత ఖైదు విధించింది. హాపూర్ అదనపు జిల్లా జడ్జి (పోస్కో) శ్వేతా దీక్షిత్ ఈ మేరకు తీర్పు చెప్పారు. అలాగే దోషులు రాకేష్, హరిఓమ్, యుధిష్ఠిర్, రింకూ, కరణ్‌పాల్, మనీష్, లలిత్, సోను, కప్తాన్, మంగేరామ్‌లకు ఒక్కొక్కరికీ రూ. 58 వేల జరిమానాను కూడా విధించినట్లు ప్రభుత్వ న్యాయవాది విజయ్ చౌహాన్ మీడియాకు తెలిపారు. వీరంతా ఘౌలానా జిల్లాలోని బజైదా గ్రామానికి చెందినవారు.

2018 జూన్‌లో ఉత్తరప్రదేశ్‌లోని హాపూర్‌కు సమీపంలో గోవధకు పాల్పడుతున్నారనే ఆరోపణలతో బజైదా గ్రామానికి చెందిన 45 ఏళ్ల ఖసిం ఖురేషి, 62 ఏళ్ల సమాయదీన్‌పై అదే గ్రామస్థులు మూకదాడికి పాల్పడ్డారు. దారుణంగా కొట్టారు.

ఈ దాడిలో ఖురేషి మరణించగా, సమాయదీన్ తీవ్రగాయాలతో బయటపడ్డాడు. అయితే ఈ కేసును నీరుగార్చడానికి ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఎంతగానో ప్రయత్నించింది. మూకదాడికి బదులుగా మోటార్ సైకిల్ ప్రమాదంలో ఖురేషి మరణించినట్లుగా పోలీసులు తప్పుడు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. దీంతో సమాయదీన్ సుప్రీంకోర్టును ఆశ్రయించాల్సి వచ్చింది. బాధితుడి ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేయాలని, ఈ కేసు విచారణను మీరట్ జోన్ ఐజి పర్యవేక్షించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.

ఎప్‌సెట్‌కు 84 వేల దరఖాస్తులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంజినీరింగ్‌, అగ్రికల్చర్‌, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎప్‌సెట్‌ (ఎంసెట్‌)కు 84,934 దరఖాస్తులొచ్చాయి. ఈ మేరకు ఎప్‌సెట్‌ కన్వీనర్‌ బి డీన్‌కుమార్‌, కోకన్వీనర్‌ కె విజయకుమార్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

ఇంజినీరింగ్‌ విభాగానికి 56,059 మంది, అగ్రికల్చర్‌, ఫార్మసీ విభాగానికి 28,778 మంది, ఆ రెండు విభాగాలకూ 97 మంది కలిపి మొత్తం 84,934 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారని తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తుల సమర్పణకు తుది గడువు వచ్చేనెల ఆరో తేదీ వరకు ఉన్న విషయం తెలిసిందే

. మే తొమ్మిది నుంచి 12వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో ఎప్‌సెట్‌ రాతపరీక్షలను నిర్వహిస్తారు. ఇతర వివరాల కోసం https://eapcet.tsche.ac.in వెబ్‌సైట్‌ను సంప్రదించాల్సి ఉంటుంది.

పీజీఈసెట్‌ నోటిఫికేషన్‌ విడుదల

- 16 నుంచి దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఎంఈ/ఎంటెక్‌తోపాటు ఎంఫార్మసీ, ఎంఆర్క్‌, ఫార్మా-డీ(పీబీ) కోర్సుల్లో 2024-15 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే పోస్టు గ్రాడ్యుయెట్‌ ఇంజినీరింగ్‌ కామన్‌ ఎంట్రెన్స్‌ టెస్ట్‌ (పీజీఈసెట్‌) నోటిఫికేషన్‌ మంగళవారం విడుదలైంది. ఈ మేరకు పీజీఈసెట్‌ కన్వీనర్‌ ఎ అరుణకుమారి ఒక ప్రకటన విడుదల చేశారు. ఈనెల 16 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. వాటి సమర్పణకు తుది గడువు మే పదో వరకు ఉందని పేర్కొన్నారు. జూన్‌ ఆరు నుంచి తొమ్మిదో తేదీ వరకు పీజీఈసెట్‌ రాతపరీక్షలను ఆన్‌లైన్‌లో నిర్వహిస్తామని వివరించారు.

తరలిపోతున్న పెట్టుబడులను ఆపండి

- ఎక్స్‌ (ట్విట్టర్‌) వేదికగా కేటీఆర్‌ ఆవేదన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ నుంచి తరలిపోతున్న పెట్టుబడులపై మాజీ మంత్రి కేటీఆర్‌ ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం ఎక్స్‌ (ట్విట్టర్‌) వేదికగా ఆయన ఇదే అంశాన్ని ప్రస్తావించారు. తమ ప్రభుత్వ హయాంలో పదేండ్లుగా రాష్ట్రానికి పెట్టుబడులను తీసుకువచ్చేందుకు చేసిన కృషి ఇప్పుడు నిష్ఫలమవుతోందని వ్యాఖ్యానించారు. సెమీ కండక్టర్‌ రంగంలో అత్యంత కీలకమైన పెట్టుబడిగా భావిస్తున్న కేన్స్‌ సెమికాన్‌ సంస్థ గుజరాత్‌కు తరలిపోతున్నట్లు వచ్చిన వార్తలపై ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌ ప్రభుత్వం వెంటనే కంపెనీ యాజమాన్యంతో చర్చలు జరిపి రాష్ట్రంలోనే పెట్టుబడులను కొనసాగించేలా ఒప్పించాలని కేటీఆర్‌ సూచించారు.

సీఎంను కలిసిన ఎంపీ అభ్యర్థి చల్లా

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్



సీఎం రేవంత్‌ రెడ్డిని మహబూబ్‌నగర్‌ కాంగ్రెస్‌ పార్లమెంట్‌ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హస్తం గుర్తు చిహ్నాన్ని ఆయనకు ధరింపజేశారు. మహబూబ్‌ నగర్‌లో కాంగ్రెస్‌ చేపట్టిన ప్రచార దీక్షలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్‌ రెడ్డికి ఆయన ఆ చిహ్నాన్ని ధరింపజేశారు.

అదే విధంగా హిందుస్తాన్‌ కోకాకోలా బేవరేజెస్‌ సీఈఓ జువాన్‌ పబ్లోరోడ్రిగ్జ్‌, ఆ సంస్థ ప్రతినిధుల బృందం మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసింది.

సీఏఏపై దుష్ప్రచారం తగదు : కొండా

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

దేశంలో అమల్లోకి వచ్చిన సీఏఏ(సిటిజన్‌ అమెండ్‌మెంట్‌ యాక్ట్‌)పై దుష్ప్రచారం తగదనీ, పక్కదేశాల్లో ఇబ్బందులను తాళలేక వలసొచ్చిన మైనార్టీలకు సిటిజన్‌ షిప్‌ను కేంద్ర ప్రభుత్వం ఇవ్వనున్నదని చేవెళ్ల బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. సీఏఏ చట్టం అమలు కావడంపై సంతోషం వ్యక్తం చేశారు. దీనిపై రాహుల్‌ గాంధీ, ఖర్గే అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. భారత్‌ నుంచి ఎవరూ ఇతర దేశాలకు పారిపోవడం లేదన్నారు.

ఇక్కడ అమలు చేస్తున్న సీఏఏను పాకిస్తాన్‌, బంగ్లాదేశ్‌లో అమలు చేయగలరా? అని ప్రశ్నించారు. మోడీ పాలనలో హిందూ ముస్లింలు కలిసిమెలిసి జీవిస్తున్నారని తెలిపారు. కేంద్రంలో కాంగ్రెస్‌ అధికారంలో ఉన్నప్పుడు మైనార్టీలకు చేసిందేమీ లేదని విమర్శించారు. చేతివృత్తుల వారిని ఆదుకునేందుకు పీఎం విశ్వకర్మ యోజన పథకాన్ని కేంద్రం తీసుకొచ్చిందన్నారు.

ఆధ్యాత్మిక ఔన్నత్యంతోఊ దేవాలయాల అభివృద్ధి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఆధ్యాత్మిక ఔన్నత్యాన్ని చాటేలా రాష్ట్రంలో దేవాలయాలను అభివృద్ధి చేస్తామని వరంగల్‌ జిల్లా ఇంచార్జ్‌ మంత్రి, రెవెన్యూ , హౌసింగ్‌, మరియు సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. గత ప్రభుత్వం మాదిరి మాటలు చెప్పబోమనీ, అభివృద్ధిని చేతల్లో చూపిస్తామన్నారు. వరంగల్‌ కాళోజీ కళాక్షేత్రం పనుల పురోగతి, భద్రకాళి దేవస్థానం అభివృద్ధి పనులపై మంగళవారం సచివాలయంలో దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయత్‌ రాజ్‌ శాఖ మంత్రి అనసూయ సీతక్క, వరంగల్‌ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్లతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. చారిత్రాత్మక భద్రకాళి దేవస్థానం అభివృద్ధి పనులను ఆగమశాస్త్ర ప్రకారం నిర్మాణాలను చేపట్టాలనీ, రూ.30 కోట్ల వ్యయంతో చేపట్టే పనుల్లో రూ.20 కోట్లను ఎస్‌డీఎఫ్‌ ద్వారా రూ.10 కోట్లను కాకతీయ అర్బన్‌ డెవలప్‌మెంట్‌ అథారిటీ (కుడా) సమకూరుస్తుందని తెలిపారు.

తొమ్మిది అంతస్తుల రాజగోపురం, మాడవీధులు, ఆలయం చుట్టూ రాతి బేస్‌మెంట్‌ నిర్మిస్తున్నామని తెలిపారు. అలాగే కాళోజీ నారాయణరావు కళాక్షేత్రం పనులను రెండు నెలల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ నాణ్యతా ప్రమాణాలను తనిఖీ చేయాలని, జరిగిన పనులకంటే ఎక్కువ మొత్తంలో కాంట్రాక్టర్లకు నిధులు విడుదలపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

సమావేశంలో మున్సిపల్‌ శాఖ ప్రిన్సిపల్‌ సెక్రెటరీ దాన కిశోర్‌, దేవాదాయ శాఖ కమిషనర్‌ వీ అనిల్‌కుమార్‌, హన్మకొండ జిల్లా కలెక్టర్‌ సిక్త పట్నాయక్‌ తదితరులు పాల్గొన్నారు.

తప్పుదారి పట్టిస్తున్న ప్రకటనలు

- వితరిన్‌ క్యాప్సుల్స్‌ సీజ్‌

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కండరాలు, జాయింట్స్‌ తదితర నొప్పులతో పాటు రుమాటిజం రుగ్మతలకు చికిత్స పేరుతో తప్పుదారి పట్టిస్తున్న వితరిన్‌ క్యాప్సుల్స్‌ను డ్రగ్‌ కంట్రోల్‌ అధికారులు సీజ్‌ చేశారు. నిజామాబాద్‌ లో ఆయుర్వేదిక్‌ మందుల పేరుతో అమ్మకాలు జరుపుతుండగా వాటిని గుర్తించారు. ఆ సమాచారంతో వీటిని తయారు చేస్తున్న భవానీ ఫార్మాస్యూటికల్స్‌, పంపిణీదారుపై వరంగల్‌ జిల్లా పోచమ్మ మైదాన్‌ కేశవ కాలనీలో దాడి అక్కడ నిల్వ ఉన్న స్టాక్‌ ను కూడా సీజ్‌ చేశారు. ఆయా రోగాలకు చికిత్స పేరుతో తప్పుడు ప్రకటనలు ఇచ్చే వాటిపై చర్యలు తప్పవని ఈ సందర్భంగా డ్రగ్‌ కంట్రోల్‌ అథారిటీ డైరెక్టర్‌ జనరల్‌ వీ.బీ.కమలాసన్‌ రెడ్డి ఒక ప్రకటనలో హెచ్చరించారు.

ప్రధాని ప్రసంగాన్ని ప్రసారం చేయండి

- వికసిత్‌ భారత్‌ పోస్టర్లను ఏర్పాటు చేయండి
- ఉన్నత విద్యా సంస్థలకు ఆదేశాలు
- ఇది ప్రచారం కోసమేనంటున్న విద్యావేత్తలు



న్యూఢిల్లీ : సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నాయి. మరో రెండు మూడు రోజులలో ఎన్నికల షెడ్యూలు కూడా విడుదల కాబోతోంది. ఆ వెంటనే ప్రవర్తనా నియమావళి అమలులోకి వస్తుంది. కోడ్‌ అమలులోకి వచ్చేలోగా ఓటర్లను ఆకర్షించేందుకు అధికారిక కార్యక్రమాలను ఉపయోగించుకోవాలని నరేంద్ర మోడీ ప్రభుత్వం భావిస్తోంది. ప్రధాని మోడీ బుధవారం గుజరాత్‌, అసోం రాష్ట్రాలలో సెమీకండక్టర్‌ ఫ్యాబ్‌ల ఏర్పాటుకు శంకుస్థాపన చేయబోతున్నారు. ఆ సందర్భంగా ఏర్పాటు చేసే అధికారిక కార్యక్రమాలలో ప్రసంగిస్తారు. స్క్రీన్లు ఏర్పాటు చేసి ప్రధాని ప్రసంగాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయాల్సిందిగా దేశంలోని ఉన్నత విద్యా సంస్థలకు (హెచ్‌ఈఐలు) కేంద్రం హుకుం జారీ చేసింది. తొలిసారి ఓటు హక్కు వినియోగించుకోబోతున్న యువతను బీజేపీ వైపు ఆకర్షించేందుకు అధికార కార్యక్రమాన్ని ఉపయోగించుకుంటున్నారని 'టెలిగ్రాఫ్‌' పత్రిక తెలిపింది.

గుజరాత్‌లోని ధొలేరా, సనంద్‌, అసోంలోని మోరిగాన్‌లో సెమీకండక్టర్‌ ఫ్యాబ్‌లను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. వీటికి ప్రధాని భూమిపూజ చేయడం తప్పేమీ కాదు కానీ ఆయన ప్రసంగాన్ని దేశవ్యాప్తంగా ఉన్నత విద్యా సంస్థల్లో ప్రసారం చేయాలని అనుకోవడం 'ప్రచార కార్యక్రమం' మినహా మరొకటి కాదని విద్యావేత్తలు అంటున్నారు. ఇది ఉన్నత విద్యా సంస్థల వ్యవహారాలలో జోక్యం చేసుకోవడమే అవుతుందని విమర్శిస్తున్నారు. కార్యక్రమాలు జరిగే ప్రదేశాలలో మోడీ చిత్రాలతో కూడిన వికసిత్‌ భారత్‌ పోస్టర్లను ఏర్పాటు చేయాలని విద్యా శాఖ హెచ్‌ఈఐలను ఆదేశించింది. తన ఆదేశాలను పాటించిందీ లేనిదీ కార్యక్రమం పూర్తయిన తర్వాత నివేదిక రూపంలో తెలియజేయాలని కూడా సూచించింది. దేశంలోని రాష్ట్ర స్థాయి యూనివర్సిటీలు, ప్రైవేటు వర్సిటీలు సహా అన్ని యూనివర్సిటీలలో ఈ కార్యక్రమాన్ని ఏ విధంగా ప్రసారం చేయాలో కూడా మంత్రిత్వ శాఖ, యూజీసీ సూచించాయి. 'కార్యక్రమ నిర్వహణకు సంబంధించి ఐదు పోస్టర్ల డిజైన్లను పంపుతున్నాం. విద్యార్థులకు ఈ కార్యక్రమానికి సంబంధించిన సమాచారాన్ని అందించండి. వికసిత్‌ భారత్‌ విజన్‌ దిశగా ఈ కార్యక్రమంలో విద్యార్థులు భాగస్వాములయ్యేలా చూడండి' అని హెచ్‌ఈఐలకు రాసిన లేఖలో యూజీసీ కార్యదర్శి మనీష్‌ జోషీ వివరించారు.

విద్యావేత్తల విమర్శ

ఇది లోక్‌సభ ఎన్నికలకు ముందు నిర్వహించే ప్రచార కార్యక్రమం మాత్రమేనని మిరండా హౌస్‌ కళాశాల ఉపాధ్యాయుడు అబా దేవ్‌ హబీబ్‌ వ్యాఖ్యానించారు. రాజకీయ ఉద్దేశంతో ఇలాంటి ఆదేశాలు జారీ చేయడం సరికాదని ఢిల్లీ యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్‌ కమిటీ సభ్యుడు అశోక్‌ అగర్వాల్‌ చెప్పారు. రాజకీయ ఉద్దేశాలతో ఏర్పాటు చేసిన కార్యక్రమం కోసం సమయాన్ని వెచ్చించాలని విద్యా సంస్థలను బలవంతం చేయడం తప్పుడు చర్య అని అన్నారు. ఉన్నత విద్యా సంస్థలు స్వయం ప్రతిపత్తి కలిగినవని, ఇలాంటి ఆదేశాలను బేఖాతరు చేసే అధికారం వాటికి ఉన్నదని, అయితే తమపై వేధింపులకు పాల్పడతారన్న భయంతో ఆ సంస్థలు అలా చేయడానికి సాహసించవని ఆయన తెలిపారు.

ఇది మొదటిసారి కాదు

ప్రభుత్వ ప్రచార కార్యక్రమాలకు విద్యా సంస్థలను వాడుకోవడం ఇది మొదటిసారి కాదు. యూనివర్సిటీలు, కాలేజీల ఆవరణల్లో మోడీ ప్రభుత్వ 'బేటీ బచావ్‌ బేటీ పఢావ్‌' లోగోలను ఏర్పాటు చేయాలని గతంలో యూజీసీ ఆదేశించింది. మోడీ నేపథ్యంలో సెల్ఫీ పాయింట్లు ఏర్పాటు చేయాలని గత సంవత్సరం డిసెంబరులో హుకుం జారీ చేసింది. ఆర్‌ఎస్‌ఎస్‌ నేత దత్తాజీ దిదోల్కర్‌ జయంతి ఉత్సవాలలో విద్యార్థులు పాల్గొనేలా చూడాలని కొద్ది రోజుల క్రితం మహారాష్ట్రలోని ఉన్నత విద్యా సంస్థలన్నింటికీ సూచనలు చేసింది.

కొందరు ఐపీఎస్‌లు, సెలబ్రిటీల ఫోన్‌లు కూడా ట్యాప్‌?

- ప్రణీత్‌రావును లోతుగా విచారిస్తున్న అధికారులు
- వెలుగు చూస్తున్న కొత్త విషయాలు

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి :

రాష్ట్రంలో సంచలనం రేపిన ఎస్‌ఐబీలో విలువైన ఫైళ్ల ధ్వంసం కేసులో అప్పటి డీఎస్పీ ప్రణీత్‌రావును విచారిస్తున్న అధికారులకు కొత్త విషయాలు వెలుగు చూస్తున్నట్టు సమాచారం. పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో దీనికి సంబంధించి కేసును నమోదు చేసిన అధికారులు.. నిందితుడు ప్రణీత్‌రావును లోతుగా విచారిస్తున్నట్టు తెలిసింది. గత ప్రభుత్వ హయాంలో కొందరు ప్రభుత్వ పెద్దల ప్రోద్బలంతో ప్రణీత్‌రావు వారి రాజకీయ వైరిపక్షాలకు చెందినవారి ఫోన్‌ ట్యాపింగ్‌లకు పాల్పడుతున్నట్టు వచ్చిన ఆరోపణలపై ఆధారాలను సేకరించటానికి దర్యాప్తు అధికారులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్టు తెలిసింది.

ముఖ్యంగా, డీఎస్పీ ప్రణీత్‌రావు నేతృత్వంలో స్పెషల్‌ ఆపరేషన్‌ విభాగాన్ని ఏర్పాటు చేసిమరీ ఈ ఫోన్‌ ట్యాపింగ్‌లకు శ్రీకారం చుట్టినట్టు తెలుస్తున్నది. రాజకీయ ప్రముఖుల ఫోన్లనే గాక.. ఆ సమయంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్న కొందరు ఐపీఎస్‌ అధికారులు, మరికొందరు సీనియర్‌ పోలీసు అధికారుల ఫోన్లను కూడా ట్యాపింగ్‌ చేసినట్టు తాజాగా దర్యాప్తు అధికారుల దృష్టికి వచ్చింది. వాటి ఆధారంగానే కొన్ని సందర్భాల్లో ఐపీఎస్‌ల బదిలీలు, పోస్టింగ్‌లు జరిగినట్టు కూడా తెలుస్తున్నది. మరోవైపు, రాజకీయ ప్రముఖులు, కొందరు అధికారులేగాక.. సినీ పరిశ్రమకు చెందిన కొందరు సెలబ్రిటీల ఫోన్లను కూడా ట్యాపింగ్‌ చేసినట్టు తెలుస్తున్నది. మొత్తమ్మీద, ఈ కేసులో తవ్వినాకొద్ది కొత్త నిజాలు వెలుగులోకి వస్తున్నాయి. ఇది చివరకు అప్పటి కొందరు ప్రభుత్వపెద్దలు, మరికొందరు అధికారుల మెడకు చుట్టుకునే అవకాశాలున్నట్టు పోలీసు వర్గాల్లో చర్చ సాగుతున్నది.

జేవీవీ రాష్ట్ర బాధ్యులు సురేష్‌ భౌతికకాయం అప్పగింత

సిద్దిపేటలోని సురభి వైద్య కళాశాలకు..

నవతెలంగాణ-హైదరాబాద్

జనవిజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య సబ్‌ కమిటీ కన్వీనర్‌ అనుమకొండ సురేష్‌ సోమవారం క్యాన్సర్‌ వ్యాధితో మృతిచెందారు. ఆయన భౌతికకాయాన్ని సిద్దిపేటలోని సురభి వైద్య కళాశాలకు అప్పగించారు. ఈ మేరకు జేవీవీ రాష్ట్ర కమిటీ ప్రకటన విడుదల చేసింది. గత 18 నెలలుగా సురేష్‌ క్యాన్సర్‌ వ్యాధితో బాధపడుతున్నాడు. ఆయనకు క్యాన్సర్‌ 4వ స్టేజ్‌లో నిర్ధారణ అయింది. బ్రెయిన్‌ ట్యూమర్‌ సర్జరీ తర్వాత, కీమో థెరపీ చికిత్స తీసుకొని వేగంగా నాలుగైదు నెలలలోనే కోలుకున్నాడు. పూర్తిగా నయం అయింది అనుకొనేలోగా క్యాన్సర్‌ మళ్లీ తిరగబడి డిసెంబర్‌ నుండి వేగంగా సురేష్‌ ఆరోగ్యం క్షీణించింది. ఆరోగ్యం మరింత క్షీణించడంతో ఫిబ్రవరి 24న సురేష్‌ను కుటుంబ సభ్యులు యశోద ఆసుపత్రికి తరలించారు. పది రోజులు ఆసుపత్రిలో ఉన్నారు. క్యాన్సర్‌ తీవ్రం కావడంతో ట్రీట్మెంట్‌ లేదు అని డాక్టర్లు తెలిపారు. తరువాత స్పర్శ నర్సింగ్‌ హోంకు తరలించారు. సోమవారం ఉదయం 11.30 సమయంలో సురేష్‌ తుదిశ్వాస విడిచారు.గత పదేండ్లుగా జనవిజ్ఞాన వేదికలో సురేష్‌ రంగారెడ్డి జిల్లా బాధ్యులుగా, రాష్ట్ర సెక్రటేరియట్‌ బాధ్యులుగా పనిచేశారు. వీరి నేతృత్వంలో హైదరాబాద్లో నేషనల్‌ హెల్త్‌ కన్వెన్షన్‌ ను రెండు రోజుల పాటు విజయవంతంగా నిర్వహించినట్టు జేవీవీ రాష్ట్ర కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది. సురేష్‌ మృతి ప్రజా సైన్స్‌ ఉద్యమానికి తీరని లోటు అని, వారి మృతి పట్ల జనవిజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్ర సంతాపాన్ని ప్రకటిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసింది.

ఆస్పత్రికి భౌతికకాయం అప్పగింత

సురేశ్‌ చాలాకాలం క్రితమే మతాచారాలకు అతీతంగా తన చివరి క్రియలు జరిపించమని తమను కోరినట్టుగా వారి కుటుంబ సభ్యులు సురేశ్‌ సతీమణి, కూతురు, అల్లుడు చెప్పారు. శరీర దానం పట్ల కూడా ఆయనకు అంగీకారం వుందని వారు ఈ సందర్భంగా తెలియచేసారు. ఈమేరకు సిద్దిపేటలోని సురభి వైద్య కళాశాల అనాటమి విభాగాధిపతి డా. సమత రోష్నిని సంప్రదించగా..వారు అంగీకరించారు. సురేశ్‌ కోరిక మేరకు, వారి కుటుంబ సభ్యుల అంగీకారంతో సురేష్‌ భౌతికకాయాన్ని మంగళవారం ఉదయం గం.11.30కు డా. సమత రోష్ని, అనాటమీ విభాగాధిపతి, సురభి వైద్య కళాశాలకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు డాక్టర్‌ దాసరి ప్రసాదరావు, రాష్ట్ర అధ్యక్షులు డా. కోయ వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్‌, కోశాధికారి వరప్రసాద్‌, ప్రొఫెసర్‌ రామచంద్రయ్య, మోహన్‌, రాజా, వెంకటరమణారెడ్డి, వెంకటరమణ, శ్రీనివాస్‌, ఆనంద్‌ కుమార్‌, జగన్మోహన్‌ రావు, మేడ్చల్‌ జిల్లా నుండి ప్రధాన కార్యదర్శి బురాన్‌, మల్లయ్యచారి, నాగరాజు, శంకరరావు, జయబాబు, జెన్నీ, హైదరాబాద్‌ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగుస్వామి, వినోద్‌, రంగారెడ్డి జిల్లా నుండి కురుమయ్య, ప్రహ్లాద్‌, రమేష్‌, కృష్ణమోహన్‌, నల్గొండ నుండి సైదులు, తదితరులు హాజరయ్యారు.



అంబేద్కర్‌ చౌక్‌ వద్ద నిరసన

(ఫైల్‌)

పవర్‌లూమ్‌ కార్మికుడి ఆత్మహత్య

నవతెలంగాణ - సిరిసిల్ల టౌన్‌

ఆర్థిక ఇబ్బందులతో సిరిసిల్ల జిల్లా కేంద్రంలో పవర్‌ లూమ్‌ కార్మికుడు మంగళవారం ఆత్మహత్య చేసుకున్నాడు. ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా చేశారు. కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సిరిసిల్ల పట్టణం లోని బీవైనగర్‌కు చెందిన తడక శ్రీనివాస్‌ పవర్‌లూమ్‌ కార్మికుడుగా పనిచేస్తూ జీవనాన్ని కొనసాగిస్తున్నాడు. అతనికి భార్య లావణ్య, ఇద్దరు కూతుర్లు ఉండగా, కుటుంబ కలహాలతో ఏడేండ్లుగా భార్య పిల్లలతో వేరుగా ఉంటోంది. ఇటు కుటుంబ సమస్యలు.. మరోవైపు మూడు నెలలుగా ఉపాధి లేక, ఆర్థిక ఇబ్బందులు ఎక్కువయ్యాయి. దీంతో శ్రీనివాస్‌ ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.

రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి : మూషం రమేష్‌, పవర్‌లూమ్‌ వర్కర్స్‌ యూనియన్‌ రాష్ట్ర అధ్యక్షుడు

ఆత్మహత్య చేసుకున్న పవర్‌లూమ్‌ కార్మికుడు తడక శ్రీనివాస్‌ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని పవర్‌లూమ్‌ వర్కర్స్‌ యూనియన్‌ రాష్ట్ర అధ్యక్షుడు మూషం రమేష్‌, జిల్లా అధ్యక్షుడు కోడం రమణ ప్రభుత్వాన్ని డిమాండ్‌ చేశారు. మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం అంబేద్కర్‌ చౌక్‌ వద్ద వస్త్ర పరిశ్రమ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో రోడ్డుపై బైటాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మూడు నెలల నుంచి వస్త్ర పరిశ్రమ బంద్‌తో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. పలుమార్లు ఆందోళన చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఆర్థిక ఇబ్బందులతో శ్రీనివాస్‌ ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని, ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్‌ చేశారు. బాధిత కుటుంబానికి వెంటనే 10 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం వెంటనే ఉపాధి కల్పించి సిరిసిల్లలో మూతబడిన పరిశ్రమలను తెరిపించాలని డిమాండ్‌ చేశారు. ఈ నెల 14న సిరిసిల్లలో వస్త్ర పరిశ్రమ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో పెద్దఎత్తున 24 గంటల నిరాహార దీక్ష కార్యక్రమాన్ని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జవ్వాజి విమల, గురజాల శ్రీధర్‌, అన్నల్దాస్‌ గణేష్‌, వార్పిన్‌ యూనియన్‌ అధ్యక్షుడు సిరిమల్ల సత్యం, గౌరవ అధ్యక్షుడు ఉడుత రవి, పవర్‌లూమ్‌ నాయకులు నక్క దేవదాస్‌, గుండు రమేశ్‌, సబ్బని చంద్రకాంత్‌, బెజుగం సురేష్‌, మోర తిరుపతి, వైపని నాయకులు ఎలిగేటి శ్రీనివాస్‌, ఆసాముల సంఘం నాయకులు సిరిసిల్ల రవి, చేరాల అశోక్‌ పాల్గొన్నారు.

సామాజిక భద్రత కరువు

- నిబంధనలు లేవు
- ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు
- అధ్యయనంలో వెల్లడైన గిగ్‌ వర్కర్ల సమస్యలు



న్యూఢిల్లీ : దేశంలోని గిగ్‌ వర్కర్ల విషయంలో ప్రభుత్వాలు సీరియస్‌గా దృష్టిని సారించటం లేదు. దీంతో వారు నిబంధనలు, సామాజిక భద్రత లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఆర్థికంగా చితికిపోతున్నారు. ఒక అధ్యయనం ప్రకారం.. యాప్‌ ఆధారిత క్యాబ్‌ డ్రైవర్‌లలో దాదాపు మూడింట ఒక వంతు మంది రోజుకు 14 గంటలకు పైగా పని చేస్తారు. అయితే 83 శాతం కంటే ఎక్కువ మంది కార్మికులు 10 గంటల కంటే ఎక్కువ, 60 శాతం మంది 12 గంటలకు పైగా పని చేస్తారు. ఈ రంగంలో సామాజిక అసమానతలు పరిస్థితిని మరింత దిగజార్చాయి. ఎస్సీ, ఎస్టీల నుంచి 60 శాతానికి పైగా డ్రైవర్లు రోజుకు 14 గంటల కంటే ఎక్కువ పనిచేస్తున్నారు. అయితే ఉన్నతవర్గాల నుంచి మాత్రం 16 శాతం మంది మాత్రమే ఎక్కువ గంటలు పని చేస్తున్నారు. యాప్‌ ఆధారిత కార్మికులకు బలమైన సామాజిక భద్రత అవసరాన్ని అధ్యయనం నొక్కి చెప్పింది. అలాంటి కార్మికులను పర్యవేక్షించడానికి ప్లాట్‌ఫారమ్‌లు ఉపయోగించే అల్గారిథమ్‌లు, మెకానిజమ్‌ల న్యాయబద్ధతపై ప్రభుత్వం పర్యవేక్షణ చేయాలని అధ్యయనంలో భాగమైన పరిశోధకులు పిలుపునిచ్చారు.

పీపుల్స్‌ అసోసియేషన్‌ ఇన్‌ గ్రాస్‌రూట్‌ యాక్షన్‌ అండ్‌ మూవ్‌మెంట్స్‌, ఇండియన్‌ ఫెడరేషన్‌ ఆఫ్‌ యాప్‌ బేస్డ్‌ ట్రాన్స్‌పోర్ట్‌ వర్కర్స్‌ ఈ అధ్యయనాన్ని యూనివర్సిటీ ఆఫ్‌ పెన్సిల్వేనియా, ఫ్రెడరిచ్‌-ఎబర్ట్‌-స్టిఫ్టంగ్‌ ఇండియా, జర్మన్‌ ఫౌండేషన్‌ నుంచి సాంకేతిక సహకారంతో నిర్వహించాయి.

తక్కువ జీతం.. ఎక్కువ పని గంటలు

అధ్యయనంలో పాల్గొన్నవారిలో 43 శాతం మంది తమ ఖర్చులన్నింటినీ తీసివేసిన తర్వాత రోజుకు రూ.500, నెలకు రూ. 15,000 కంటే తక్కువ సంపాదిస్తున్నామని తెలిపారు. యాప్‌ ఆధారిత డెలివరీ వ్యక్తులలో 34 శాతం మంది నెలకు రూ. 10 వేల కంటే తక్కువ సంపాదిస్తున్నారనీ, వారిలో 78 శాతం మంది ప్రతిరోజూ 10 గంటల కంటే ఎక్కువ సమయం పనిలో గడుపుతున్నారని తేలింది.ఈ ఆదాయ అసమానతలు ఇప్పటికే ఉన్న సామాజిక అసమానతలను మరింత తీవ్రతరం చేశాయి. ఈ వర్గాలలో పేదరికం, బాధలను శాశ్వతం చేస్తున్నాయి. మొత్తమ్మీద, ఢిల్లీ, హైదరాబాద్‌, బెంగళూరు, ముంబయి, లక్నో, కోల్‌కతా, జైపూర్‌, ఇండోర్‌ అనే ఎనిమిది నగరాల్లో 5302 మంది క్యాబ్‌ డ్రైవర్లు, 5028 మంది డెలివరీ వ్యక్తులు 50 ప్రశ్నల సర్వేలో పాల్గొన్నారు. ఇందులో 78 శాతం మంది 21 నుంచి 40 సంవత్సరాల వయస్సు గలవారు ఉన్నారు.

ఎంపీపీ, వైఎస్‌ఎంపీపీల అవిశ్వాసాలకు గ్రీన్‌ సిగ్నల్‌

నవతెలంగాణ-హైదరాబాద్

ఎంపీపీ, వైస్‌ ఎంపీపీ పదవుల వ్యవహారంలో అవిశ్వాస తీర్మానాలను ప్రవేశపెట్టే, అనుమతించే అధికారాలు ఆర్డీఓకు లేవంటూ దాఖలైన పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసింది. తెలంగాణ పంచాయతీ రాజ్‌ చట్టం 2018లోని సెక్షన్‌ 263 ప్రకారం ఆ నోటీసులిచ్చే అధికారం లేదంటూ పలువురు దాఖలు చేసిన పిటిషన్లను కొట్టివేస్తూ జస్టిస్‌ శరత్‌ మంగళవారం తీర్పు చెప్పారు. పలువురు ఎంపీటీసీలు, ఎంపీపీలు, వైఎస్‌ఎంపీపీలు దాఖలు చేసిన పిటిషన్లకు విచారణార్హత లేదని చెప్పారు. రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్‌ ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి, నల్లగొండ జిల్లా చండూర్‌ ఎంపీపీ పల్లె కల్యాణి, మర్రిగూడ ఎంపీపీ మోహన్‌రెడ్డి, యాదాద్రి జిల్లా రామన్నపేట ఎంపీపీ జ్యోతి, నారాయణపూర్‌ ఎంపీపీ ఉమాదేవి, వరంగల్‌ జిల్లా గీసుకొండ ఎంపీపీ సౌజన్య, కరీంనగర్‌ జిల్లా రామడుగు ఎంపీపీ కలగంటి కవిత, జగిత్యాల జిల్లా మద్నూర్‌ ఎంపీపీ లక్ష్మీబాయి, నిజామాబాద్‌ జిల్లా డిచ్‌పల్లి ఎంపీపీ శ్రీనివాస్‌, మాక్లూర్‌కు చెందిన సుజాత, ప్రభాకర్‌, జనగాం జిల్లా మల్యాల ఎంపీపీ విమల, కొమురం భీమ్‌ ఆసిఫాబాద్‌ జిల్లా సిర్పూర్‌ ఎంపీపీ సువర్ణ వేసిన పిటిషన్లను కొట్టివేసింది.

తీర్పునకు లోబడే గురుకుల జూనియర్‌ లెక్చరర్‌ పోస్టుల భర్తీ

గురుకుల విద్యా సంస్థల్లో జూనియర్‌ లెక్చరర్ల పోస్టుల భర్తీ వ్యవహారంపై హైకోర్టు స్పందించింది. తుది ఉత్తర్వులకు లోబడి ఆ పోస్టుల భర్తీ ఉంటుందని చెప్పింది. గురుకుల విద్యా సంస్థల్లో జూనియర్‌ లెక్చరర్ల భర్తీకి వెలువడిన నోటిషన్‌ రూల్స్‌ అమలు చేయడం లేదంటూ దాఖలైన పిటిషన్లను జస్టిస్‌ పి. కార్తీక్‌ మంగళవారం విచారించారు. 'జంతుశాస్త్రం, వృక్ష శాస్త్రం లెక్చరర్‌ పోస్టులకు దరఖాస్తు చేసే వారు ఎంఎస్సీలో ఏయే సబ్జెక్ట్‌ చేసిన డిగ్రీలో మాత్రం సంబంధిత సబ్జెక్ట్‌ చేసి ఉండాలని నోటిఫికేషన్‌లో ఉంది. డిగ్రీలో జంతుశాస్త్రం, వృక్ష శాస్త్రం చేసిన ఎంఎస్సీలో మరో సబ్జెక్ట్‌ చదివిన పిటిషనర్లు కూడా దరఖాస్తు చేసుకున్నారు. పరీక్షల అనంతరం ప్రకటించిన మెరిట్‌ లిస్ట్‌లో పిటిషనర్ల పేర్లు కూడా ఉన్నాయి. సర్టిఫికెట్‌ వెరిఫికేషన్‌ పూర్తయిన తర్వాత పిటిషనర్ల అర్హతపై నిపుణుల కమిటీ ఏర్పాటైంది. నోటిఫికేషన్‌ నిబంధనలను అమలు చేయకపోవడం వల్ల నష్టం జరుగుతుంది' అని పిటిషనర్లు దాఖలు చేసిన వాటిపై విచారణ రెండు వారాలకు వాయిదా వేసింది.



ఒకే భూమిపై పలు రిజిస్ట్రేషన్లపై కౌంటర్‌ దాఖలు చేయండి : హైకోర్టు

తమకు అమ్మిన భూమిని పలువురికి రిజిస్ట్రేషన్లు చేయడంపై దాఖలైన పిటిషన్లపై హైకోర్టు స్పందించింది. కౌంటర్‌ దాఖలు చేయాలని హోంశాఖ ముఖ్య కార్యదర్శి, సీసీఎల్‌ఏ, డీజీపీ, సైఫాబాద్‌ సీఐడీ అడిషనల్‌ డీజీపీ, సైబరాబాద్‌ సీపీలకు నోటీసులు జారీ చేసింది. విచారణ ఏప్రిల్‌ 15కు వాయిదా వేస్తున్నట్టు జస్టిస్‌ సీవీ భాస్కర్‌రెడ్డి ప్రకటించారు. రంగారెడ్డి జిల్లా గండిపేట్‌ మండలం వట్టినాగులపల్లి గ్రామంలో 460 ఎకరాలకుపైగా భూమిని దాదాపు 3,308 మంది 1983 నుంచి 1986 మధ్య చట్ట ప్రకారం కొనుగోలు చేసి సేల్‌డీడ్‌ ద్వారా ప్లాట్లు పొందామనీ, ఆ భూములను రెవెన్యూ అధికారులు పాత యజమానుల పేర్లపై ఉంచడం వివాదాలకు తావిచ్చిందంటూ మేడ్చల్‌ హైదర్‌నగర్‌కు చెందిన రిటైర్డ్‌ లెక్చరర్‌ వి.రామారావుతోపాటు మరో 19 మంది హైకోర్టును ఆశ్రయించారు. అనధికారిక ప్రతివాదుల్లో కొందరు మాకు అమ్మిన భూములను డబుల్‌ రిజిస్ట్రేషన్లు చేస్తూ పోయారని ఆ భూములు కొన్నవారు రియల్‌ ఎస్టేట్‌ సంస్థలతో కుమ్మక్కై, తమకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని పిటిషనర్ల వాదన. దీనిపై సీఐడీ విచారణ జరిపి తమ భూములు తిరిగి ఇప్పించాలని కోరారు

అరకు మాజీ ఎంపీ గీతకు ఊరట

ఏపీలోని అరకు మాజీ ఎంపీ కొత్తపల్లి గీతకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. పంజాబ్‌ నేషనల్‌ బ్యాంక్‌ (పీఎన్‌బీ)ని మోసం చేసి రూ.42.76 కోట్ల మేరకు రుణం తీసుకున్నారనే కేసులో సీబీఐ కోర్టు విధించిన ఐదేండ్ల శిక్ష అమలును నిలిపివేస్తూ స్టే ఉత్తర్వులు జారీ చేసింది.

ఆమె నాలుగో నిందితురాలిగా, ఆమె భర్త రామకోటేశ్వరరావు ప్రధాన నిందితుడిగా సీబీఐ 2015లో చార్జిషీట్‌ దాఖలు చేసింది. రెండేండ్ల కిందట సీబీఐ కోర్టు విధించిన శిక్షను సవాల్‌ చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్‌ కె.లక్ష్మణ్‌ విచారణ జరిపారు. లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి ఇబ్బంది లేకుండా ఉండేందుకు వీలుగా ఆ శిక్షపై స్టే ఇవ్వాలన్న ఆమె న్యాయవాది వాదనలను ఆమోదించారు. 2014లో వైసీపీ తరఫున ఎంపీగా గెలిచిన గీత ఇప్పుడు బీజేపీలో ఉన్నారు.

శివశంకర్‌ రెడ్డికి షరతులతో బెయిలు

మాజీ మంత్రి వైఎస్‌ వివేకానందరెడ్డి హత్య కేసులో ఐదో నిందితుడైన దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డికి హైకోర్టు షరతులతో కూడిన బెయిల్‌ మంజూరు చేసింది.' రెండు లక్షల రూపాయల వ్యక్తిగత బాండ్‌ తోపాటు అంతే మొత్తానికి మరో రెండు పూచీకత్తులను సీబీఐ కోర్టుకు సమర్పించాలి. ప్రతి సోమవారం హైదరాబాద్‌ సీబీఐ ఎస్‌లో హాజరుకావాలి. కేసు విచారణలో జోక్యం చేసుకోరాదు. సీబీఐ కోర్టు అనుమతి లేకుండా ఏపీలోని సాక్షుల ఇండ్ల వద్దకు వెళ్లకూడదు. పాస్‌పోర్టును పోలీసులకు అప్పగించాలి' అని జస్టిస్‌ కె లక్ష్మణ్‌ షరతులు విధిస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.



న్యూఢిల్లీ: పవిత్ర రంజాన్ మాసం తొలి రోజు జామా మసీదులో ఉపవాసాన్ని విరమిస్తున్న ముస్లిం సోదరులు

మీ ఆహారంలో బాదంపప్పును చేర్చుకోవడం తప్పనిసరి

నవతెలంగాణ - హైదరాబాద్

ఒక సర్వే ప్రకారం, కొవిడ్-19 మహమ్మారి తర్వాత దాదాపు ప్రతి ఇద్దరు భారతీయులలో ఒకరు వ్యాయామాలు చేయడానికి ఎక్కువ సమయాన్ని వెచ్చిస్తున్నారు. బలం మరియు ఓర్పు మెరుగుదల వంటి అనేక ప్రయోజనాలను సాధారణ వ్యాయామం అందిస్తుంది, అలాగే సమతుల్య ఆహారాన్ని తీసుకోవడం కూడా అంతే ముఖ్యమైనది. క్రమం తప్పకుండా వ్యాయామం చేసే వారికి, ప్రోటీన్, కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్లు మరియు ఆరోగ్యకరమైన కొవ్వులు తగినంతగా ఉండేలా చూసుకోవడం చాలా ముఖ్యం. ఉపయోగకరమైన ఆహారాలలో బాదం ఒకటి. ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు మరియు యాంటీఆక్సిడెంట్ విటమిన్ E యొక్క గొప్ప మూలం బాదం. ఇవన్నీ ఆరోగ్యానికి మరియు కండరాల పునరుద్ధరణలో సహాయపడతాయి. ఆల్మండ్ బోర్డ్ ఆఫ్ కాలిఫోర్నియా నిధులు సమకూర్చిన తాజా అధ్యయనంలో బాదంపప్పులు తీసుకోవడం వల్ల కండరాల పనితీరు మెరుగుపడుతుందని మరియు వ్యాయామం తర్వాత కోలుకోవడంలో సహాయపడుతుందని తేలింది.

పామ్ ఆయిల్ ప్రయోజనాలను గుర్తించాలి

నవతెలంగాణ - హైదరాబాద్

సబ్బు, షాంపూ, మేకప్ మరియు లోషన్ వంటి దాదాపు 70% వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తులలో వాడే ప్రాథమిక పదార్థం పామాయిల్. వనస్పతి, ఐస్ క్రీం, చాక్లెట్, డిటర్జెంట్, ఇన్స్టంట్ నూడుల్స్, బయోడీజిల్, సౌందర్య సాధనాలు మరియు వంట నూనెలలో ఇలా ప్రతిచోటా ఈ నూనె ఉంటుంది. చాలా కాలంగా ప్రజలు పామాయిల్ను ఆహారంలో ఉపయోగిస్తున్నారు, అయితే ఇటీవల కాలం లో ఇది ఆరోగ్యానికి మంచిదనే కారణం చేత ఎక్కువ ఆదరణ పొందుతోంది. భారతదేశంలో, 1.3 బిలియన్ల కంటే ఎక్కువ మంది ప్రజలు నివసిస్తున్నారు, ఇక్కడ పామాయిల్ కేవలం వంట కోసం మాత్రమే కాదు - ఇది విభిన్న ఆహారాలు మరియు ఉత్పత్తులలో ఎక్కువగా కనిపిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా పామాయిల్ను అత్యధికంగా కొనుగోలు చేసే దేశం భారతదేశం, ప్రపంచ సరఫరాలో 20% కంటే ఎక్కువ ఇక్కడ వాడుతున్నారు. పామాయిల్ దాని ఉత్పత్తి మరియు వినియోగానికి సంబంధించి అనేక అపోహలు మరియు దురభిప్రాయాల ద్వారా చర్చనీయాంశంగా ఎప్పుడూ కనిపిస్తూనే వుంది.

మహిళల కోసం అమెజాన్‌లో 49 ప్రయోజనాలు

నవతెలంగాణ - హైదరాబాద్

49వ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, మహిళా శ్రామిక శక్తికి అందిస్తున్న విభిన్న అనుభవాలు, సంస్కృతులు, దృక్పథాలను గౌరవించడంలో అమెజాన్ ఇండియా తన పునరుద్ఘాటించింది. ఈ ఏడాది థీమ్, 'ఇన్స్పైర్ ఇన్ క్లూజన్'కు అనుగుణంగా, పలు సంవత్సరాలుగా సంస్థ సృష్టించిన 49 బహుముఖ కార్యక్రమాలను, ప్రయత్నాలను, తన పర్యావరణ వ్యవస్థలోని మహిళలపై వాటి గణనీయమైన ప్రభావాన్ని చూపుతుంది. అమెజాన్ ఇండియా మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచేందుకు, సంస్థ లోపల, వెలుపల వారి వృత్తిపరమైన వృద్ధిని సరళం చేసేందుకు ఉద్దేశించిన అనేక విధానాలు, కార్యక్రమాలు, చర్యలను అమలు చేసింది. నియామకం నుంచి నైపుణ్య అభివృద్ధి వరకు వారి వృత్తి జీవితంలోని వివిధ దశలలో ఉద్యోగినులకు మద్దతు ఇచ్చే లక్ష్యాన్ని ఈ కార్యక్రమాలు కలిగి ఉన్నాయి. తిరిగి వృత్తి జీవితంలోకి ప్రవేశించే మహిళల కోసం లాంచ్ప్యాడ్ను అందించే 'రీకిండిల్' వంటి కీలక కార్యక్రమాలు ఉన్నాయి. రాంప్ బ్యాక్, మెటర్నిటీ లేదా పేరెంటల్ లీవ్ తర్వాత పనికి క్రమంగా తిరిగి వచ్చేందుకు వీలు కల్పిస్తుంది. యామ్ వాయిస్ లిజనింగ్ సెషన్లు, మహిళా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు సీనియర్ నాయకత్వానికి వేదికను అందించడం, ఉమెన్ ఇన్ నైట్ షిఫ్ట్, అన్ని షిఫ్టులో మహిళలకు సురక్షితమైన, సహాయక పని వాతావరణాన్ని నిర్ధారిస్తుంది.

టెట్ నిర్వహించి డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేయాలి

- సీఎం రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్యే టి హరీశ్‌రావు లేఖ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

టెట్ నిర్వహించి డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డికి మాజీ మంత్రి టి హరీశ్‌రావు మంగళవారం లేఖ రాశారు. 'రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల నియామకం కోసం డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. అయితే ఇటీవల కాలంలో టెట్ పరీక్ష నిర్వహించకపోవటం వల్ల దాదాపు 7 లక్షల మంది డీఎడ్, బీఎడ్ విద్యార్థులు డీఎస్సీకి దరఖాస్తు చేసుకోలేక పోతున్నారు. అంతేకాకుండా గత డిసెంబర్ నెలలో డీఎడ్ , బీఎడ్ కోర్సులు పూర్తి చేసుకున్న వారు దాదాపుగా 50వేల పైచిలుకు మంది ఉంటారు.

టెట్‌లో ఉత్తీర్ణత సాధించిన వారు మాత్రమే డిఎస్సీకి దరఖాస్తు చేయడానికి అర్హులవుతారనే విషయం మీకు తెలిసిందే. గతేడాది సెప్టెంబర్‌లో బీఆర్ఎస్ ప్రభుత్వం టెట్ నిర్వహించింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆ పరీక్షను నిర్వహించలేదు. టెట్‌లో ఉత్తీర్ణత సాధించి, డీఎస్సీకి దరఖాస్తు చేసుకోవాలని ఆశతో అభ్యర్థులు ఉన్నారు. కాబట్టి, డీఎస్సీ నోటిఫికేషన్‌తో పాటు, టెట్ నిర్వహించి విద్యార్థులు, నిరుద్యోగుల అవకాశాలు దెబ్బతినకుండా చూడాలి' అని సీఎంకు రాసిన ఆ లేఖలో హరీశ్‌రావు పేర్కొన్నారు.

హైదరాబాద్‌లో 'ప్రపంచ వరి సదస్సు'

- ప్రభుత్వ భాగస్వామ్యంతో జూన్ 4 నుంచి ప్రారంభం : మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో జూన్ 4 నుంచి 6 వరకు హైదరాబాద్‌లో ప్రపంచ వరి సదస్సును నిర్వహించబోతున్నదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. అంతర్జాతీయ కామోడీటీస్ సంస్థ, కాలిఫోర్నియా, అంతర్జాతీయ వరి పరిశోధనాసంస్థ (ఫిలిఫైన్స్) సంయుక్తంగా ప్రపంచ వరి సదస్సును నిర్వహిస్తున్నాయని ఆయన మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

22 ఏండ్లుగా వివిధ దేశాల్లో ప్రపంచ వరి సదస్సులు జరుగుతున్నాయనీ, తొలిసారిగా హైదరాబాద్‌లో జరగడం గర్వకారణమని తెలిపారు. సదస్సులో 28 దేశాల నుంచి దాదాపు 500 మంది విదేశి ప్రతినిధులు, శాస్త్రవేత్తలు, వ్యాపారసంస్థల ప్రతినిధులు, ఎగుమతి దిగుమతిదారులు, విద్యావేత్తలు, ప్రభుత్వం రంగంలోని వ్యవసాయ పారిశ్రామిక వేత్తలు, వరి అనుబంధ ఉత్పత్తుల రంగాలకు చెందిన పారిశ్రామిక వేత్తలు, స్టార్టప్ కంపెనీల ప్రతినిధులు కూడా పాల్గొంటారని ఈ సందర్భంగా మంత్రి వెల్లడించారు.

బీజేపీ, జేజేపీ దోస్తీ కటీఫ్

ఖట్టర్ రాజీనామా... నాయబ్ సైనీ ప్రమాణస్వీకారం

హర్యానాలో నాటకీయ పరిణామాలు

చండీఘడ్ : లోక్‌సభ ఎన్నికల వేళ ఎన్డీఏకు మరో మిత్రపక్షం దూరమైంది. హర్యానాలో బీజేపీతో కలిసి అధికారాన్ని పంచుకుంటున్న జననాయక్ జనతా పార్టీ (జేజేపీ) ఆ పార్టీకి గుడ్‌బై చెప్పింది. హర్యానా రాజకీయాలలో మంగళవారం అనూహ్య నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. అధికార కూటమి భాగస్వామ్య పక్షాలైన బీజేపీ, జేజేపీ మధ్య తలెత్తిన విభేదాల కారణంగా మనోహర్ లాల్ ఖట్టర్ ప్రభుత్వం రాజీనామా చేసింది. కురుక్షేత్ర ఎంపీ, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు నాయబ్‌సైనీని బీజేపీ శాసన సభాపక్ష నేతగా ఎన్నుకుంది.

ఆయన వెంటనే రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయను కలిసి ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం ఇవ్వాలని కోరారు. సాయంత్రం సైనీ నేతృత్వంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. రాజ్‌భవన్‌లో జరిగిన కార్యక్రమంలో సైనీ చేత గవర్నర్ దత్తాత్రేయ ప్రమాణస్వీకారం చేయించారు. ఆయనతో పాటు మరో ఐదుగురు ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. వీరిలో ఓ స్వతంత్ర ఎమ్మెల్యే కూడా ఉన్నారు. మొత్తంమీద స్వతంత్ర ఎమ్మెల్యేల మద్దతుతో కమలదళం తన ప్రభుత్వాన్ని కాపాడుకుంది.

బీజేపీ, జేజేపీకి చెందిన ఉప ముఖ్యమంత్రి దుష్యంత్ చౌతాలా మధ్య సంబంధాలు బెడిసికొట్టడంతో సంకీర్ణ ప్రభుత్వ మనుగడ ప్రమాదంలో పడింది. సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఈ రెండు పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు కుదరకపోవడమే ఈ పరిణామాలకు కారణమని తెలుస్తోంది. స్వతంత్రుల మద్దతుతో మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ఖట్టర్ చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. బీజేపీ అధిష్టానం ఆదేశాలతో పార్టీ నేతలు అర్జున్ ముండా, తరుణ్ చుగ్ హుటాహుటిన హర్యానా వెళ్లారు. ఆ తర్వాత బీజేపీ శాసనసభాపక్షం సమావేశమై సైనీని నేతగా ఎన్నుకుంది. అంతకుముందు ఈ రెండు పార్టీలు వేర్వేరుగా తమ తమ ఎమ్మెల్యేలతో సమావేశాలు నిర్వహించాయి. ఖట్టర్ తన నివాసంలో మంత్రులతో సమావేశమయ్యారు. ఆ తర్వాత వారితో సహా రాజ్‌భవన్‌కు వెళ్లి రాజీనామా సమర్పించారు.



90 మంది ఎమ్మెల్యేలు ఉన్న హర్యానా శాసనసభలో బీజేపీకి 41 మంది సభ్యులు ఉన్నారు. జేజేపీకి 10 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. శాసనసభకు ఎన్నికైన ఏడుగురు స్వతంత్రుల్లో ఆరుగురు బీజేపీకి మద్దతు ఇస్తున్నారు. దీంతో జేజేపీ మద్దతు లేకపోయినా స్వతంత్రుల సాయంతో బీజేపీ తన ప్రభుత్వాన్ని కాపాడుకోగలిగింది. ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్‌కు 30 మంది, ఇండియన్ నేషనల్ లోక్‌దళ్, హర్యానా లోక్‌హిత్ పార్టీలకు ఒక్కో సభ్యుడు ఉన్నారు. బీజేపీ శాసనసభాపక్ష నేతగా ఎన్నికైన తర్వాత సైనీ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో స్పందించారు. ప్రధాని మోడీ, హోం మంత్రి అమిత్ షా, బీజేపీ అధ్యక్షుడు నడ్డా, మాజీ ముఖ్యమంత్రి ఖట్టర్, పార్టీ ఎమ్మెల్యేలు, మద్దతు ఇచ్చిన స్వతంత్రులకు ధన్యవాదాలు తెలిపారు.

మరోవైపు భవిష్యత్ కార్యాచరణను నిర్ణయించేందుకు జేజేపీ బుధవారం హిస్సార్‌లో ర్యాలీ నిర్వహిస్తోంది. తద్వారా తన బలాన్ని ప్రదర్శించేందుకు సిద్ధమైంది. బీజేపీ తన నైతిక పరాజయాన్ని అంగీకరించిందని, ప్రజలు కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్నారని మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నేత భూపేందర్ సింగ్ హూడా వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని ఆయన డిమాండ్ చేశారు.

సీట్ల సర్దుబాటులో ప్రతిష్టంభన

లోక్‌సభ ఎన్నికల్లో సీట్ల సర్దుబాటుకు సంబంధించి బీజేపీ, జేజేపీ మధ్య జరిగిన చర్చల్లో ప్రతిష్టంభన ఏర్పడింది. రాష్ట్రంలో పది లోక్‌సభ స్థానాలు ఉండగా జేజేపీ రెండు సీట్లను కోరింది. ఇందుకు బీజేపీ ససేమిరా అంది. హిస్సార్, భివానీ-మహేంద్రఘర్ లోక్‌సభ స్థానాల కోసం జేజేపీ పట్టుబట్టింది. అయితే మొత్తం 10 సీట్లలోనూ తానే పోటీ చేస్తానని బీజేపీ తెగేసి చెప్పింది. 2019లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాకపోవడంతో బీజేపీ, జేజేపీ కలిపి సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీతో పొత్తు పెట్టుకునే ప్రశ్నే లేదని జేజేపీ నేత దుష్యంత్ చౌతాలా స్పష్టం చేశారు. ఆయన సోమవారం ఢిల్లీ వెళ్లి బీజేపీ అధ్యక్షుడు నడ్డాతో సమావేశమయ్యారు. తన పార్టీ వైఖరిని తెలియజేశారు. దానికి కొద్ది గంటల ముందే దుష్యంత్, మోడీ ఓ కార్యక్రమంలో వేదికను పంచుకోవడం గమనార్హం. దుష్యంత్, అమిత్ షా మధ్య మంగళవారం ఉదయం సమావేశం జరగాల్సి ఉన్నప్పటికీ జరగలేదు.

రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్న మోడీ

ప్రజల దృష్టి మళ్లించటానికే సీఏఏ : సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్

సీఏఏ చట్టాన్ని వ్యతిరేకిస్తూ మోడీ దిష్టి బొమ్మ దహనం

నవతెలంగాణ-ఖమ్మం

వివాదస్పద పౌరసత్వ సవరణ చట్టం సీఏఏ అమలుకు కేంద్ర ప్రభుత్వం నిబంధనలను నోటిపై చేయడంపై సీపీఐ(ఎం) వ్యతిరేకిస్తోంది. సీఏఏ అమలుపై కేంద్ర నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని నిర్మల్ హృదయ్ స్కూల్ సెంటర్‌లో ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దహనం చేశారు. అనంతరం ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రం అధ్యక్షతన జరిగిన సభలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పౌరసత్వ సవరణ చట్టం అమలుకు పూనుకోవటం సిగ్గు చేటన్నారు. ఇది దేశంలో ప్రజల మధ్య మతపరమైన విభజనను తీసుకువచ్చే చట్టమని అభివర్ణించారు. సీఏఏ అమలు రాజ్యాంగ విరుద్ధమని తెలిపారు. ఎలక్టోరల్ బాండ్లకు సంబంధించి సుప్రీంకోర్టు ఆదేశాలతో తీవ్ర ఇబ్బందుల్లో పడిన బీజేపీ, ఏ దారి కనపడని కారణంగా సమస్య నుంచి ప్రజల దృష్టిని మళ్లించడం కోసం సీఏఏ చట్ట నోటిఫికేషన్ విడుదల చేసిందని ఆరోపించారు. దేశంలో ఆకలి, నిరుద్యోగం, అధిక ధరలు, అభివృద్ధి, దళితులు, మైనార్టీలు, మహిళలపై దాడులు, మణిపూర్ హింస వంటి అంశాలను పట్టించుకో కుండా కేవలం రాజకీయ దురుద్దేశంతో కేంద్రం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. అధికార బీజేపీ ప్రతి అంశాన్ని హిందూ, ముస్లిం సమస్యగా ముందుకు తీసుకొచ్చి ఎన్నికల్లో లబ్ది పొందేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. నాలుగేండ్ల క్రితమే ఆమోదించిన చట్టాన్ని ఇన్నేండ్లు నోటిపై చేయకుండా కేవలం ఎన్నికల నేపథ్యంలో నోటిపై చేయడం ద్వారా మెజారిటీ హిందూ ఓటర్లను ప్రభావితం చేసే కుట్ర దాగున్నదని తెలిపారు. ఈ నేపథ్యంలో సీఏఏకు నిరసనగా కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశామన్నారు. కేరళ సీఎం పినరయి విజయన్ ఈ చట్టాన్ని మత పరంగా ప్రజలను విభజించే చట్టంగా అభివర్ణించి, అక్కడ ఈ చట్టాన్ని తమ రాష్ట్రంలో అమలు చేయబోమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ జబ్బార్, ఆర్.ప్రకాష్, ఖమ్మం టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, జిల్లా నాయకులు జిల్లా ఉపేందర్, ప్రతాపనేని వెంకటేశ్వర్లు, ఎం.గోపాల్, శివన్నారాయణ, సాగర్, గుమ్మడి బిక్షం, పడిగల నాగేశ్వరరావు, ఎం. గణపతి, యం. సైదులు, బిబి, పుల్లారావు పాల్గొన్నారు.



'డబుల్' ఇండ్ల వద్ద సదుపాయాలు కల్పించాలి

- సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం.శ్రీనివాస్
- మంత్రి పొంగులేటికి వినతిపత్రం

నవతెలంగాణ-సిటీబ్యూరో



గ్రేటర్ హైదరాబాద్‌లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు మంచి నీరు, కరెంటు, రోడ్ల సదుపాయాలు కల్పించి, లబ్దిదారులకు ఇండ్లను స్వాధీనం చేయాలని సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి మెమోరాండం అందజేశారు. గ్రేటర్ హైదరాబాద్ పరిసరాల్లో గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లల్లో కనీస సౌకర్యాలు లేకపోవడం వల్ల లబ్దిదారులు అక్కడ నివాసం ఉండే పరిస్థితి లేకుండా పోయిందని చెప్పారు. గతేడాది ఎన్నికల ముందు 42 ప్రాంతాల్లో 60 వేల మందికి ఇండ్లు కేటాయించినప్పటికీ మౌలిక సదుపాయాలు కల్పించకపోవడంతోపాటు లిఫ్టు కూడా పనిచేయడం లేదని వివరించారు. దాంతో లబ్దిదారులు ఆ ఇండ్లలో ప్రవేశించే పరిస్థితి లేక ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. తమకు సదుపాయాలు కల్పించి ఇండ్లు స్వాధీనం చేయాలని జీహెచ్ఎంసీలో ప్రతి సోమవారం ప్రజావాణిలో వందలాది మంది పేదలు ఫిర్యాదు చేస్తున్నారని చెప్పారు. సదుపాయాలు కల్పించడానికి కనీసం రూ.600 కోట్లు కావాలని జీహెచ్ఎంసీ అధికారులే లెక్కలు చెప్తున్నారన్నారు. సదుపాయాలు కల్పించడానికి అవసరమైన బడ్జెట్‌ను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించాలని, త్వరగా లబ్దిదారులకు ఇండ్లందజేయాలని కోరారు.

కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు..

- 18న విచారణ జరుపనున్న సర్వోన్నత న్యాయస్థానం



న్యూఢిల్లీ. హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీలో అనర్హతకు గురైన ఆరుగురు కాంగ్రెస్ తిరుగుబాటు ఎమ్మెల్యేలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అనర్హతను సవాల్ చేస్తూ పిటిషన్ దాఖలు చేయగా.. సుప్రీంకోర్టు విచారణకు స్వీకరించింది. పిటిషన్‌పై ఈ నెల 18న విచారణ జరుపనున్నది.

ఆరుగురు ఎమ్మెల్యేలు ఇటీవల జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థికి ఓటు వేశారు. దీంతో హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ కుల్దీప్ సింగ్ పఠానియా విప్‌ను ధిక్కరించినందుకు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేశారు. ఫిబ్రవరి 27న జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి హర్ష్ మహాజన్‌కు అనుకూలంగా ఓటు వేసిన కాంగ్రెస్ తిరుగుబాటు ఎమ్మెల్యేలు ఆ తర్వాత బడ్జెట్‌పై ఓటింగ్‌కు దూరంగా ఉన్నారు.

కాంగ్రెస్ సీనియర్ నేత అభిషేక్ సింఘ్వీ రాజ్యసభ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ కారణంగా ఓటమిపాలయ్యారు. ఆ తర్వాత కాంగ్రెస్ అధిష్టానం సీరియస్ అయ్యింది. ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేస్తూ నిర్ణయం తీసుకున్నది. అనర్హత వేటు పడిన ఎమ్మెల్యేలలో రాజిందర్ రాణా, సుధీర్ శర్మ ఇందర్ దత్ లఖన్‌పాల్, దేవిందర్ కుమార్ భుత్తు, రవి ఠాకూర్, చేతన్య శర్మ ఉన్నారు. హిమాచల్‌ప్రదేశ్ అసెంబ్లీలో 68 మంది ఎమ్మెల్యేలున్నారు.

కాలువ నీరు విడుదల చేయాలని రైతుల రాస్తారోకో

చివరి దశలో పంటలు ఎండుతున్నాయని ఆవేదన

నవతెలంగాణ - చొప్పదండి

ఎస్సారెస్పీ డి-87 ఉపకాలువ నుంచి పంటలకు నీరు విడుదల చేయాలని కరీంనగర్ జిల్లా చొప్పదండి మండల కేంద్రంలో మంగళవారం రైతులు ఆందోళన చేశారు. మండల కేంద్రంలోని హైవే రోడ్డుపై రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. ఎస్సారెస్పీ డి-87 కాలువ కింద కరీంనగర్ మండలం చామనపల్లి గ్రామంలో 400 ఎకరాలలో సాగు చేస్తున్న వరి, ఇతర పంటలు పూర్తిగా ఎండిపోయే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. దీని పరిధిలో చొప్పదండి, కొలిమికుంట, చాకుంట, వెదురుగట్ట గ్రామాల రైతులకు సైతం నీరందక పంట పొలాలు బీడుగా మారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్సారెస్పీ అధికారులు నీటిని వారాబందీగా విడుదల చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీరు విడుదల చేశాక రెండు మూడు రోజులకే.. ఎస్సారెస్పీ మెయిన్ కెనాల్ నుంచి మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశాలతో డి-86 కాలువతో పెద్దపల్లికి మళ్లించారని ఆరోపించారు. ఇక్కడి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ రైతులను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చొప్పదండి సీఐ ప్రకాష్‌గౌడ్, ఎస్ఐ ఉపేంద్రచారి రైతుల వద్దకొచ్చి మాట్లాడారు. గత సంవత్సరం ఇదే నెలలో వడగండ్ల వర్షంతో పెద్దఎత్తున నష్టపోయామని, ఇప్పుడు పంటలు చేతికందే సమయంలో ఎస్సారెస్పీ నుంచి నీటిని విడుదల చేయడంలో అధికారులు ఆలస్యం చేయడంతో పొలాలు ఎండుతున్నాయని రైతులు వివరించారు. ఎస్ఐ రైతులను సముదాయించి రాస్తారోకోను విరమింపజేశారు. ఎస్సారెస్పీ డీఈతో ఫోన్లో మాట్లాడి.. రైతుల సమస్యను వివరించారు. ఎస్సారెస్పీ మెయిన్ కెనాల్ నుంచి 750పైన క్యూసెక్కుల నీళ్లు వస్తేనే డి-87కు నీటిని పూర్తిస్థాయిలో మళ్లించొచ్చని డీఈ తెలిపారు. ఉన్నత అధికారులతో మాట్లాడి నీరు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం రైతులు చొప్పదండి తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి తహసీల్దార్ నరేందర్‌కు, ఫోన్లో డీఈకి వినతిపత్రాన్ని అందజేశారు. రాస్తారోకోలో కరీంనగర్ మండలం చామన్‌పల్లి, చొప్పదండి, కొలిమికుంట, చాకుంట, వెదురుగట్ట రైతులు పాల్గొన్నారు.



సీసీ కెమెరాల నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో..కలెక్టరేట్ల ఎదుట అంగన్‌వాడీల ధర్నా

నవతెలంగాణ-విలేకరులు

అంగన్‌వాడీ ఉద్యోగులను దొంగలుగా చిత్రీకరిస్తూ అంగన్వాడీ కేంద్రాల్లో సీసీ కెమెరాలు బయోమెట్రిక్ పెట్టాలనే నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో మంగళవారం రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కలెక్టరేట్ల ఎదుట ధర్నా నిర్వహించారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో సంఘం ఆధ్వర్యంలో సీఐటీయూ కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకు అనేకమంది అంగన్‌వాడీలు ర్యాలీ తీశారు. ఎర్రటి ఎండను సైతం లెక్కచేయకుండా తమ డిమాండ్లను పరిష్కరించాలని నినదించారు. పని చేయని సెల్‌ఫోన్లు మాకొద్దు అంటూ రోడ్డుపైనే నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షులు సునీత మాట్లాడారు. అంగన్వాడీ కేంద్రాలకు ఒకపూట బడితో పాటు మే నెలంతా టీచర్స్, హెల్పర్స్‌కు సెలవులివ్వాలని డిమాండ్ చేశారు. తమకిచ్చిన పనిచేయని సెల్‌ఫోన్లను తిరిగి అప్పగిస్తున్నామని అన్నారు. ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి ఐసీడీఎస్ శాఖపై నిర్వహించిన సమీక్షలో శాఖకు బడ్జెట్ పెంచి, ఎలా బలోపేతం చేయాలనే అంశాలు చర్చించలేదని ఆరోపించారు. 48 ఏండ్లుగా పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ ఎదుర్కొంటున్న సమస్యలు వాటి పరిష్కారం కోసం తీసుకునే చర్యలపై చర్చించకుండా .. పేద ప్రజల కోసం నిరంతరం సేవలందిస్తున్న అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ అవినీతిపరులని ఆరోపించడం అన్యాయమన్నారు. ఈ నిర్ణయాన్ని ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆన్‌లైన్‌లో కుటుంబ సర్వే చేయాలని అధికారులు చెప్తున్నారని, ఈ పనికి ఆటంకంగా ఉన్న అంశాలు పరిశీలించాలన్నారు. 24 రోజుల సమ్మె హామీలను వెంటనే అమలు చేయాలని, హెల్పర్స్‌కు పాత పద్ధతిలోనే ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో అంగన్వాడీలు ధర్నా నిర్వహించి అనంతరం డీడబ్ల్యూవోకు వినతిపత్రం అందజేశారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో అంగన్‌వాడీలు భారీ ర్యాలీగా కలెక్టరేట్‌కు వచ్చి మహా ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్‌లో వినతిపత్రం అందజేశారు. నిర్మల్ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని యూనియన్ కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఎర్రటి ఎండను సైతం లెక్కచేయకుండా తమ డిమాండ్లు పరిష్కరించాలని నినాదాలు చేశారు. అనంతరం అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి .. కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం కలెక్టరేట్ పీవోకు వినతిపత్రం అందజేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు ధర్నా నిర్వహించారు. కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ ఎదుట అంగన్వాడీ కార్యకర్తలు ధర్నా చేశారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి పవన్ కుమార్‌కి వినతిపత్రం అందజేశారు. సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం ఎదుట భారీ ఎత్తున ధర్నా నిర్వహించారు. అనంతరం ఐసీడీఎస్ పీడీకి వినతిపత్రం అందజేశారు. మెదక్ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు.



సంగారెడ్డి కలెక్టరేట్ వద్ద..

హామీ ఇవ్వని ఐసీడీఎస్ అధికారులు

హైదరాబాద్‌లో అంగన్‌వాడీల భారీ ర్యాలీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ సమస్యల పరిష్కారానికి సంబంధిత ప్రభుత్వ అధికారులు స్పష్టమైన హామీ ఇవ్వలేద ని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూని యన్ ప్రధాన కార్యదర్శి పి జయలక్ష్మి మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు. తమ సమస్యలు పరిష్కరించాలంటూ మంగ ళవారం ఐసీడీఎస్ డైరెక్టర్ కాంతి వెస్లీతో చర్చలు జరిపా మని తెలిపారు. ఈ చర్చల్లో ఎలాంటి స్పష్టమైన హామీ రాలే దని తెలిపారు. దీంతో హైదరాబాద్‌లోని కమిషనర్ కార్యా లయం నుంచి మైత్రివనం సిగ్నల్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించామని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జీ కవిత, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజ్యలక్ష్మి, మేడ్చల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సునీత, శోభ హైదరాబాద్ సీఐటీయూ నాయకులు మహేందర్ రంగారెడ్డి జిల్లా సీఐటీయూ నాయకులు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.